ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, ఫిబ్రవరి 23, 2010

పదకొండవ సమావేశము, సంపుటము I, నంబరు. 6

విరోధినామ సంవత్సర పాల్గుణ శు.9

**TUESDAY, THE 23RD FEBRUARY, 2010**

**ELEVENTH SESSION, VOLUME I, NO.6**

**4 PHALGUN, 1931 S.E.**

* * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### మంగళ వారం, ఫిబ్రవరి 23, 2010

విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రం ః

4. సభా కార్యక్రమం ః
విషయం : నియోజక వర్గ అభివృద్ధి నిధుల మంజూరు గురించి.

5. ప్రత్యేక ప్రస్తావన ః

6. అర్జీల సమర్పణ ః

7. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు) ః

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010, ఫిబ్రవరి 23 వ తేది, మంగళ వారం**
పదకొండవ సమావేశపు ఆరవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

(సభ ప్రారంభం కాగానే, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు అనుమతించవలసిందిగా కోరారు)

MR. CHAIRMAN: Today, I have received three adjournment motion notices. The Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the alleged allegations of illegal occupation of properties against the Member of Chirala Assembly Constituency has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Puvvada Nageshwara Rao Garu and others regarding the need to discuss the involvement of prominent persons of cinema field in export of Epidrine Drugs etc., worth crores of rupees from Hyderabad has been disallowed.

The third Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding the agitation of ryots on the shortage of urea in the state has also been disallowed.

(INTERRUPTIONS)

SRI PUVVADA NAGESHWARA RAO: The House should discuss this subject.

Mr. CHAIRMAN: (Addressing Veerabhadra Rao) You were Member of Legislative Assembly also. You have given one adjournment notice relating to the Member of the other House. This is not good.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తి అక్కడున్నటువంటి స్థానిక పరిస్థితులను, పలుకుబడిని ఉపయోగించుకొని అవినీతికి పాల్పడ్డారు. ఆయన మీద సుమారు 80 కేసుల వరకున్నాయి. కాబట్టి దీని మీద చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: I have taken a decision. There is a convention and practice of not raising the issues relating to the Members of other House. మీరు చాలా సీనియర్. It is very delicate and sensitive matter. This is the procedure followed in every House.

SRI DADI VEERABHADRA RAO: We will move it outside the House.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఎపిడ్రిన్ లాంటి మాదక ద్రవ్యాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో అమ్ముతున్నారు. ఎపిడ్రిన్‌తోపాటు ఇతర మాదక ద్రవ్యాలను టాబ్లెట్ల రూపంలో హైదరాబాదు నుండి ఎగుమతి చేస్తున్నారు. ఈ మాదకద్రవ్యాల అక్రమ ఎగుమతుల విషయంలో చలనచిత్ర రంగంలో ఉన్న కొంతమంది ప్రముఖులను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. దీని మీద చర్చకు అనుమతిస్తే ప్రభుత్వానికి మరింత సమాచారం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. రెగ్యులర్ బిజినెస్ బదులు దీని మీద చర్చించాలనే ఉద్దేశ్యంతో వాయిదా తీర్మానాన్ని ఇవ్వడం జరిగింది. ఛైర్ పర్మిషన్ ఇస్తే చర్చిస్తాం.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, గవర్నర్ అడ్రస్ మీద ఫస్ట్ మీరే మాట్లాడతారు. తరువాత బడ్జెట్ మీద చర్చ ఉంటుంది. You can debate this issue while participating in the discussion on Motion of Thanks to the Governor's Address.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, రైతులకు యూరియా దొరకడం లేదు. ఖాళీ సంచులు మాత్రమే దొరుకుతున్నాయి. యూరియా దొరకడం లేదు. ఎక్కడైనా దొరికి నా రూ.251లకు అమ్మవలసిన బస్తా యూరియాను రూ.300ల నుండి రూ.320ల వరకు అమ్ముతున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ, సూర్యాపేటల నుండి ఇతర జిల్లాలకు అక్రమంగా యూరియా తరలివెళ్లుతుంటే రైతులు పట్టుకున్నారు. దాని మీద ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడే ఇటువంటి పరిస్థితి వస్తే మరో వారం రోజుల దాకా ఈ సీజను ఉంటుంది. ఇప్పుడు కనుక ఎరువులను అందించలేకపోతే తరువాత సరఫరా చేసినా ఉపయోగం ఉండదు. రాష్ట్రానికి ఎరువులు ఎన్ని వచ్చాయి, జిల్లాల వారీ పంపిణీ వివరాలు మొదలైన వాటి మీద చర్చించడానికి వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది కాబట్టి చర్చకు అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, ఈ విషయం మీద తరువాత డిస్కస్ చేయండి. I have disallowed your adjournment motion. You can take opportunity during the debate on Motion of Thanks to the Governor's Address.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మా దాకా వచ్చేసరికి సమయం లేదంటారు. పది, పదిహేను నిమిషాలు ఇస్తారు. ఏ సమస్యను పూర్తిగా చర్చించడానికి సమయాన్ని ఇవ్వరు.

MR.CHAIRMAN: I have asked you to take the opportunity during the debate on Motion of Thanks to the Governor's Address.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వాయిదా తీర్మానం మీద చర్చకు అవకాశం ఇవ్వకపోయినా వాకౌట్ చేయడానికైనా అనుమతి ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చన్ అవర్‌లో వాకౌట్ ఏమిటండీ, పబ్లిసిటీ కోసం కాకపోతే. వాకౌట్ చేయడానికి వీలు లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, వాకౌట్ చేయడానికి అనుమతి ఇవ్వరు, వాయిదా తీర్మా నం మీద చర్చకు అనుమతి ఇవ్వరు. ఇది చాలా అన్యాయం. దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (వీరభద్రరావు గారిని ఉద్దేశించి) వాయిదా తీర్మానాన్ని అనుమతించకపోతే వాకౌట్ చేస్తామని సీతారాములు గారు నా ఛాంబరులో అంటే వాకౌట్ ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తే పబ్లిసిటీ కోసం వాకౌట్ చేస్తామన్నారు.

(నవ్వులు)

(గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వని కారణంగా నిరసనగా సభ నుండి బయటకు వెళ్లారు.)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వాయిదా తీర్మానాలు ఇచ్చినటువంటి వాటి మీద చర్చించవలసినవి చాలా ఉన్నాయి. వాకౌట్ ఎందుకు చేస్తామంటే మేము మూవ్ చేసిన విషయాల గురించి ప్రజలు తెలుసుకోవడం కోసం. సభ్యులు లేవనెత్తిన అంశాలను ఏదో రూపంలో అనుమతిస్తానని మీరు హామీ ఇస్తున్నారు. We are really thankful to you. అయితే, స్వల్ప వ్యవధి ప్రశ్నలు, కాల్ అటెంషన్లు వీటన్నింటి మీద రేపటి నుండైనా అనుమతిస్తే చాలా వరకు కవర్ అవుతాయి. మీరు ప్రామిస్ చేసినదానిలో చాలా వరకు కవర్ అవుతాయి.

మిస్టర్ ఛైర్మన్ : గవర్నరు అడ్రస్ మీద ముఖ్యమంత్రి గారు సమాధానం ఇచ్చిన తరువాత ఇటువంటి విషయాల మీద చర్చించవచ్చు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఓ.కె సార్.

MR. CHAIRMAN: Q. Nos. 51 (3857) and 52 (3654) have been postponed at the request of the Members.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

<u>ఎస్.సి.ఇ.ఆర్.టి. విధులు</u>

ప్రశ్న నెం. 53 (3667)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ;

గౌరవనీయులైన మైనారిటీ సంక్షేమ, ఎస్..సి.ఇ.ఆర్.టి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఎస్సిఇఆర్టి., విద్యా శాఖలో పని చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఎస్సిఇఆర్టి విధులు ఏమిటి; ఇది ఏ శాఖ పరిధి క్రింద అంటే ప్రాథమిక లేదా సెకండరీ విద్యా శాఖ పరిధి క్రింద పని చేస్తున్నది;

ఇ) దీనిని ఒక ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఈ) అయితే, ఎప్పటిలోగా దీనిని చేయడమవుతుంది?

మైనారిటీ సంక్షేమ, ఎస్..సి.ఇ.ఆర్.టి శాఖ మంత్రి (శ్రీ మహ్మద్ అహమదుల్లా సయ్యద్) :

అ) అవునండీ.

ఆ) ఎస్‌సిఇఆర్‌టి, ప్రాథమిక విద్యా శాఖ పరిధి క్రింద పని చేస్తున్నది. ఎస్‌సిఇఆర్‌టి ప్రధాన విధులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- I నుండి X తరగతుల వరకు సిలబస్‌ను సవరించడం.
- I నుండి X పాఠ్యపుస్తకాలను అభివృద్ధి చేయడం.
- "మన" టివి ఛానల్ ద్వారా ప్రసారం చేయడానికి దృశ్య, శ్రవణ పాఠ్యాంశాలను రూపొందించేవరకు ఉపాధ్యాయులకు శిక్షణను యివ్వడం.
- డి.ఇడి సిలబస్‌ను సవరించడం.
- రాష్ట్రంలోని ప్రభుత్వ డి.ఐ.ఇ.టిల తనిఖీలను నిర్వహించడం.
- ల్యాబ్ మాన్యువల్స్, చేతి పుస్తకాలను (హ్యాండ్ బుక్స్) రూపొందించడం
- పరిశోధనా అధ్యయనాలను నిర్వహించడం.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.10

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్‌సిఇఆర్‌టి ద్వారా ఎడ్యుకేషన్‌కి సంబంధించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే ఇది ప్రాథమిక విద్యా శాఖ పరిధిలో ఉండడం వల్ల ఒకటి నుండి పదవ తరగతి వరకు టెక్స్‌బుక్స్ ప్రిపేర్ చేసే విషయంలో కోఆర్డినేషన్ చెయ్యడంలో కొంత జాప్యం జరిగి, టెక్స్‌బుక్స్ రావడానికి కొంత ఆలస్యం అవుతున్నది. కాబట్టి ఒకటి నుండి పదవ తరగతి వరకు గల పాఠ్య పుస్తకాలను సకాలంలో పాఠశాలలు ప్రారంభించే సమయానికే అందించే ఏర్పాటు చేయాలనీ, లేని పక్షంలో ప్రాథమిక శాఖ, సెకండరీ శాఖ రెండూ కోర్డినేట్ చేసుకొని ఎస్‌సిఇఆర్‌టి బాధ్యతలు పంచుకోవాలని మేము మీ ద్వారా కోరుతున్నాము. లాబ్ మాన్యుయల్స్, చేతిపుస్తకాలు, పరిశోధనా అధ్యయనాలు కూడా నిర్వహిస్తున్న ఎస్‌సిఇఆర్‌టికి, ప్రాథమిక శాఖకు సంబంధించి పూర్తి స్థాయిలో అధ్యయనం జరగడం లేదని నేను భావిస్తున్నాను. ఎడ్యుకేషన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం నుండి అనేక రకాల నిధులు వస్తున్నాయి కాబట్టి వాటిని సక్రమంగా పేదవాడికి చేరేటట్లు చూడవలసినదిగా, ఈ విషయమై సమష్టి కృషిచేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, ఇక మీదట టెక్స్‌బుక్స్ ప్రింటింగ్ ఆలస్యం కాకుండా సిలబస్‌ను రెండేళ్ల ముందుగానే నిర్ణయించడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం ప్రైమరీ ఎడ్యుకేషన్ పై డిఈవో, ట్రెనింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ మరియు హెడ్‌మాస్టర్లకు ట్రైనింగ్ ఇచ్చుటకు, లైబ్రరీ మాన్యువల్ తయారు చేసి టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చుటకు ప్రభుత్వం "డైట్'' లకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఎస్‌సిఇఆర్‌టి లోని ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సును అభివృద్ధి పరచుటకు గాను, ప్రభుత్వం 20.1.2010 ఆర్డర్ నెం . 30 లో వివిధ దశలలో వాటి యొక్క పనితీరును అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయడమయినది.

మార్చ్, 2010 చివరి నాటికి కమిటీ వారు తమ రిపోర్టును సబ్‌మిట్ చేస్తారని భావిస్తున్నాము. ఆ రిపోర్టును సబ్‌మిట్ చేసిన తరువాత ఎస్‌సిఇఆర్‌టి ఇంప్రూవ్‌మెంట్‌పై ఎంఎల్‌సీలను, అవసరమైతే ఇతర మేధావులను సమావేశపరచి వారి సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ఎస్‌సిఇఆర్‌టిని పరిధి దాటి నిర్వహించడం వల్ల ఇది ఫెయిల్ అవుతున్నది. దయచేసి మిగతా విభాగాలను తమ వద్ద పెట్టుకున్నా ఎస్‌సిఇఆర్‌టిని మాత్రం రెగ్యులర్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, మంత్రిగారు ఎస్‌సిఇఆర్‌టి నిర్వహిస్తున్న పనులను గురించి వివరించారు. కానీ, సమాధానం ఇప్పుడు జరుగుతున్న దానికి విరుద్ధంగా ఉన్నది. ఎందుకంటే మాన్యువల్స్‌గానీ, పరిశోధనలు గానీ మన ఎస్‌సిఇఆర్‌టిలో నిర్వహించకుండా ఎస్‌ఎస్‌ఏ లో నిర్వహిస్తున్నారు. ఒకటి నుండి అయిదు తరగతులవరకు ఉన్నటువంటి బోధనా పద్ధతులన్నీ కూడా ఎస్‌సిఇఆర్‌టి ద్వారా నిర్వహించవలసిన బాధ్యత ఉన్నది. కానీ, ఎస్‌ఎస్‌ఏ ద్వారా హాండ్‌బుక్స్, మాన్యుయల్స్ తయారవుతున్నాయి. అవన్నీ ఏ విధంగా జరుగుతున్నాయనే విషయాన్ని తెలుపవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : పాఠ్య పుస్తకాలను తయారు చేయడానికి కావలసిన సిబ్బంది ఎస్‌సిఇఆర్‌టిలో లేని మాట వాస్తవమేనా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, ఎస్‌సిఇఆర్‌టిలో సిలబస్‌ను ప్రొఫెసర్లద్వారా తయారు చేస్తున్నారనేది మా దగ్గర ఉన్న సమాచారం. అనుభవమున్న సీనియర్ ఉపాధ్యాయుల లిస్టు తమ వద్ద ఉన్నదా? సీనియర్ ఉపాధ్యాయుల ద్వారా సిలబస్‌ను ప్రిపేర్ చేయిస్తున్నారా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ఈ మధ్య సిబిఎస్‌ఇ సిలబస్ వద్దు అనుకున్న తరువాత, రాష్ట్ర సిలబస్‌లోనే ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలి అనుకున్న తరువాత సిబియస్‌ఈ లో, స్టేట్ సిలబస్‌లో ఉన్న మంచి అంశాలను కలిపి ఇంటిగ్రేటెడ్‌గా సిలబస్‌ను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ఆ బాధ్యతను ఎస్‌సిఇఆర్‌టి నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు తగిన స్తోమత, తగిన వ్యక్తులు, ప్రొఫెషనల్స్, ఎస్‌సిఇఆర్‌టిలో లేరు అనేది మా బాధ. కాబట్టి ఎస్‌సిఇఆర్‌టిని ఆ మేరకు స్ట్రెంగ్తెన్ చేయడానికి ఏ ఏ చర్యలు తీసుకున్నారనేది మా ప్రశ్న. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్శిటీలో ఉన్న ప్రొఫెసర్లు, చిన్నయ సూరి లాంటి వాళ్లు ఎస్‌సిఇఆర్‌టిలోకి వెళ్లి ఎనిమిదవ తరగతి, తొమ్మిదవ తరగతి పాఠ్యపుస్తకాల సిలబస్‌ను వ్రాసి అద్భుతంగా దేశ వ్యాప్తంగా గుర్తింపు తెస్తున్న తరుణంలో ఎస్‌సిఇఆర్‌టి వాళ్లు లోకల్‌గా ఉన్నటువంటి మేధావులను, అనుభవజ్ఞులను ఉపయోగించుకునే పద్ధతి ఉండాలి. ఉపాధ్యాయులను తమ అనుభవం మేరకు కొరకు ఉపయోగించుకోవాలి ఒప్పుకుంటాము గానీ, ఒక ఇంటెలెక్చువల్ ఎక్సర్‌సైజు చెయ్యడానికి మాత్రం ఆ సబ్జెక్టు మీద సమగ్రమైన అథారిటీ ఉన్నటువంటి మేధావులు ఉండాలి. ఎస్‌సిఇఆర్‌టి పుస్తకాలను ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్లు తయారు చేస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : ఎస్‌సిఇఆర్‌టిని స్ట్రెంగ్తెన్ చేస్తామని గతంలోనే చెప్పడం జరిగింది. కానీ బడ్జెట్‌లో డబ్బును కేటాయించలేదు, బడ్జెట్‌లో నిధులను కేటాయించకుండా ఏ విధంగా స్ట్రెంగ్తెన్ చేస్తారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : పాఠ్యపుస్తకాలను, ల్యాబ్ మాన్యువల్స్‌ను ఇప్పటికే ఎస్‌సిఇఆర్‌టిలో తయారు చేస్తున్నాము. ట్రైనింగ్‌లో కొంత భాగం ఎస్ఎస్ఏలో జరుగుతోంది. ఫ్యూచర్‌లో రెండింటినీ కోఆర్డినేట్ చేస్తామని తెలియచేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ చుక్కా రామయ్యగారు అడిగిన దానికి ఎస్ఎస్ఏ లోని ఫండ్స్‌ని ఎస్‌సిఇఆర్‌టికి వాడడం జరుగుతుంది. సిబ్బంది విషయమై కొంతమంది అడగడం జరిగింది. 14 మంది ప్రొఫెసర్ల పోస్టులు శాంక్షన్ అయితే, అందులో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 34 లెక్చరర్ల పోస్టులు శాంక్షన్ అయితే, ఇరవై పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సోషల్ ఎడ్యుకేటర్ ఒక పోస్టు శాంక్షన్ అయితే, అదీ ఖాళీగా ఉన్నది. సైకాలజిస్ట్ కేటగిరీలో శాంక్షన్ అయిన ఒకపోస్టు ఖాళీగా ఉన్నది. ప్రోగ్రామ్ ఆఫీసర్లు నాలుగు పోస్టులు శాంక్షన్ అయితే నాలుగు ఖాళీగా ఉన్నాయి. కోఆర్డినేటర్ ఒక పోస్టు శాంక్షన్ అయితే అదీ వేకెంట్‌గా ఉన్నది.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి : మంత్రిగారూ ! అన్ని పోస్టులూ ఖాళీ గా పెట్టుకొని ఎస్‌సిఇఆర్‌టి బాగా పనిచేస్తోందంటే ఎలాగండీ?

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : మిమ్మల్ని పిలిచి ఒకరోజు సలహా అడుగుతాను, తమరి సలహాలు ఇవ్వండి.

(సభలో నవ్వులు)

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఎస్‌సిఇఆర్‌టిని మీరు నిర్వహించకుండా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ అధీనంలోకి మార్చే అవకాశమున్నదా? మీ వద్ద బడ్జెట్ ఉందన్నారు కాబట్టి వాటిని ఈ డిపార్టుమెంట్‌కి ఇస్తే బాగుంటుంది దానిని ఒప్పుకుంటారా అని మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అందుకు ఒక అధ్యయనం కమిటీని వేయడం జరిగింది. కమిటీ రిపోర్టు ఈ సంవత్సరం మార్చిలోపు వస్తుంది. సదరు రిపోర్టు వచ్చిన తదుపరి గౌరవ సభ్యుల సలహాలు తీసుకొని చేస్తాము. పాఠ్యపుస్తకాలను సకాలంలో సప్లై చేయడానికి తగు చర్యలు తీసుకుంటాము.

## తార్నాకలోని ఎపియస్ఆర్‌టిసి ఆసుపత్రిలో పోస్టులు

ప్రశ్న నెం. 54 (3515)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) :

గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) తార్నాకలోని ఏపిఎస్ఆర్‌టిసి ఆసుపత్రిలో అనేక పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) కేటగిరీ – వారీగా మంజూరైన పదవుల మొత్తం సంఖ్య ఎంత ; ప్రస్తుతం వాటిలో ఖాళీగా ఉన్న పదవుల సంఖ్య ఎంత ;

ఇ) ఎప్పటిలోగా ఈ ఖాళీలను భర్తీ చేయడమవుతుంది?

రవాణాశాఖా మంత్రిగారు (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ) :

అ) అవునండీ.

ఆ) తార్నాకలోని ఏపిఎస్ఆర్‌టిసి ఆసుపత్రిలో వివిధ కేటగిరీలలోని ఖాళీలను ఈ క్రింద సమకూర్చడమయింది.

| వరుస సంఖ్య | వివరణ | మంజూరైన పదవుల సంఖ్య | ఖాళీలు |
|---|---|---|---|
| 1. | సీనియర్ మెడికల్ ఆఫీసర్లు/మెడికల్ ఆఫీసర్లు | 40 | 15 |
| 2. | ల్యాబ్ టెక్నీషియన్ | 10 | 03 |
| 3. | మేల్ నర్సింగు ఆర్డర్లీ/ఫీమేల్ నర్సింగు ఆర్డర్లీ/డ్రెస్సర్ | 17 | 06 |
| 4. | డార్క్ రూమ్ అసిస్టెంటు | 01 | 01 |
| 5. | ఆక్సిలరీ నర్స్ మిడ్ వైఫ్‌రీ | 06 | 05 |
| 6. | వార్డ్ బాయ్/వార్డ్ గర్ల్/ఆయా | 14 | 03 |
| | మొత్తం | 88 | 33 |

ఇ) మంజూరుల మేరకు మెడికల్ ఆఫీసర్లు పేరా–మెడికల్, ఇతర అవసరమైన సిబ్బందిని భర్తీ చేయడానికి సంబంధించిన ఫైలును ఆర్థిక (ఎస్ఎం పిసి) శాఖకు పంపడమయింది. ఈ ఫైలు ప్రభుత్వ స్థాయిలో పరిశీలనలో ఉన్నది. ఆర్థిక (ఎస్ఎం పిసి) శాఖ నుండి అనుమతి వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవడమవుతున్నది.

ఉ. 10.20

శ్రీ బుదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా హాస్పిటల్‌లో ఖాళీలు ఉన్నాయని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈరోజు తార్నాక హాస్పిటల్‌లో రోజుకు 900 నుంచి 1,000 మందిదాకా పేషెంట్లు హాజరవుతున్నారు. దాదాపు రాష్ట్రం అంతా కూడా సుమారు 1,20,000 మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, 40,000 మంది రిటైర్డ్ కార్మికులు అంతా కలిపితే దాదాపు ఆరు లక్షల మందికి ఉద్దేశించబడిన హాస్పిటల్. ఆ హాస్పిటల్‌లో దాదాపు 40 పోస్టులు శాన్‌క్షన్ అయినాయి, 15 పోస్టులు ఖాళీలున్నాయని మంత్రిగారన్నారు. ప్రాక్టికల్‌గా మాకు తెలిసినదాని ప్రకారం 60 పోస్టులు శాన్‌క్షన్ అయితే, 35 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏది ఏమైనా కనీసం అక్కడ ఆర్థోపెడిక్ డాక్టర్లు కూడా లేరు. డాక్టర్లకి ఈ రోజు ప్రైవేటు హాస్పిటల్‌కి 100 కోట్లు రూపాయలను ఆర్‌టిసి నుంచి నిధులు వెచ్చించడం జరుగుతోంది. 100 కోట్ల రూపాయలలో డాక్టర్ల జీతాలు 25,000; 30,000 ఇస్తామంటే ఎవరు వస్తారు? రూ. 100 కోట్లలో కనీసం కొంతైనా డాక్టర్ల జీతాల క్రింద వెచ్చిస్తే పనిజరిగేటటువంటి అవకాశం ఉంటుంది. ఆర్‌టిసి డబ్బు 100 కోట్ల రూపాయలు వేస్ట్ అవుతోంది. వీటిమీద తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. తార్నాక డిపోకి సంబంధించి సంవత్సరానికి మెడిసెన్స్ ఎంత కొంటున్నారు, ఏపి

కంపెనీల నుంచి కొంటున్నారు మరియు ఒక్కొక్క డాక్టర్‌కి ఫిక్స్ చేసిన నార్మ్స్ ఏమిటి? వీటి గురించి తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. శత్రుచర్ల విజయరామ రాజు : అధ్యక్షా, 40 పోస్టులకి చాలా ఉన్నాయి. ఆర్థోపెడీషియన్ల పోస్టులు కూడా చాలా ఖాళీలున్నాయి. తార్నాక హాస్పిటల్‌లో ఇద్దరు ఆర్థోపెడీషియన్ డాక్టర్లు పనిచేస్తున్నారు. 40 డాక్టర్ల పోస్టులకి సంబంధించి 15 ఖాళీలు ఉన్నప్పటికీ, 7గురు డాక్టర్లు కాంట్రాక్ట్ బేసిస్‌లోనూ, ల్యాబ్ టెక్నీషియన్లు మూడు పోస్టులకు గాను, రెండు పోస్టులకి సంబంధించి కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్నారు. అందువలన మేము ఖాళీలు చూపించాము కానీ, కాంట్రాక్ట్ బేసిస్‌లో సిబ్బందిని నియమించి పనికి ఆటంకం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నాము. ప్రతి సంవత్సరం దాదాపు 10 కోట్ల రూపాయలను మందుల ఖర్చుల నిమిత్తం కేటాయిస్తున్నాము.

శ్రీ బుదాటి రాధాకృష్ణయ్య (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : ఏఏ కంపెనీల నుంచి మందులను కొనుగోలు చేస్తున్నారో వివరాలు తెలియజేయగలరా?

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, తార్నాకలోని ఏపిఎస్ఆర్‌టిసికి సంబంధించిన హాస్పిటల్ ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన స్థలంలో ఉన్నమాట నిజమా? ఈ స్థలాన్ని ఇచ్చినప్పుడు వీటి రెండింటి మధ్య కుదిరిన ఒప్పందం ఏమిటి? ఈ ఒప్పందం ప్రకారం ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు, అధ్యాపకులకు, సిబ్బందికి, ఎమర్జెన్సీ కేర్ ఈ హాస్పిటల్‌లో ప్రొవైడ్ చేయాలన్న నిబంధన ఆ ఒప్పందంలో ఉందన్నది నిజమా? ఉంటే దానిని ఎందుకు అమలు చేయడం లేదు?

శ్రీ ఎస్. విజయరామ రాజు : అధ్యక్షా, సభ్యులు అడిగిన దానికి, ప్రస్తుత ప్రశ్నకు ఎటువంటి సంబంధం లేదు. గౌరవసభ్యులు నాగేశ్వర్ గారు వేరే ప్రశ్న వేస్తే దానికి మేము సమాధానం చెబుతాము.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, తరువాత అయినా మంత్రిగారిని సమాధానం పంపమనండి. మళ్ళీ అడగడానికి సభా సమయం వృథా కాదు.

శ్రీ ఎస్. విజయరామ రాజు : అధ్యక్షా, నాగేశ్వర్ గారు అడిగినదానికి సంబంధించిన వివరాలను తరువాత అందచేస్తాము. సభ్యులు రాధాకృష్ణయ్యగారు హాస్పిటల్‌కి సంబంధించిన మెడిసెన్స్ ఎక్కడెక్కడ కొంటున్నారని అడిగిన దానికి ప్రస్తుతం నా దగ్గర సమాధానం లేదు. వారికి తప్పకుండా ఆ వివరాలన్నీ పంపిస్తాము.

**<u>సమాచార హక్కు చట్టం</u>**

ప్రశ్న నెం. 55 (3751)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ), దాడి వీరభద్ర రావు, పొగాకు యాదగిరి (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా;

అ) సిబ్బంది కొరత, జిల్లా స్థాయి అధికారుల కొరత వల్ల పూర్తి నిబద్ధతతో రాష్ట్రంలో ఆర్‌టిఐ చట్టాన్ని అమలు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అధికారులు ప్రజలను చైతన్యపరచడానికి తీసుకున్న చర్య ఏమిటి; గత 3 సంవత్సరాలలో వారికి సంబంధించిన వ్రాత బోర్డులు, ప్రకటనలు, కరపత్రాలు వంటి వాటికి ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత;

ఇ) అమలు చేయనందుకు అధికారులకు ఏవైనా శిక్షలను విధించారా;

ఈ)దాని కార్యకలాపాలను పటిష్టవంతం చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ముఖ్యమంత్రి తరఫున ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు) :

అ) కాదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ.

ఈ) ఏదైతే Right to Information Act 2005 లో ఉందో, ఇప్పటి వరకూ భారత దేశంలోనే ఈ రాష్ట్రం ఈ చట్టాన్ని ఇంప్లిమేట్ చేసి ఒక మోడల్ స్టేట్ అయినందుకు, కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకించి ఆర్‌టిఐ కమీషన్‌కు అభినందనలు తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగానే 1,80,597 పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్‌ని, 75,730మంది అప్పిలేటు అధికారులను నియోగించడమయినది. డిస్ట్రిక్ట్ కలెక్టర్సుని కోఆర్డినేంటింగ్ ఆఫీసర్లుగా, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లను నోడలు ఆఫీసర్లుగా పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేయడానికి ఈ కమీషన్ కూడా ప్రత్యేక ప్రణాళిక తీసుకుని ముందుకు సాగుతోంది. ఏపి ఇన్ఫర్మేషన్ కమీషన్ కూడా ప్రత్యేకించి ఎవరైతే పిఐఒలు ఉన్నారో, వారు సరైన సమయంలో య్యాక్ట్ ప్రకారం సరైన చర్యలు తీసుకొనకపోతే, వాటిల్లో ఏమైనా తప్పులతడకలుంటే, వారిపైనా కూడా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వీటిని పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేస్తున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సిబ్బంది కొరత, జిల్లా స్థాయి అధికారుల కొరత వల్ల పూర్తి నిబద్ధతతో రాష్ట్రంలో ఆర్‌టిఐ చట్టాన్ని అమలు చేయడం లేదన్న విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు లేదండీ అని సమాధానం చెప్పారు. కానీ ఈ రోజున కమీషన్ వద్ద దాదాపు రెండు వేల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. కేవలం నలుగురు కమీషనర్లు కలిపి సుమారు 400 దరఖాస్తులకంటే ఎక్కువ చూడలేకపోతున్నారు. అదేవిధంగా శ్రీకాకుళం, విశాఖ పట్టణం, అనంతపురం వంటి దూర ప్రాంతాల నుంచి హైదరాబాదుకు హాజరు కావాలంటే, ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా మండల కేంద్రాలలో సమాచారం అడుగుతుంటే అస్సలు ఇవ్వడం లేదు. పత్రికలలో నిత్యం వార్తలలో చూస్తున్నాం, ఏ సమాచారం అడిగినా లేదండీ అనే సమాధానమే వస్తుంది తప్ప ఇవ్వడంలేదు. నా ఉద్దేశ్యమేమిటంటే ఈరోజు సమాచార చట్టాన్ని తీసుకువచ్చినందుకు అభినందనలు. కానీ దానిని సక్రమంగా అమలుచేసినప్పుడే దానికి పారదర్శకత ఉంటుంది కాబట్టి సరైన సిబ్బందిని నియమించాలి. మంత్రిగారు సిబ్బంది కొరత లేదంటున్నారు. కానీ ఇది వాస్తవం కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఈ రోజు మొత్తం రాష్ట్రంలో పనిచేస్తున్న అధికారులకు సంబంధించి నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందర్నీ పిఐఓలుగా పేర్కొనడం జరిగింది. ఎక్కడైనా పిఐఓలు యాక్ట్ అమలు చేయకపోతే, వారిపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ కమీషన్ చాలా బాగా పనిచేస్తుందని మన రాష్ట్ర ప్రభుత్వం, ఇందులో ఛీఫ్ కమీషనర్‌గారి తరపున పనిచేస్తున్న క్రింది స్థాయి అధికారులు కూడా కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు పొందడం జరిగింది. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో చేస్తున్న పనులకు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకించి మన రాష్ట్రానికి చీఫ్ అబ్జర్వేటివ్ కమీషనర్‌ని ఒక సబ్ కమిటీ వేసి, వారి కన్వీనర్‌షిప్‌తో ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇన్ఫర్‌మేషన్ కమీషన్ ఇన్‌డెప్త్ స్టడీ చెయ్యాలని, దీంట్లో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని, ఇంకేమైనా మెరుగైన ప్రతిపాదనలు ఇవ్వడానికి ఆల్ ఇండియా స్థాయిలో మనకున్న చీఫ్ ఇన్ఫర్‌మేషన్ కమీషనర్‌ని నియామకం చేయడం జరిగింది.

ఉ. 10.30

దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకున్న తరువాత ఫైల్ ట్రాకింగ్ సిస్టం ఏ విధంగా ముందుకు పోతుందనేది కోరిన స్టేటస్ తెలియజేయడానికి ఈ రాష్ట్రం ప్రత్యేక అవకాశాన్ని కలిగిస్తుంది. గౌరవ శాసనమండలి సభ్యులు చెప్పినట్లుగా, కొన్ని చోట్ల పెండింగ్ ఉన్నప్పటికీ, పెద్దఎత్తున పబ్లిసిటీ చేసి ఎవేర్‌నెస్ కల్పించడానికి రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌కు సంబంధించి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ దరఖాస్తుదారునికి తెలియజేయడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నాము. పి ఐ వోలకు శిక్షణ ఇస్తున్నాము. పబ్లిసిటి మెటీరియల్ ప్రతి జిల్లాకు పంపడమే కాకుండా సంబంధిత ప్రతి గవర్నమెంట్ ఆఫీసర్, జిల్లా కలక్టరు, పి ఐ వోలు కూడా పబ్లిసిటీ చేసేవిధంగా కార్యక్రమాలు చేస్తున్నాము. పూర్తి ప్రణాళికతో ముందుకు వెళుతున్నాము. ఉద్యోగుల విషయంలో కొరత లేదని చెబుతున్నాము. కావలసిన సిబ్బందికి సంబంధించి కూడా పర్టిక్యులర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇతర అధికారులతో డిస్‌ప్లే చేయడం జరుగుతున్నది. ఇన్ఫర్మేషన్ కమీషనరేట్‌లో 11 మంది ఇన్ఫర్మేషనర్లు కమీషనర్లు, ఒఎస్‌డి, డెప్యూటి సెక్రటరీ, ఎకౌంట్స్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ నుండి క్రిందిస్థాయి వరకు స్టాఫ్‌ను ఇచ్చి అప్పిలేటీ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దరఖాస్తుదారు హైదరాబాద్ వరకు రానవసరం లేదు. క్రిందిస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, వారు ఇచ్చిన దరఖాస్తుకు సరైన పరిష్కారం రాలేదని అనుకుంటే, అది అప్పిలేట్ ఆఫీసర్ దగ్గరకు రావడానికి అవకాశం ఉంటుంది. ఇందులో చాలామందికి అపోహలు ఉన్నాయి. రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ క్రింద ఎవరిపైన యాక్షన్ తీసుకున్నారు అనే సందేహాలు ఉన్నాయి. 14 మంది పి ఐ వోల పైన పెనాల్టీ ఇంపోజ్ చేశాము. ఇంకొక ముగ్గురు పి ఐ వోల మీద డిసిప్లీనరీ యాక్షన్‌కు ప్రభుత్వానికి రికమండ్ చేశాము. కేంద్రప్రభుత్వం ఆశించిన ప్రకారం, సమాచార చట్టం ద్వారా ప్రభుత్వం ప్రజలందరికీ పారదర్శకత, జవాబుదారీ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా మా ప్రభుత్వం పనిచేస్తున్నది. అధికారులను కూడా అదేవిధంగా ముందుకు తీసుకుని వెళ్లే ప్రయత్నం చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, సదరు చట్టాన్ని గురించి ప్రజలకు అధికారులు తెలియజేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ? అంటే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నారు . వారు ఇపుడు మాట్లాడుతూ, ల్యాప్సెస్ ఉన్నాయి, ప్రజలకు పూర్తిస్థాయి సమాచారం అందించలేకపోతున్నాము అని వారి సమాధానంలో చెప్పారు. సంతోషం. ఆ రకంగా పూర్తిస్థాయిలో మనం ప్రచారం కల్పించాలని నేను కోరుతున్నాను. కమీషనర్‌గా నియమించే వ్యక్తికి శాస్త్ర, సాంకేతిక రంగాలలో, సామాజిక సేవలో, జర్నలిజం

వంటివాటిలో మంచి పరిజ్ఞానం ఉండాలి. మన రాష్ట్రప్రభుత్వం మాత్రం వాటిని పక్కనబెట్టి రాజకీయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి నియమించడం జరుగుతున్నది. అలా కాకుండా నియమి నిబంధనలు అనుసరించితే బాగుంటుందని నా సూచన .

శ్రీ డి . శ్రీధర్‌బాబు : అధ్యక్షా, మొదటిప్రశ్న వేసిన తరువాత Whether it is a fact that the Right to Information Act is not implemented in the State with full commitment due to lack of staff and lack of District Level Officers.? దానికి కాదని లేదండీ అని చెప్పడం జరిగింది . రెండవ ప్రశ్న if so అన్నారు . కనుక ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అన్నాము . This is to supplement the first question that you have raised. రానిపక్షంలో పబ్లిక్‌పరంగా వారిని లిటరేట్ చేయడానికి , ఎడ్యుకేట్ చేయడానికి ఏ విధమైన ప్రకటనలు, క్యాంపైనింగ్ చేస్తున్నారు అనేది మూడవ ప్రశ్న వేస్తే బాగుంటుంది . If so అన్నారు కనుక ఆ ప్రశ్న, ఈ ప్రశ్నకు రిలేటెడ్‌గా ఉంది కనుక చెప్పాను . ప్రకటనలకు సంబంధించి కూడా నిధులు ఖర్చు చేస్తున్నాము . మనకున్న హ్యూమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ పరంగా ట్రైనింగ్ క్యాంపైన్స్ కూడా నిర్వహిస్తున్నాము . పబ్లిసిటీకి ఇప్పటివరకు రూ.1,77,650 పత్రికల ద్వారా వివిధ ప్రాంతాలలో రాష్ట్రంలో అనేకమందికి పంపకం చేశాము . సెంటరాఫ్ గుడ్ గవర్నెన్స్ ద్వారా పాంప్‌లెట్స్, బుక్‌లెట్స్, మ్యాన్యుయల్స్, పోస్టర్స్ , పేపర్ల ద్వారా , అర్బన్ లోకల్ బాడీస్ స్థాయిలో ఈ సమాచార చట్టం ప్రచారంచేయడానికి నిధులు వెచ్చిస్తున్నాము . నిధుల కొరత లేకుండా అనేక కార్యక్రమాలు చేస్తున్నాము . 2006-07 లో రూ. 1,54,50, 000లు, 2007-08 లో రూ. 1,22,23, 000 లు, 2008-09 లో రూ. 1,74,47,000 లు 2009-10 లో రూ. 2,16,34,000లు రాష్ట్రప్రభుత్వం వెచ్చించడం జరిగింది. రెండవ ప్రశ్న అడిగినదానికి, ఈరోజు ఏపి ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం నేను మొదట చెప్పినట్లుగా, చాలా ప్రొఫెషనల్‌గా ఈ కమీషన్ పనిచేస్తున్నది . ఇందులో పనిచేసేవారందరూ, సామాజిక దృక్పథంతో వివిధరంగాలలో చాలా అనుభవం ఉన్నవ్యక్తులను ఇందులో నియమించడం ద్వారా కేంద్రప్రభుత్వ ప్రశంసలు పొందడం జరిగింది. ఇది మనందరికీ గర్వకారణంగా చెప్పాలి . కేంద్రప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఏపి ఇన్ఫర్మేషన్ పకడ్బందీగా పనిచేస్తున్నదని, కమీషనరేట్ పనితీరు ను , ఇంటిగ్రిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్, రెస్పాన్సిబిలిటీ వారికి ఉన్న ఎవేర్‌నెస్ పరంగా ప్రశంసలు పొందడమే, this reflects the body composition of State Information Commission.

MR. CHAIRMAN: (Addressing Sri Dadi Veerabhadra Rao), you were in Anakapalli when the seminar was conducted by the Law University and I have participated in it. It was a national seminar sponsored by the State Higher Education Council. నేషనల్ సెమినార్ కండక్ట్ చేశారు. సిఎం గారు కూడా ఆ ప్రాంతంలోనే తిరుగుతున్నారు. వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ప్రొఫెషనల్స్ - they have appreciated it. No doubt, that there is pendency due to short of staff and the Hon'ble Minister has assured to sort out the same. వీటిని మినిస్టరుగారు సార్టౌట్ చేస్తున్నారు అన్నారు. మన రాష్ట్రంలో శ్రీధర్‌బాబు గారి మిసెస్‌గారు మహబూబ్ నగర్ జిల్లా కలక్టరుగా ఉన్నపుడు బెస్ట్ ఇన్ ద కంట్రీగా అవార్డు తీసుకున్నారు.

ఉ.10.40

What I have read in the newspaper is also a fact that we are the best in the country. మన స్టేట్‌లో బాగా జరుగుతోంది. మిగతా రాష్ట్రాలలో ప్రో యాక్టివిస్ట్స్ అని ఒకరిని చంపారు, బీహారులో

కూడా ఒకరిని చంపారు. పేపర్లలో కూడా వచ్చింది. మన దగ్గర కూడా జరుగుతోంది. దీనిని మిస్‌యూజ్ చేసే చాన్స్ కూడా వుంది. అనవసరమైన బ్లాక్‌మెయిలింగ్ జరుగుతోంది. To that extent the Government should take action? మన దగ్గర బాగా జరుగుతోందని మంచి కాంప్లిమెంటు ఇచ్చారు. Any way, it is a good legislation - ప్రజలలో అవేర్‌నెస్ బాగా పెరిగింది, ట్రాన్స్‌పరెన్సీ కూడా పెరిగింది. ఈ రాష్ట్రంలో ట్రాన్స్‌పరెన్సీ బాగుందని కూడా వచ్చింది.

శ్రీ దాడి వీరభద్రరావు : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించిందని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం . నేషనల్ ఆర్‌టిఐ అవార్డ్ సెక్రటేరియట్ అనే సంస్థ వుంది. వారు నేషనల్ లెవెల్‌లో సర్వే చేసారు. సుమారు 51000 మందిని సర్వే చేయడం జరిగింది. వారి సర్వేలో చెప్పింది, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరాంచల్, ఆంధ్ర ప్రదేశ్, చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమీషనర్స్ ఆఫీసు – ఈ 5 కూడా లాస్ట్ 5 ప్లేసెస్‌లో వున్నాయని చెప్పారు. ఫస్ట్ 3 ప్లేసెస్‌లో కర్నాటక, కేరళ, తమిళనాడు వున్నాయని చెప్పారు. ఫీల్డ్‌లో చూసినట్లయితే ఇక్కడ ఎక్కడా బోర్డు కనిపించడం లేదు. కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి, చాలా చోట్ల కనిపించడం లేదు. డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ ఆఫీసులో కాని, ఇతర కార్యాలయాల దగ్గర కాని కనిపించడం లేదు. ప్రతి కార్యాలయంలోనూ ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఎట్లా ఫిర్యాదు చేయాలని బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారా ? అదే విధంగా ఎక్కడైతే అప్పీల్స్ చేస్తున్నారో, అక్కడ చాలా డిలే జరుగుతోంది. చీఫ్ కమీషనర్స్ ఆఫీసులో బాగా లేటు అవుతోంది. ఈ సర్వేలో కూడా అర్హా గారి పెర్ఫార్మెన్స్ మీద రాష్ట్రంలో వుండే ప్రజలు 4 శాతం మాత్రమే సంతృప్తిని వ్యక్తం చేసారు. దీనిని మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకుంటారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అర్హా గారికి నేషనల్ లెవెల్‌లో అసైన్‌మెంట్ ఇచ్చారని అంటున్నారు. కాని, అది క్రైటీరియా కాదు. ఇక్కడ చీఫ్ కమీషనర్స్ ఆఫీసులో చాలా డిలే జరుగుతోంది. పరిష్కారానికి నోచుకోవడంలేదు. ఒకవేళ పరిష్కారానికి నోచుకున్నా, ప్రజలు తిరగడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కోర్టులో వాయిదా వేసినట్లుగా వాయిదాలు వేస్తుండడం వల్ల కాళ్లు పీకేలా తిరగాల్సి వస్తోంది. అందువల్ల అటువంటి పరిస్థితులు లేకుండా, వెంటనే సమస్యలు పరిష్కారమయ్యే పద్ధతిలో చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక రెండో విషయం ఏమిటంటే, దీనిని మానిటర్ చేయడానికి జిల్లా లెవెల్‌లో డిస్ట్రిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆర్థికంగా ఇబ్బందులు వుండేలా వుంటే, డిపిఆర్‌ఒను జిల్లాకు ఇన్‌ఛార్జ్‌గా వుంచినట్లయితే పెద్దగా వర్క్ బర్డెన్ కూడా వుండదు. ఆ విధంగా చేసి ఇన్‌ఫర్మేషన్ యాక్ట్‌ను స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది కాబట్టి డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఆఫీసర్లను అపాయింట్ చేసి దీనిని స్ట్రెంగ్దెన్ చేస్తే బాగుంటుదని మనవి చేసుకుంటూ, ఆ విధంగా చర్యలు తీసుకుంటారా అని ప్రభుత్వాన్ని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీధరబాబు : అధ్యక్షా, పెద్దలు వీరభద్రరావు గారు చెప్పినట్లుగా ఈ రోజు నేషనల్ ఆర్‌టిఐ సెక్రటేరియట్ పరంగా జరిగిన సర్వే విషయంలో పూర్తి స్థాయి అనాలిసిస్ అండ్ క్లాసిఫికేషన్ ఇంకా మాకు అందుబాటులో లేదు. వారు ఇచ్చిన రికమండేషన్లు కాని, సజెషన్లు కాని పరిగణనలోకి తీసుకుని, ఇంకా మెరుగైన రీతిలో పారదర్శకంగాను, జవాబుదారీతనంతోను పనిచేసేలా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇక రెండో విషయం, చీఫ్ కమీషనర్స్ సెక్రటేరియట్ పెర్ఫార్మెన్స్‌పై మీరు చెప్పిన అంశాలు అన్నీ ఇంకా మా దృష్టికి రాలేదు. మరొకసారి నేను చెబుతున్నాను, చీఫ్ కమీషనర్, అదే విధంగా ఇతర కమీషనర్లు అందరూ కూడా

ప్రతీ రీజియన్‌వైజ్ కొన్ని సందర్భాలలో అక్కడ వున్న పిఐఒస్‌తో మీటింగు పెట్టుకుని, పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయడానికి, అదే విధంగా అక్కడ వున్న దరఖాస్తుదారుల విషయంలో నేరుగా ఫిర్యాదులను తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయ ప్రస్తావన మా దృష్టికి ఇప్పుడే వచ్చింది కనుక, definitely, we will try to review the functioning with the capacity that we have in the State Legislature and the Council. We will also go by it.

మీరు చెబుతున్నట్లుగా జిల్లా లెవెల్‌లో ప్రత్యేకించి, ఒక కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌ను పెట్టాలని, అదర్ దాన్ కలెక్టర్ మరియు డిఆర్ఒ అని కోరుతున్నారు. కాని ఇప్పటి వరకు 1.80 లక్షల మంది పిఐఒస్‌ను ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను నియామకం చేయడం జరిగింది. కనుక యాక్ట్ ప్రకారం జిల్లా కలెక్టరు మరియు డిఆర్ఒ వుంటేనే, వారికున్న అనుభవంతో, వారికున్న రిలేషన్స్‌తో పగడ్బందీగా, సీరియస్‌గా ఇంప్లిమెంటు చేస్తారనే యోచనతో డిస్ట్రిక్ట్ కలెక్టర్లను కోఆర్డినేటింగ్ ఆఫీసర్లుగా పెట్టడం జరిగింది. ఏది ఏమైనా మీరు ఇచ్చిన ప్రత్యేకమైన సూచనలను పరిగణనలోకి తీసుకుని, ఇంకా మెరుగైన రీతిలో ముందుకు తీసుకెళ్లేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

DR. K. NAGESHWAR : Chairman Sir, …

MR. CHAIRMAN: I am not allowing any body. The Minister said that he will review the whole work. Now, I will take up the next question. Please take your seat.

## MINI IRRIGATION PROJECTS IN EAST GODAVARI AGENCY AREA

Q. No. 56 (3691)

SRI GIDUGU RUDRA RAJU (EAST GODAVARI) :

WILL THE MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION AND BE PLEASED TO STATE:

a) Whether it is a fact that certain Minor Irrigation Projects like Surampalem Reservoir, Bhupatipalem Reservoir, Musurumilli Reservoir are being constructed in East Godavari District Agency area;
b) If so, the details of alternative lands provided to the farmers who lost their lands under the said projects;
c) The details of compensation paid to the persons who lost their lands; and
d) The time by which the said project will be completed?

MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMIAH):

a) The above three are Medium Irrigation Projects, while Surampalem Reservoir Project is completed; the other two projects Bhupatipalem Reservoir and Musurumilli Reservoir are under construction in East Godavari District Agency area.
b) The R & R for Surampalem Reservoir Project was completed prior to issue of G.O.Ms. No.68, dt. 8-4-2005 i.e., A.P. State R & R policy and there was no provision for land for land compensation to Schedule Tribes Project Affected families at that time. Under Bhupatipalem Reservoir Project, the project affected families are provided with alternative lands. The details of alternative lands provided to the land losers are as follows:

| S.No. | Affected Villagers | PAF | Extent of alternative land | | Details of alternative land provided |
|---|---|---|---|---|---|
| | | | Required | Handed over | |
| 1. | Bhupatipalem (V) | 15 Nos. | 30 Acs | 30 Acs | The alternative land is provided to Project affected Families in Suddagommi Village at the rate of 2 Acs Per Project affected Families. |
| 2. | Kothapakalu (V) | 30 Nos. | 60 Acs | Nil | The required land is identified in Kannaram (V) and waiting For consent of Project Affected Families. |
| 3. | Gandhinagaram (V) | 104 Nos. | 208 Acs | 95 Acs | The required land is identified in Kannaram (V) And waiting for Consent of Project Affected Families. |

Regarding Musurumilli Reservoir Project, no alternative lands are provided to Project affected people and who lost the lands and only land compensation is paid as per their request after taking consent from them.

| S.No. | Name of the Project | Land Acquired | Land Compensation Paid |
|---|---|---|---|
| **Surampalem Reservoir Project** | | | |
| 1) | Head works | 349.02 Acres | Rs.136.25 lakhs |
| 2) | Canals | 466.81 Acres | Rs.413.99 lakhs |
| **Bhupathipalem Reservoir Project** | | | |
| 1) | Head works | 528.42 Acres | Rs.1276.55 lakhs |
| 2) | Canals | 581.83 Acres | Rs.367.40 lakhs |
| **Musurumilli Reservoir Project** | | | |
| 1) | Head works | 1803.13 Acres | Rs.2249.00 lakhs |
| 2) | Canals | 902.49 Acres | Rs.763.22 lakhs |

(d) Surampalem Reservoir Project was already completed. Bhupatipalem Reservoir Project and Musurumill Reservoir Project are programmed to be completed by 9/2010.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతంలో గిరిజన రైతాంగాన్ని అభివృద్ధి చేయాలనే దృక్పథంతో ఈ ప్రాజక్టులను టేకప్ చేయడం జరిగింది. అదే విధంగా ఇందులో డ్రింకింగ్ వాటర్ స్కీమ్ కూడా తీసుకోవడం జరిగింది. ప్రాజక్టు డిలే అవుతున్న కారణంగా గిరిజన రైతాంగం చాలా కష్టనష్టాలను ఎదుర్కొనడం జరుగుతోంది. మంత్రి గారు సమాధానంలో చెప్పారు. కొత్త పాకాల గ్రామంలో 30 బాధిత కుటుంబాలు వుంటే, 30 ఇన్టు 2, 60 ఎకరాలు భూమి వారికి ఇవ్వాలి. ఒక్కొక్క కుటుంబానికి 2 ఎకరాల చొప్పున భూమి ఇస్తామని చెప్పారు. కాని ఇంతవరకు వారికి ఏమీ ఇవ్వలేదు. గాంధీనగరం గ్రామానికి సంబంధించి 104 బాధిత కుటుంబాలు వుంటే వారికి కూడా ఏమీ ఇవ్వలేదు. ఈ విధంగా చాలా సంవత్సరాల నుంచి గిరిజన రైతాంగానికి అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం . దానిని దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు అవసరమైన ఆదేశాలను ఇప్పించి, బాధితులకు అవసరమైన నష్టపరిహారాన్ని ఇప్పించే విధంగా చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను.

ఈ విషయాన్ని ఇక్కడ ఈ హౌజ్‌లో కాని, అక్కడ ఆ హౌజ్‌లో కాని రెపీటెడ్‌గా అడగడం జరుగుతోంది. ప్రాజక్టు కంప్లీట్ కావడానికి కూడా చాలా ప్రాబ్లమ్స్ వున్నాయి. కాంట్రాక్టర్లకు పేమెంట్లు ఇవ్వకపోవడం వల్ల డిలే జరిగి ఈ ప్రాజక్టు అవుతుందా అవదా అనే భావన ప్రజలలో వుంది కాబట్టి మంత్రి గారు రెవ్యూ మీటింగు పెట్టి, ఆ 7 మండలాలలో వుండే గ్రామాలు చాలా స్కాటర్డ్‌గా వుంటాయి కాబట్టి మంత్రి గారు సంబంధిత అధికారులతో ఒక రెవ్యూ మీటింగు పెట్టించి, సంబంధిత అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, ఫీల్డ్ విజిట్స్ చేయించి, రిపోర్టులు తెప్పించుకోవాలని కోరుతున్నాను. ముసురుమిల్లికి సంబంధించి, ఆర్ ఆర్ ప్యాకేజ్ అమలు జరగడం లేదు. దీనిని దృష్టిలో వుంచుకుని, తగిన విధంగా పరిహారం చెల్లించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః భూపతిపాలెం రిజర్వాయరుకు చెందిన ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించినంతవరకూ మూడు పునరావాస కేంద్రాలను పూర్తి చేయడం జరిగింది. ముసురుమిల్లి రిజర్వాయరు విషయంలో 10 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయలసి ఉండగా, 4 పూర్తి అయ్యాయి. 6 ప్రొగ్రెస్‌లో ఉన్నాయి. భూపతిపాలెం రిజర్వాయరు విషయంలో నూటికి నూరు శాతం క్రింద గిరిజన ఆయకట్టు ఉన్న ప్రాంతం కేవలం భూపతిపాలెం రిజర్వాయరుకే ఉంది. త్వరలో సుమారు రూ.79 కోట్ల పనులు ఈ సెప్టెంబరు నెలలోపల పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు, నిధుల విడుదల విషయంలో చర్యలు తీసుకోవడం జరిగింది. ముసురుమిల్లి పునరావాస పనులు పూర్తి చేయడానికి 6 సెంటర్లు ప్రొగ్రెస్‌లో ఉన్నాయి, త్వరితగతిన పూర్తి చేయాలని ఉంది. మరొక రూ.73 కోట్ల పనులు పూర్తి చేయవలసిన సందర్భాన్ని గుర్తించి నిధుల విడుదలతోబాటు తప్పకుండా, ఈ సంవత్సరం సెప్టెంబరులోపల రెండూ ప్రాజెక్టులు చేస్తామని తెలియచేస్తున్నాను.

## THADICHERLA COAL MINES

Q. No. 57 (3540)

S/SRI DADI VEERABHADRA RAO, BALASANI LAXMINARAYANA (ASSEMBLY), SIDDA RAGHAVA RAO (ASSEMBLY), KAPILAVAI DILIP KUMAUR (WARANGAL, KHAMMAM NALGONDA) :

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE;

a) Whether tenders have been finalized by APGENCO regarding Thadicherla Coal Minis;
b) If so, the particulars thereof;
c) Whether Singareni Industry did not participate in final bidding due to imposition of new conditions like payment of deposit, arranging pipelines etc., by APGENCO;
d) Whether it causes additional financial burden for APGENCO in accepting bids of private companies; and
e) If so, the action taken to rectify it?

SRI PONNALA LAKSHMIAH (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):

a) No, sir.
b) Does not arise.
c) Yes, sir.
d) No, sir.
e) Does not arise.

APGENCO is taking action to entrust the mine development work to M/s Singareni Collieries Company Limited as per orders of the Government of A.P.

శ్రీ దాడి వీరభద్రరావు : ముఖ్యమంత్రి రోశయ్యగారు ఈ వార్తకి స్పందించి, ఏపిజెన్కో, సింగరేణి కాలరీస్‌కి గనుల అభివృద్ధి కార్యక్రమాన్ని అప్పగించినందుకుగాను వారికి అభినందనలు తెలియచేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ప్రతిపక్షం తనకు ఉన్న హక్కుతో ఈ ప్రశ్న వేయడం జరిగింది. ప్రభుత్వం తన విధానాలను చెబుతూ, మా వద్ద నుండి రిప్రజెంటేషన్ వెళ్లిన తరువాత పరిశీలన చేసి ఏపిజెన్కో ద్వారా చేయిస్తామన్నారు. ఆ విధంగా చేయించారు. అందుకు అభినందించాము. సింగరేణి కాలరీస్‌కి ఇచ్చినందుకుగాను వారి ద్వారా చేయిస్తున్నందుకు సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి అభినందన తెలియచేస్తున్నాము.

(ప్రతిపక్షం వైపు నుండి అందరు సభ్యులు అభినందిస్తున్నామని అన్నారు)

శ్రీ దాడి వీరభద్రరావు : ఇలా చాలా ప్రశ్నలు వేసేన తదుపరి ప్రశ్నకు పరిష్కారం వచ్చేస్తే ఇక్కడ చర్చ ఉండదు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్) : ఈ సభ మొత్తం రోశయ్యగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నది.

శ్రీ బి. వెంకటరావు (నామినేటెడ్) : తాడిచర్ల బ్లాక్-1కి సంబంధించి టెండర్లు ఫైనల్ కాకముందే మంత్రి శ్రీధర్‌బాబుగారు, మా ఎం.పి. డా. వివేకానంద గారు, ఐఎన్‌టియుసి యూనియన్ తరఫున మేము ముఖ్యమంత్రిగారిని కోరాము. ఆ సందర్భంలొ తాడిచర్ల బ్లాక్ 1 కాకుండా, ఖమ్మం జిల్లాలోని అనిశెట్టిపల్లె, పెనగడప, పులుకులచిలక మొదలగు నాలుగు మైన్స్ నుండి బొగ్గుని తీసే ప్రక్రియ సింగరేణి కాలరీస్‌కి అప్పగించినందుకు ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాము.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ చెప్పారు. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి నేను అభినందిస్తున్నానని తెలియచేస్తున్నాను. గతంలో కూడా రెండు, మూడు సార్లు ఓపెన్ కాస్ట్ మైనింగ్ మీద నేనూ, దిలీప్‌కుమార్‌గారు ఇచ్చాము. తరువాత చర్చిస్తామన్నారు. ఆ సమావేశంలో చర్చ జరగలేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు ఈ సభలో ఉన్నారు. ఓపెన్ కాస్ట్ మైన్స్ వల్ల చాలా మంది ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బంది ఏర్పడింది. ఒక పక్క విలువైన భూములు పోయి, వేలాది ఎకరాలలో ఉపాధి అవకాశాలు పోయి అదే గ్రామంలో దుమ్ము, ధూళితో అనారోగ్యానికి గురవుతున్నారు. ఓపెన్‌కాస్ట్ మైన్స్‌కి సంబంధించి ఇంతకుముందు చూసినట్లయితే, 65 మైన్స్ ఉంటే, ఈ రోజు వాటిని 35కి తగ్గించారు. ఇప్పుడు ఓపెన్‌కాస్ట్ మైన్స్ 11 నడుస్తున్నాయి. 25కి అనుమతి పొంది ఉన్నాము. ఒకప్పుడు 1,70,000 మంది ఉద్యోగం ఉన్న వారు ఈ రోజు 1,00,000 టన్నులు రోజుకు సగటున చేసే క్రమంలో 70,000 మంది మాత్రమే అందులో పని చేస్తున్నారు. ఇది మొత్తం ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ వంటి తెలంగాణా ప్రాంతాలలో ప్రధానమైనది. అక్కడున్న గిరిజనులకు, దళితులకు కొంగు బంగారంగా ఉన్న దీని వల్ల ఉపాధి రావలసి ఉంది. కాని అక్కడ ఈ రోజు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. రెండు ఎకరాల భూమి పోయిన వారికి ఉద్యోగం ఇవ్వాలని నిబంధన ఉంది. ఎక్కడ కూడా ఇవ్వకుండా ఉన్నారు. ఈ రోజు భూమి విలువ కూడా పెరిగిపోయింది. ఆ భూమి పోతే,

రూ.1,50,000 మాత్రమే ఇస్తామన్నారు. దానిని పెంచే ప్రతిపాదన ఏమైనా ఉందా? భూమి పోయిన నిరాశ్రయులయిన వారికి ఉద్యోగ అవకాశం ఇచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రశ్న వేసిన తరువాత సమాధానం చెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారిని అభినందించారు. కావున వారందరికి అభినందనలు తెలుపుతున్నాను. కానీ, 1997వ సంవత్సరంలో సింగరేణి కాలరీస్ ఆనాడు ఈ బొగ్గుని ఇక్కడ తీయడం మావల్ల కాదని....

(అంతరాయం)

అందరూ అభినందించారు కాబట్టి ప్రతిసారి అలా చేస్తే బాగుంటుంది. అభినందించినందుకు ధన్యవాదాలు అన్నాను. నేను పూర్తిగా ఇంకా చెప్పలేదు.

(ప్రతిపక్షం నుండి మేము పూర్తిగా అభినందించామని అనసాగారు)

Chairman Sir, there is one thing that I want to make it very categorical. A decision made in public life is a crime. A decision made can be amended, can be rectified and can be corrected. It is a process that will take place. For that you cannot blame us. Let us all put together and revise it and amend it for the best of our State. That is how; our State Government is doing it. There is no compromise on that. అందరూ ఆర్ అండ్ ఆర్ పాలసీకి సంబంధించి సభలో అడిగారు. దానిని పూర్తిగా ప్రస్తుత విధివిధానాలతో అమలుపరిచేది తు.చ. తప్పకుండా అమలు చేస్తాము. మిగతా వాటికి సంబంధించి సమాధానాలు ఏమయినా ఉంటే ఈ ప్రశ్నకి సంబంధం లేదు కాబట్టి పంపిస్తే చెబుతాము.

## UN-AIDED SERVICES OF TEACHERS

Q. No. 58 (3502)

S/SRI DR. RAYAPATI SRINIVAS (GUNTUR), K.S. LAKSHMAN RAO:

WILL THE MINISTER FOR SECONDARY EDUCATION BE PLEASED TO STATE;

a) Whether it is a fact that unaided services of teachers had been taken into account for the purpose of their service matters; and
b) Whether it is also a fact that such facilities have been withdrawn in view of the Act 37/2005 and thereby the teachers are suffering monetary loss?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI D. MANIKYA VARAPRASAD RAO):

a) Yes sir.
b) Yes sir, however in Act 37/2005 the Government ordered not to recover the amount already paid to the aided staff.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఈ ప్రశ్న వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నాము. ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న సిబ్బందికి సంబంధించి 44 అన్-ఎయిడెడ్

సర్వీసులకు సంబంధించి 2005లోని 37వ చట్టం ప్రభుత్వం చేసింది. దాని వల్ల వేలాది మంది ఉపాధ్యాయులు నష్టపోయారు. దీనిని సవరించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాటి రాజశేఖరరెడ్డిగారు అంగీకరించారు. ఉపాధ్యాయుల సంఘాలతో జరిగిన ఒప్పందంతో అమలుపరచడానికి అంగీకరించారు. కాబట్టి వేలాది మంది నష్టపోయిన వారికి పూర్తిగా న్యాయం చేకూర్చే విధంగా ఈ చట్టంలో మార్పు చేయాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.00

(ఈ సందర్భంగా శ్రీ బి. మోహన్‌రెడ్డి, శ్రీ డి. రాంరెడ్డి, శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు, శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ దాడి వీరభద్రరావు తమ తమ స్థానాలలో లేచి నిలబడి తమకు కూడా సదరు ప్రశ్నపై మాట్లాడడానికి అవకాశం కల్పించాలని కోరారు)

మిస్టర్ ఛైర్మన్: ఒకేసారి ఇంత మంది లేచి నిలబడితే ఎట్లా? ఇది ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టి దీని పైన half-an-hour discussionకి ఎలవ్ చేస్తాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అంగీకరించినటువంటి ఒప్పందాన్ని ఇన్ని సంవత్సరాలు అయినా అమలుజరపకపోవడం వల్ల ఆయన మాటని మనం లెక్కచేయనట్లు అవుతుంది. ఆ ఒప్పందాన్ని అమలు జరపాలని రోశయ్య గారిని, విద్యాశాఖా మంత్రి గారిని కోరుతున్నాను. వాళ్ల వల్ల గవర్నమెంట్‌కు అదనంగా డబ్బు ఖర్చు అయ్యేది లేదు. వాళ్ల జీతాలు కత్తిరించకుండా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి: సార్ 13 రోజులు సమ్మె జరిగినప్పుడు, రాజశేఖర రెడ్డి గారు నన్ను పిలిచి, మోహన్ రెడ్డీ, నువ్వు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని అన్నారు. నేను ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు లేకుండానే రేపటి నుండి సమ్మె ఉండదని హామీ ఇచ్చాను. వెంటనే రాజశేఖర రెడ్డి గారు రోశయ్య గారికి ఫోన్ చేసి అన్నా, మోహన్ వచ్చాడు, రేపటి నుండి సమ్మె ఉండదని అన్నారు.

(ఈ సందర్భంగా శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం జోక్యం చేసుకొని "దానిని హౌస్‌లో ఒప్పుకుంటున్నారా అని అన్నారు'')

ఏదైనా చేస్తాము మేము. మీతో ఏదీ కాదు. ఊరుకోండి.

(శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంచే తీవ్ర అంతరాయం)

(ఈ సందర్భంగా శ్రీ బి. మోహన్ రెడ్డి, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంతో వాగ్యుద్ధానికి దిగారు)

మిస్టర్ ఛైర్మన్: మోహన్‌రెడ్డి గారూ ..........

శ్రీ బి. మోహన్‌రెడ్డి: ఎప్పుడూ ఇంతే సార్. నేను మాట్లాడుతున్నప్పుడల్లా వెనుకనుండి రన్నింగ్ కామెంట్రీనే. ప్రతి మాటకూ రన్నింగ్ కామెంట్రీనే అధ్యక్షా.

(INTERRUPTIONS)

MR. CHAIRMAN: Mohan Reddy garu, please take your seat. I am not allowing you. I am not allowing anybody. I will take up this matter separately. I am allowing half-an-hour discussion on this subject.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ఆల్‌రెడీ ఆర్డర్స్ ఇచ్చారు సార్. ఒక డేట్ నుండి ఒక డేట్‌కి మారుస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. ఆ విధంగా చేస్తే వాళ్లందరూ కొత్త పి.ఆర్.సిలో బెనిఫిట్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులు, కీ.శే. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 03.11.2008 న అందరి ఎం.ఎల్.సిలను, అన్ని ఉపాధ్యాయ సంఘాలను పిలిచి ఒక అగ్రిమెంట్‌కి వచ్చారు. 03.11.2008 న జరిగిన అగ్రిమెంట్‌కు అనుగుణంగా జీవో ఇవ్వమని ప్రస్తుత ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ప్రభుత్వమే గతంలో ఇంక్రిమెంట్లు ఇచ్చారు. 10.01.1980 నుండి వాళ్ల ఇంక్రిమెంట్లను తగ్గించారు. వాళ్లు ఎక్కువ జీతాలు అడగడం లేదు, ఉన్న జీతాలను తగ్గించవద్దని అడుగుతున్నారు.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ 37/2005 చట్టం ప్రాస్పెక్టివ్ డేట్ నుండి అమలులోకి వస్తుందా లేక రెట్రాస్పెక్టివ్ డేట్ నుండి అమలు లోకి వస్తుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి, ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో, ఈ విషయం మీద అందరూ స్పందిస్తున్నారు. ఇది చాలా కాలంగా రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులు, ఇన్స్‌టిట్యూషన్స్ ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్ సార్. రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో ఈ 37/2005 యాక్ట్‌ని ఆరోజు అమెండ్ చేశారు. రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో కాకుండా ప్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో చేసి ఉన్నట్లయితే ఈ ప్రాబ్లమ్ వచ్చేది కాదు. జీతాలు రికవరీ చేయక్కరలేదని సంతృప్తి పరిచారు. దాని పర్యవసానం వల్ల వీరికి ఇప్పుడు పి.ఆర్.సి ఇంప్లిమెంటేషన్ జరగదు. పే ఫిక్సేషన్ జరగదు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితులు కనబడుతున్నాయి. పూర్తి స్థాయిలో వీళ్లకు అన్యాయం జరిగి, వీళ్లకు రావలసిన బెనిఫిట్స్‌ని నష్టపోతున్నారు. వీళ్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకొని, ఈ యాక్ట్‌ను ప్రాస్పెక్టీవ్ అని మార్చి, రెట్రాస్పెక్టీవ్ అనే పదాన్ని రద్దు చేసి వాళ్లందరకీ సహాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు: అధ్యక్షా, 37/2005 యాక్ట్ విషయంలోనే కాక, తెలుగు పండిట్స్ సమస్య కూడా ఒకటి ఉంది. ఈ రెండింటి విషయంలో ముఖ్యమంత్రి గారు కలుగజేసుకొని ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : సార్, గౌరవసభ్యులు శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు గారు, శ్రీ డి. రాంరెడ్డి గారు, శ్రీ బి. మోహన్ రెడ్డి గారు, శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి గారు, శ్రీ పి. సుధాకర్ రెడ్డి గారు, శ్రీ దాడి వీరభద్ర రావు గారు, శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు గారు ఈ సమస్య పట్ల వాళ్ల యొక్క ఆందోళనను వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఈ సమస్య పట్ల చాలా సానుకూలంగా ఉందనే విషయాన్ని సభ ద్వారా తెలియపరస్తున్నాను. ఈ సమస్యకి 03.11.2008న జాక్టో సమావేశంలో దివంగత నేత డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఒక అగ్రిమెంట్‌కి రావడం జరిగింది. ఆ అగ్రిమెంట్‌లో ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తామని ప్రామిస్ చేయడం జరిగింది. ఆ తరువాత ఫైల్‌ను ప్రాసెస్ చేయడం జరిగింది. వివిధ డిపార్ట్‌మెంట్స్ ద్వారా ఫైల్ ప్రాసెస్ అయి ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి చేరింది. 15.02.2010న ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి వెళ్లింది. ఆ ఫైల్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుండి రాగానే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాము. ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ ఒక నెల క్రితం రెవ్యూ చేసినప్పుడు ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఫైల్ ప్రస్తుతం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రాసెస్‌లో ఉంది కాబట్టి, ఫైల్ రాగానే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, క్యాబినెట్ ముందు పెట్టి ప్రాస్పెక్టివ్‌గా దీనిని ఇంప్లిమెంట్ చేసే విధంగా అమలుచేయడం జరుగుతుంది. ఈ లోగా వారికి ఏవైనా అపోహలుంటే నేను ఒక మీటింగ్‌ని కండెక్ట్ చేస్తాను. టీచర్ ఎం.ఎల్.సీలు, సంబంధిత ఎం.ఎల్.సీలు ఏవైనా పాయింట్స్ చెప్పినట్లయితే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాను. ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.10

MR. CHAIRMAN: Now, Q. No.60, Minister for Higher Education.

**<u>PENSIONARY CONTRIBUTION TO UNIVERSITIES</u>**

Q. No. 60 (3809)

DR. K. RAJYALAKSHMI (NOMINATED) :

WILL THE MINISTER FOR HIGHER EDUCATION BE PLEASED TO STATE:

a) Whether it is a fact that there is no uniformity in the pensionery contributions to the Non-Gazetted Staff of the various Universities in the State; and
b) If so, the pensionery rules as it exists in the various Universities together with relevant G.Os be placed on the Table of the House.

MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRIDHAR BABU)

a) No Sir.
b) Does not arise.

డా. కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేను గతంలో ప్రభుత్వంలో పనిచేసిన వ్యక్తిని. కానీ నేను ఈ ప్రశ్నను తప్పుగా వేశాను. నేను నా ప్రశ్నలో నాన్-గెజిటెడ్ ఆఫీసర్ అని ప్రస్తావించాను. కానీ వాస్తవంగా ఆ ప్రశ్న

నాన్-టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించింది. ఆ విధంగానే మంత్రిగారు గారు రాతపూర్వకంగా జవాబు చెప్పడం జరిగింది. కానీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విషయంలో బోధనా సిబ్బందికి, బోధనేతర సిబ్బందికి అన్ని విశ్వవిద్యాలయాల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. కానీ వారు లేదని చెప్పడం తప్పు. వారు కావాలని ఆవిధంగా చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకు 1990 చట్టం ప్రకారం బోధన సిబ్బందికి ఒక విధంగా, బోధనేతర సిబ్బందికి మరొక విధంగా పెన్షన్ విధానం ఉంది. నాకు తెలిసిన ఒక విశ్వవిద్యాలయం గురించి కోట్ చేస్తాను. స్వర్గీయ ఎన్టీ రామారావుగారి అభిమాన పుత్రికగా ప్రారంభమైన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బందికి పెన్షన్, గ్రాట్యుటీ ఇవ్వడానికి గత ప్రభుత్వం 2000వ సంవత్సరంలో తెచ్చిన చట్టం ప్రకారం విశ్వవిద్యాలయం సమకూర్చుకొనే నిధుల నుంచి మాత్రమే వారికి పెన్షన్, గ్రాట్యుటీ ఇవ్వడం జరిగింది. కానీ, మిగిలిన విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లనుంచి ఇవ్వడం జరుగుతుంది. అయితే ఈ పద్ధతి ఒక్క శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాంలోనే ఉన్నదా, మిగతా విశ్వవిద్యాలయాలలో కూడా ఉన్నదా అని నేను అడగడం జరిగింది. అదే విధంగా ఈ మధ్య కొత్త విశ్వవిద్యాలయాలు చాలా వచ్చాయి. వాటిలో ఏ విధంగా ఫాలో అవుతున్నారు? 2004వ సంవత్సరంలో వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపజేయడం జరిగింది. కానీ ఆ విశ్వవిద్యాలయాల్లో ఆవిధంగా అమలు జరగడంలేదు. ఈ విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. కానీ నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు లేదని సమాధానం చెప్పారు. అన్ని విశ్వవిద్యాలయాలలో తేడాలు ఉన్నాయి, కానీ మంత్రిగారు లేదని చెప్పడంలో అర్థం ఏమిటి? అందువల్ల నేను నాకు తెలిసిన ఒక విశ్వవిద్యాలయం గురించి నేను ప్రస్తావించడం జరిగింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బంది 32 రోజులనుంచి సమ్మె చేస్తున్నారు. అది కూడా మంత్రిగారి దృష్టికి రాలేదనడం మంచిది కాదు. అంతే కాకుండా మన రాష్ట్రంలో.......

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవసభ్యులు డా.రాజ్యలక్ష్మిగారు గతంలో ఆ విశ్వవిద్యాలయానికి వైస్-ఛాన్సలర్‌గా పనిచేశారు. వారు గతంలో పనిచేసిన విశ్వవిద్యాలయం విషయం మీద సభలో ప్రత్యేకమైన ప్రస్తావన తీసుకురావడం చాలా సంతోషం . వారే క్లారిటీగా చెప్పారు. నాన్ గెజిటెడ్ స్టాఫ్ విషయంలో అని వారు స్పష్టంగా అడిగారు. ఎందుకంటే విశ్వవిద్యాలయంలో ఉన్న గెజిటెడ్ స్టాఫ్ అని స్పష్టంగా అడిగారు. నాన్-గెజిటెడ్ స్టాఫ్ అని అడిగి, మేం అవును అంటే రేపు పొద్దున మేం ఇరుక్కపోతాం. అందుకనే మేం క్లారిటీగా సమాధానం ఇవ్వడం జరిగింది. బోధనేతర సిబ్బంది విషయంలో వ్యత్యాసం గురించి అడిగారు. ఇతర విశ్వవిద్యాలయాల విషయానికి వస్తే, ఎన్టీర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విషయంలో గానీ, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో గానీ, డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కూడా ఈ విధమైన గ్రాట్యుటీ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి, నాన్-టీచింగ్ సిబ్బందికి అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో 1990వ సంవత్సరంలో తీసుకొచ్చిన ఒక ప్రత్యేకమైన చట్టంద్వారా నాన్-టీచింగ్ సిబ్బందికి కూడా పెన్షనరీ బెనిఫిట్స్ పరంగా సమస్య ఉండకూడదని, అందుకోసం బ్లాక్ గ్రాంట్స్ సరిపోవడం లేదు కాబట్టి పెన్షన్ ఏవిధంగానైనా ఇవ్వాలనే ఉద్దేశంతో, ఆ విశ్వవిద్యాలయానికి సంబంధించి వారే సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులద్వారా రెవిన్యూ సాధించుకొని, ఆ నిధుల నుంచి పెన్షన్ ఇవ్వాలనే ఒక మంచి ఉద్దేశంతో ఆయా విశ్వవిద్యాలయాలు కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఆ విధంగా వారు ఎల్ఐసీని ఎంపిక చేసుకొని దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలు వారికి పేమెంట్ చేయడం జరిగింది. ఈ మధ్యలో కొంతమంది ఈ విషయంలో స్పష్టత లేదని ఇబ్బందులు పడుతున్న విషయం మా దృష్టికి రావడం జరిగింది. ఈరోజు ఒక మంచి కార్యక్రమాన్ని మనం ఆహ్వానించాలి, స్వీకరించాలి. మీరు కూడా ఆ విశ్వవిద్యాలయానికి గతంలో ఉపాధ్యక్షులుగా పనిచేశారు. బ్లాక్ గ్రాంట్ల కోసం విశ్వవిద్యాలయాలు ఏవిధమైన

ఇబ్బందులు పడతాయనే విషయం వారికి తెలుసు. వారికి నేను ప్రత్యేకంగా సమాధానం చెప్పవలసిన అవసరంలేదు. వారికున్న అనుభవంవలన సగం సమాధానం వారికి తెలుసు. ఈ స్కీంను మనమందరం ప్రోత్సహించవలసిన అవసరముంది. విశ్వవిద్యాలయాలలోని బోధనేతర సిబ్బందికి కూడా పూర్తి స్థాయిలో ప్రోత్సహించడానికి ఒక ప్రొవిజన్‌ను మనం పెట్టడంద్వారా వారికి ఉపయోగపడే విధంగా ఉంటుందనే ఒక అభిప్రాయంతో ఉన్నాను. కేవలం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయమే కాకుండా మిగిలిన విశ్వవిద్యాలయాల్లో కూడా ఈ స్కీంను ఇంప్లిమెంట్ చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని అన్ని రీజియన్లకు సంబంధించినది. ఆరు సూత్రాల పథకం ప్రకారం ఆ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు జరుగుతాయి. ఇపుడు మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు వచ్చాయి. అందువలన పద్మావతి విశ్వవిద్యాలయంలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. అక్కడ కొన్ని సాంకేతికపరమైన కోర్సులున్నాయి. ఉదాహరణకు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఫార్మసీ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా పెట్టినపుడు, వాటినుంచి వచ్చే నిధులతో లేబరేటరీ, లైబ్రరీ తదితర సౌకర్యాలకు ఎక్కువ మొత్తం కట్ చేయవలసిన అవసరముంది. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని ఏకైక మహిళా విశ్వవిద్యాలయం. ఈ విష్వవిద్యాలయానికి గత ఆర్థిక సంవత్సరాలలో ప్రభుత్వం ఎనిమిది కోట్ల రూపాయలను బ్లాక్ గ్రాంట్‌గా ఇచ్చారు. దానిని తరువాత 5.5 కోట్లకు తగ్గించారు. బ్లాక్ గ్రాంట్ తగ్గించినందున నాన్-టీచింగ్ స్టాఫ్‌కు పెన్షన్ చెల్లింపు కష్టమవుతున్నది. ఒన్ టైం బ్లాక్ గ్రాంట్‌గా ప్రభుత్వం నిధులు ఇచ్చి విశ్వవిద్యాలయానికి ఆసరా ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఈరోజు మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలని డా.రాజ్యలక్ష్మిగారిని కోరుతున్నాను. వారితోబాటు సభలోని మిగిలిన సభ్యులకు మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసు. ఈ సారి బడ్జెట్‌లో కూడా అత్యధికంగా ఇరవై శాతం నుంచి యాభై శాతం అదనంగా బ్లాక్ గ్రాంట్ విశ్వవిద్యాలయాలకు ఇవ్వడం జరిగింది. ఉన్నత విద్యకు సంబంధించి యూజీసీ పేస్కేల్స్ విషయంలో మనం ఇరవై శాతం భరిస్తున్నాం . ఈరోజు నూటికి నూరు శాతం నిధులు ప్రభుత్వ పరంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను ఒక నిమిషం అదనంగా తీసుకొంటున్నాను. ఎందుకంటే అన్ని విశ్వవిద్యాలయాలు వయబుల్ కావాలని ప్రభుత్వం కోరుతుంది. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పలు విశ్వవిద్యాలయాలను ప్రారంభించడం జరిగింది. విశ్వవిద్యాలయం వయబుల్ కావాలంటే రాబోయే కాలంలో అవి రెవిన్యూను జనరేట్ చేయాలనే ఉద్దేశంతో మారుతున్న సామాజిక పరిస్థితులను, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రారంభించమని విశ్వవిద్యాలయాలను కోరడం జరిగింది. బ్లాక్ గ్రాంట్ల విషయంలో మా ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ చూపుతున్నది. యూజీసీ నుంచి కూడా ఎక్కువ నిధులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, Question Hour is competed. All the papers are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రం</u>

A copy of the Annual Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year ended 31st March, 2007, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

## సభా కార్యక్రమం

## నియోజక వర్గ అభివృద్ధి నిధుల గురించి

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులకు శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికోసం కోటి రూపాయల నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి శాసనపరిషత్తు తరపున అభినందనలు తెలుపుదాం .

(సభ్యులు బల్లలు చరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు)

(అంతరాయం)

శాసనపరిషత్తు ఏర్పడినప్పటినుంచి ఈ సభలోని సభ్యులకు ఒక కోరిక ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఆర్థిక మాంద్యం ఉన్నా కూడా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందులున్నప్పటికీ కూడా పెద్ద మనసు చేసుకొని శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా అభినందిస్తూ ధన్యవాదాలు మీద్వారా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు)

MR. CHAIRMAN : After tea break, we will discuss on Governor's Address. ముఖ్యమంత్రిగారి సమాధానం ఉంది. One Member from each group. Already, there are twenty two names before me. Kindly, co-operate with the Chair. One Member from each party.

Now, the House is adjourned for 15 minutes tea break.

(Then the House adjourned at 11.19 A.M. for tea break)

ఉ. 11.50

(AFTER TEA BREAK THE HOUSE REASSEMBLED AT 11.57 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: (Addressing Sri Dachuri Rami Reddy). I have not received any special mention today. ... I have not received any paper. I will call you later.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గ్రామసేవకుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి. గతంలో సమ్మె చేసిన సందర్భంలో ప్రభుత్వం గ్రామ సేవకులతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇప్పటివరకు అమలుచేయని పరిస్థితి ఉంది. గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సేవకులు ధర్నాలు చేస్తున్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని అమలుచేయాలని మరల పోరాటాలు చేయాల్సిన పరిస్థితి రావడం ఎంత అన్యాయం? సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాన్ని అమలుపరచాలి., గ్రామ సేవకులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి., గ్రామ సేవకులకు పీఆర్‌సీ వర్తింపచేయాలి., వీఆర్వో, అటెండరు, వాచ్‌మన్ తదితర

కార్యాలయ ఉద్యోగాలకు గ్రామ సేవకులను ప్రమోషన్ పద్ధతిలో వెంటనే నియమించాలి., ప్రభుత్వ శాఖలలో కంట్రాక్టు ఉద్యోగులకు ఇస్తున్న విధంగా రూ.5,000ల వేతనాన్ని ఇవ్వాలి., మెడికల్ ఇన్‌వాలిడేషన్ స్కీం వర్తింపచేయాలి., ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి., వాతావరణ సమస్యలు పరిష్కరించాలి. ఆర్డీవో, కలెక్టరు స్థాయిలో గ్రీవెన్స్ మీటింగులు నిర్వహించి స్థానిక సమస్యలను పరిష్కరించాలనేవి గ్రామ సేవకుల ప్రధానమైన డిమాండ్లు. ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవలసిందిగా కోరుతున్నాను.

మ.12.00

## అర్జీల సమర్పణ

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో ప్రమోషన్ ఖాళీలు కానీ, ఇతర ఖాళీలు కానీ వచ్చినప్పుడు నింపుకోవచ్చని పర్మిషన్ ఇస్తూ 14.06.2003లో ఒక జీవోని ఇచ్చారు. దాని ప్రకారం ఖాళీలను భర్తీ చేసిన తరువాత కొన్ని రోజులకు మరల బ్యాన్ పెడతామన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం దగ్గర జాప్యం వల్ల కొద్దిమందికి ప్రమోషన్లు సకాలంలో పొందినవారికి కూడా గత 8 సంవత్సరముల నుంచి సమస్య వచ్చింది. రాష్ట్రం అంతా రెండు వేలమందికి పైగా ఉన్నారు. వాళ్ళలో కొందరు ఇచ్చిన పిటీషన్లను మీకు సమర్పిస్తున్నాను. దీనిని పిటీషను కమిటీ ద్వారా పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించడమైనది.)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, పాఠశాల విద్యలో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులకి సంబంధించి భర్తీ చేస్తున్న సందర్భంగా అర్హత కలిగిన అభ్యర్థులు లభించనందున గత సంవత్సరం 2009లో సర్వీసు మినహాయింపు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. తదనుగుణంగా చాలామంది ఎస్.సి, ఎస్.టి. టీచర్లు స్కూలు అసిస్టెంట్లుగా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్లు పొందారు. ఈరోజు ఆ ప్రమోషన్లన్నింటిని కూడా రివర్షన్ చేస్తూ, ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకున్నట్లు క్రొత్త ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు కూడా ఒక ఎస్.సి. కాబట్టి వారి హయాములోనే ఎస్.సి., ఎస్.టి.లకు అన్యాయం జరగడం సమంజసం కాదు. కాబట్టి తప్పనిసరిగా ఈ పిటీషన్‌ని స్వీకరించి తగు చర్యలు తీసుకోవలసిందిగా, మంత్రిగారిని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ సమర్పించడమైనది.)

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయానికి క్లారిఫికేషన్ ఇవ్వదల్చుకున్నాను.

MR. CHARIMAN: Don't deviate from the procedure. The House time is more precious than your clarification. The petition means that it is only a mention.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : కాదు, సార్ సమాధానం చెప్పడానికి తమ అనుమతి కోరుతున్నాను.

MR. CHAIRMAN: I am not allowing. Nothing will go on record. వర ప్రసాద్ గారూ, మనం ప్రొసీజర్‌ను ఫాలో అవ్వాలి. సభ్యులు పిటీషన్లను మెన్షన్ చేస్తారు. Then the papers will go to the

department and the department will submit paper to you. Then you can come out with your reply.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : ఒక ఎస్సీ మినిస్టర్‌గా నాకు బాధ ఉంది. నా హయాంలో .....

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : మినిస్టర్ గారికి తెలియకుండా ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో ఇష్యూ చేసి ....

MR. CHAIRMAN: I will talk to the Minister in my chambers about this matter. Enough! ప్రభాకర్ గారు దీనికి ఒక ప్రొసీజర్ ఉంది.

SRI JUPUDI PRABHAKAR RAO: How can the G.O., be issued without the knowledge of the concerned Minister? The Hon'ble Minister belongs to Scheduled Caste category and without his knowledge; the Principal Secretary cannot issue the G.O.?

MR. CHAIRMAN: No, please. Nothing will go on record. I will take up the matter today only and discuss with you.

(INTERRUPTIONS FROM SRI JUPUDI PRABHAKAR RAO)

The House is very much concerned about the point that you have raised. Since we are sticking on to the procedure, I will pursue the matter on behalf of the House.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఏదన్నా సమస్య వచ్చినప్పుడు టీచర్ ఎం.ఎల్.సి.లను పిలిచి సమావేశం పెడతామని ఇంతకు ముందే స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : టీచర్ ఎం.ఎల్.సి. అని కాదు, సంబంధిత సబ్జెక్టు వచ్చినప్పుడు the concerned Minister will further discuss with you.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది ఒక్క ఇష్యూ అని కాదు సార్ , ఇక్కడున్న అనేక పార్టీల ప్రతినిధులున్నారు, వారిని కూడా ఇటువంటి సమావేశాలకు పిలిచే సాంప్రదాయాన్ని పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Before, we take up the discussion on Motion of Thanks to the Governor's Address, I request the Leader of Opposition to initiate the General discussion on Budget. It is only a formality. After that Sri M. Venkata Siva Reddy will continue his debate on Motion of Thanks to the Governor's Address.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గౌరవనీయ ఆర్థికశాఖామంత్రి ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌పై చర్చను తమ ఆదేశాల మేరకు నేను ప్రారంభిస్తున్నాను. థాంక్యూ సార్.

<u>గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద ప్రతిపాదనపై చర్చ</u>

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలియచేయడానికి నాకు ఈ అవకాశం ఇచ్చిన సభకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. సుమారు

8.3 కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రంలో ఇప్పటికీ 1.7 కోట్ల కుటుంబాలు దారిద్రరేఖకు దిగువన ఉన్నాయనే వాస్తవాన్ని మనం గ్రహించాలి. పేదరిక స్థితిగతులపై, పేదరిక నిర్మూలనపై అధ్యయనం చేసినటువంటి అర్జున్‌సేన్ గుప్తా కమిటీ కూడా ఈ విషయాన్ని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఎనభై శాతం మంది ప్రజలకు కనీసం రోజుకు రెండు రూపాయల ఆదాయం కూడా రావడం లేదు. కేవలం ఇరవై శాతం మంది మాత్రమే ఈ స్థితికంటే భిన్నంగా ఉన్నారనేది మనం గ్రహించాలి. దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైన తరువాత పేదలకు పూర్తి స్థాయిలో ఆ పెట్టుబడులు అందకపోవడం వల్ల, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధివిధానాలు ఆ దిశగా రూపకల్పన చేయకపోవడం వల్ల, ప్రాధాన్యతా క్రమంలో నిధులను వెచ్చించలేకపోవడం వల్లనే మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అవినీతి పెచ్చురిల్లి, వచ్చిన నిధులన్నీ బూడిదలోపోసిన పన్నీరు కావడం వల్లనే ఈ రోజు 80% జిడిపిని కేవలం ఇరవై శాతం మంది ప్రజలు అనుభవిస్తున్నారు. ఇరవై శాతం జిడిపిని ఈ రోజు 80% ప్రజలు అనుభవించే పరిస్థితి వచ్చింది.

మ. 12.10

దీనివలన సమాజంలో ఆర్థిక అంతర్యాలు, ఆర్థిక అసమానతలు, ప్రాంతీయ అసమానతలు తద్వారా ప్రాంతీయ విభేదాలకు ఇది ఒక కారణమయిందని మాత్రమే మీకు తెలియజేసుకుంటున్నాను. పేదలకు సామాజిక భద్రత కూడా పూర్తి స్థాయిలో లోపించిందనే విషయం మనకు కళ్ళారా కనపడుతోంది. ఇటువంటి పరిస్థితులలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి కానీ, ఆర్థిక అసమానతల గురించి కానీ పూర్తి స్థాయిలో గవర్నరు గారి ప్రసంగం లేదని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. నా మటుకు ఈ ప్రసంగంలో క్రొత్తదనం లోపించిందన్నది స్పష్టంగా కన్పడుతోంది. అభివృద్ధి కుంటుపడిందని, అన్ని రంగాలలో తిరోగమించిందా అన్న అనుమానం కూడా ప్రజలకు, మాకు కలుగుతోంది.

(గౌ. డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మాటలలో అభివృద్ధి, చేతలలో అవినీతి ప్రతి ఒక్క రంగంలో చూస్తున్నామన్న వాస్తవాన్ని గ్రహించాము. అభివృద్ధి కుంటుపడడం వల్లనే సుమారు ఈ రోజు రాష్ట్రం అప్పులు సుమారు 1.10 లక్షల కోట్ల రూపాయలు దాటడం అనేది మనం గ్రహించాలి. ప్రజలు ఒక్కొక్కరి మీద తలసరి అప్పు రూ.13,450 పడుతోంది. ఈ బడ్జెట్ దాటే లోపు సుమారు 15,000 రూపాయలు దాటుతుందేమోననే అనుమానం ప్రజలలో వస్తుందనేది గ్రహించాలి. ఇటువంటి పరిస్థితులలో, వారిపై పుండుపై కారం చల్లే విధంగా ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయలేదనేది మనమందరం గ్రహించాల్సిన సత్యం. ఈరోజు సంపన్న వర్గాలు వారికుండే ఆదాయంలో 15 నుంచి 20 శాతం నిత్యావసర వస్తువులపై ఖర్చు చేయడం జరుగుతోంది. అల్పాదాయ వర్గాలు 75 నుంచి 85 శాతం ఈ నిత్యావసర వస్తువులపై ఖర్చు పెడుతున్నాయి. మిగిలిన 25 శాతం డబ్బుతో పిల్లలకు ఏమి చదువు చెప్పించగలరు, కుటుంబాన్ని ఏ విధంగా ముందుకు నడిపించగలరని మనము ఒక్కసారి గ్రహించాలి. గత మూడు సంవత్సరాలలో నూటికి నూట యాభై శాతం మేరకు నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని ఖచ్చితంగా చెప్పగలము. అలాగే ఈ ధరలను నియంత్రిస్తామనే నమ్మకాన్ని కూడా పూర్తి స్థాయిలో కలిగించలేకపోయిందనేదే నా బాధ. ఈ రోజు చూస్తున్నాము కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలనేటట్లు ఉంది సామాన్యుడి బ్రతుకు. పెద్దలు చాలామంది చెప్పారు, నాలుగేండ్లలో వర్షాలు బాగా కురిసిన కారణంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి 136 లక్షల టన్నుల నుంచి 199, 210 లక్షల టన్నుల వరకు కూడా వెళ్ళిందని వారు తెలియజేశారు. అటువంటి పరిస్థితులలో కూడా బియ్యం కేజీ రూ.35, రూ.40 లు ఎందుకు అమ్మవలసి వచ్చిందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. నిత్యావసర

వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతూనే ఉన్నాయి, ఎందుకు అటువంటి పరిస్థితులు వచ్చాయని ఆలోచించాలి. ఆరోజే అటువంటి పరిస్థితులుంటే, ఈ సంవత్సరం వరదలతో, కరవుతో, ఉద్యమాలతో ప్రజలు, ప్రభుత్వం సతమతమవుతోంది. ఇటువంటి పరిస్థితులలో నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం అరికట్టగలదా అనే అనుమానం ప్రజలకు పూర్తి స్థాయిలో కలుగుతుందా అనే మాట మీకు తెలియజేస్తున్నాను. ఈ ధరలకు పటిష్టమైన ఆహార భద్రత కావాలంటే ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలు తీసుకోవాలి. దీనికొక షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ మెకానిజమ్స్ డెవలప్ చేసుకోవాలి. బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టవలసిన పరిస్థితి ఉంది. అలాగే మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌ని ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలో చేయలేకపోయింది. దీనికి సంబంధించి నిధుల అలొకేషన్ చెయ్యాలి. వస్తువులను నిల్వ చెయ్యాలి. వస్తువులను నిల్వ చేయాలంటే నిధులు కావాలి. 2008-09 నుండి కౌన్సిల్‌లో మనం పోరాటం చేస్తూనే ఉన్నాము. ప్రభుత్వం ఏమైనా కార్పస్ ఫండ్ పెట్టిందా ధరల నియంత్రణ కోసం? 2008-09 లో రూ.30 కోట్లను పెట్టారు. అదీ సివిల్ సప్లైస్ డిపార్టుమెంట్‌కు పెట్టారు. తరువాత సంవత్సరం అది కూడా తీసేశారు. పామాయిల్, కిరోసిన్ మీద పది రూపాయలు, ఏడు రూపాయలు సబ్సిడీ ఉండేది. రాబోయే కాలంలో నిధులే లేకపోతే నిల్వలను ఏ విధంగా చేసుకోగలమనే విషయాన్ని తెలియచేస్తున్నాను. మా చేతిలో మంత్ర దండం ఏముంది అనే మాటలను ప్రజలు హర్షించరని తెలియచేస్తున్నాను. ధరలను నియంత్రించిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉన్నది. అది ఏ ప్రభుత్వమైనా గానివ్వండి, ధరలను నూరు శాతం నియంత్రించిందనే మాట వాస్తవం. నూరు కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్‌ను పెట్టడం జరిగింది. ఇది వాస్తవం. బియ్యం, మిర్చి, ఆయిల్ వంటి ఆరు వస్తువులపై నిల్వలను సేకరించడం జరిగింది. నాలుగేళ్ల పాటు వర్షాలు పడలేదు. సమయానికి మార్కెట్ ఇన్‌టర్‌వెన్షన్ చేసి ధరలను నియంత్రించగలిగేట్లు ఆనాడు తెలుగుదేశం పార్టీ చేసిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అంతటితో ఆగకుండా ఎప్పుడూ ధరలను నియంత్రించాలనే ఉద్దేశ్యంతో ఒక కాబినెట్ సబ్‌కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. Research and Analysis Wing for Essential Commodities అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీని గురించి రీసెర్చ్ అవసరముంది. డిమాండ్, సప్లై గురించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ల గురించి, ఇన్‌పుట్, అవుట్‌పుట్ రేషియో ఎలా తీసుకోవాలి అనే విషయాలపై చర్చించిననాడే ధరలను నియంత్రించగలుగుతాము. అన్నింటికీ మించి దేశంలోనే గర్వించదగ్గ రైతుబజారులను తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడే ప్రవేశపెట్టింది. అందువల్లనే ధరలను నియంత్రించగలిగామని నేను మనవి చేస్తున్నాను. సోదరులు సుధాకర్ గారు మనం మంచి ఉద్దేశంతో చూసినప్పుడే మంచిని గ్రహించగలుగుతామని అన్నారు. నేను అదే విన్నపం చేస్తున్నాను. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను సదుద్దేశంతో తీసుకొని ఆ దిశగా ముందుకు పయనిస్తే ధరల నియంత్రణ జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఈవిధంగా ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతూ, చిన్నాభిన్నమైనటువంటి బ్రతుకులపై మన ప్రభుత్వం ఖచ్చితంగా పన్నుల భారం వేసిందని చెబుతున్నాను. ఎందుకంటే ఇతర రాష్ట్రాలలో 6.2 శాతం స్థూల ఉత్పత్తిపైన వ్యాట్ ను వసూలు చేస్తున్నారు. అదే మన రాష్ట్రానికి వస్తే 10 శాతం వసూలు చేస్తున్నారు. వ్యాట్ 12.5 శాతం నుండి 14.5 శాతానికి చేరిందనే మాట వాస్తవమా, కాదా? వ్యాట్‌ను వసూలు చేయడంలో ఇతర రాష్ట్రాలకంటే మనమే మొదటి స్థానంలో ఉన్నాము. పెట్రోలు మీద 33 శాతం, డీజిలు మీద 22.5శాతం వసూలు చేస్తున్నది మన రాష్ట్రమే. దానివల్ల నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుతున్నాయని తమరు గ్రహించాలి. ఆర్‌టిసి వారు పన్ను వడ్డన చేస్తున్నారు. మద్యం ధరలు పెంచారు. ఐఎమ్ఎఫ్ఎల్ వాళ్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 2003-04లో 3843కోట్లు మాత్రమే వసూలు చేయబడింది. అదే ఇప్పుడు అకౌంట్సు రాకముందు పన్నెండు వేలకోట్లు వసూలు చేసే దిశగా పోతోందంటే ఇదేనా గాంధీ పాలన, ఇదేనా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(శ్రీ మతి సి.హెచ్ గంగాభవాని వైపు నుండి అంతరాయం)

పోనీ, ప్రశాంతంగా, శాంతియుతంగా బ్రతుకుదాం అనే భావనలో ప్రజలుంటే, శాంతి భద్రతల విషయంలో ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకుంటారో చెప్పలేకపోయింది గవర్నరుగారి ప్రసంగం. స్కూలుకు వెళ్లిన పిల్లలు, కాలేజీకి వెళ్లిన పిల్లలు, ఆఫీసులకు వెళ్లిన ఉద్యోగస్తులు బయటకు వెడితే తిరిగి క్షేమంగా తిరిగి వస్తారా అని అనుమాన పడే విషయం వాస్తవమా? కాదా? ఏషియన్ సర్వే రికార్డుల ప్రకారం చూసుకుంటే 2007-2008 సర్వే రిపోర్టులను చూసినట్లైతే మనం ఏ పరిస్థితులలో ఉన్నామో అర్థమవుతుంది. చిన్నారుల అపహరణ విషయంలో ఈ రాష్ట్రం నాలుగవ స్థానంలో ఉంది, రాజకీయ హత్యల విషయంలో ఒకటవ స్థానంలో, మహిళలపై అత్యాచారం విషయంలో 13.3 శాతంతో ఉన్నది. వరకట్నం విషయంలో నాలుగవ స్థానం, గృహహింస వేధింపుల విషయంలో ఈ సంవత్సరం 11,400 కేసులతో అత్యధిక స్థానంలో ఉన్నాము. బాల కార్మికుల విషయంలో రెండవ స్థానంలో ఉన్నాము. ఇవన్నీ కిరీటాలనుకుంటే ఎలా? ఖచ్చితంగా మనమందరం సిగ్గుతో తల దించుకోవాల్సిన విషయమని మనవి చేస్తున్నాను. చట్టం అమలులోని లోపాలను సవరించి, ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్ట పరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ దిశగా ఆలోచించి ముందుకు పోవాల్సిన పరిస్థితులలో మహిళా కమీషన్ నిద్రావస్థలో ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో హైదరాబాదులో తీవ్రవాదం ప్రజలలో తీవ్రమైన భయాందోళనలు కలుగజేస్తున్నది. అటువంటి స్థితిలో మన నగరం ఉంటే – ఆ విషయం కనీసం ఈ ప్రసంగంలో చోటు చేసుకోలేకపోయింది. ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నదా? లేదా అని నేనడుగుతున్నాను. ఆక్టోపస్‌ను బలోపేతం చేయాల్సిన అవసరమున్నది. థంబ్ ఇంప్రెషన్‌తో ఐడెంటిటీ కార్డులను తయారు చేయాల్సిన అవసరమున్నది. ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరమున్నది. పోలీసు వ్యవస్థను పటిష్ట పరచవలసిన ఆవశ్యకతను గుర్తించి ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రజలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించి ఆర్థిక అసమానతలు, ప్రాంతీయ అసమానతలను తొలగించి, నిరక్షరాస్యతను రూపుమాపి, ఉద్యోగాలు కల్పించాలి. ఫుడ్ ఫర్ ఆల్, వర్క్ ఫర్ ఆల్, వాటర్ ఫర్ ఆల్, హౌస్ ఫర్ ఆల్ అంటున్నాము. అవన్నీ పూర్తి స్థాయిలో కల్పించి నప్పుడే మనకు శాంతి లభిస్తుందికానీ, మాటలతో శాంతి రాదు, మార్కెట్‌లో శాంతి దొరకదు అని మనవి చేస్తున్నాను.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వ విధానాలవల్ల, నిర్లక్ష్యం వల్లనే విద్యావ్యవస్థ నిర్వీర్యమైపోతున్నది. ప్రసంగంలో కూడా మనం చూశాము. ఎన్నో కోట్ల రూపాయలు పెట్టినప్పటికీ అక్షరాస్యత ఎందుకు పెరగడం లేదు? అక్షరాస్యత విషయంలో కూడా మనం 23వ స్థానంలో ఉన్నాము. 90 శాతం మంది పిల్లలు బడికి వెడుతున్నారని ప్రభుత్వం చెబుతున్నది. కానీ పదవ తరగతి పూర్తయ్యే సరికి కేవలం 35, 37 శాతం రికార్డవుతుంది. ఈరోజు రాజీవ్ విద్యామిషన్ వాళ్లు సుమారు 64,869 ప్రైమరీ పాఠశాలలను సర్వే చేశారు. అయితే తొంభై శాతం స్కూల్స్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. సక్సెస్ పాఠశాలలు టోటల్‌గా ఫెయిల్ అయ్యాయి. మున్సిపల్ స్కూల్స్‌లో టీచర్లను అపాయింట్ చేసే పరిస్థితి లేదు. డియస్సీ గురించి చెప్పుకుంటూ పోతే తెగే సమస్య కాదు. తెలుగుదేశం పార్టీ తొమ్మిదేళ్ల పాలనా కాలంలో ఏడు సార్లు డియస్సీ సక్రమంగా నిర్వహించి సుమారు లక్షా అరవై రెండు వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఈ ఆరేళ్ల పాలనా కాలంలో రెండుసార్లు డియస్సీలు మాత్రమే జరిగాయి. 2006 డియస్సీలోకూడా చాలామంది ఇబ్బంది పడ్డారు. అందులో అనేక అవకతవకలు జరిగాయని మళ్లీ పరీక్షలు కండక్ట్ చేయడం జరిగింది. 2008 డియస్సీలో ముప్పైవేల మంది ఎస్‌జిటిలు ఇప్పటికీ రోడ్డుపై ధర్నాలు చేస్తున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్లు ధర్నాలు చేస్తున్నారు. ధర్నాలు చేసే వారిలో ఒకరు హార్ట్ అటాక్‌తో, మరొకరు విద్యుత్ షాక్ వల్ల చనిపోవడం జరిగింది. మెగా డియస్సీలో 50,0006 ఉద్యోగాలు అని చెప్పుకోవడం తప్పిస్తే ఇప్పటికీ అది పూర్తి స్థాయిలో తీసుకురావడం జరగలేదని మనవి చేస్తున్నాను.

మ.12.20

రాను రాను విద్య ప్రైవేటు పరం అవుతున్నది తప్ప సామాన్యుడికి అందుబాటులో లేదు. ఇంటర్మీడియట్ విద్యప్రైవేటుపరం అయింది. ప్రైమరీ ఎడ్యుకేషన్ దశ, దిశ పోతుంది అని తెలియజేస్తున్నాను. హాస్టల్స్ గురించి మనం ఎంఎల్ఏలం, ఎంఎల్సీలం పూర్తిస్థాయిలో వెళ్లి తిరిగాము. ఆ పరిస్థితి ఒకసారి నెమరు వేసుకోవాలి. హాస్టల్స్‌లో వసతులు లేకుండా పోతున్నాయి. మిడ్ డే మీల్స్ పథకం మీద స్ట్రైక్ చేస్తున్నారు. 100 కోట్లు రూపాయలు దానికి ఇస్తేనే ఉంటుంది. లేకపోతే ఏ మాత్రమూ సరిపోదు. మిడ్ డే మిల్స్‌కు సంబంధించి కర్ణాటకలో వాటర్, ఫుడ్ ఇస్కాన్‌వారు డెవలప్‌చేసి ప్రతి ఒక్కరికీ ఇస్తున్నారు . మనం కూడా ఇస్కాన్‌కు పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి, చేస్తే ఇది సక్రమంగా నడుస్తుంది . ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో కూడా శాచ్యురేషన్ అన్నాము . దానికి కూడా రూ. 3073 కోట్లు నిధులు కావాలి. మనం కేవలం రూ. 2173 కోట్లు మాత్రమే ఇచ్చివున్నాము. ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో సుమారు రూ. 900 కోట్లు మాత్రమే . ఇప్పుడు ఇచ్చిన నిధులలో కూడా ఖర్చు చేసింది కేవలం 35 శాతం మాత్రమే అని మనవి చేస్తున్నాను. ఇంకా ఉపాధి గురించి చెప్పాలంటే, కేవలం ఉపాధి హామీ మాత్రమే కనిపిస్తుంది . ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగుల విషయాన్ని మర్చిపోతుంది ఈ ప్రభుత్వం అని గుర్తుచేస్తున్నాను. 2004 లో ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు 12, 98, 000 ఉంటే ఐదు సంవత్సరాల తరువాత అది 12,22,000 కు తగ్గడం జరిగిందంటే, ఒక్కసారి పబ్లిక్ సెక్టారు గురించి మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఐదేండ్లలో మూడు లక్షల ఉద్యోగాలు పెరగాల్సింది పోయి, 76 వేలు తగ్గాయంటే ఎంతవరకు సమంజసం ఆలోచించాలి. మనం దేశంలో మిక్సడ్ ఎకానమీ అనేది నెహ్రూగారి ఫిలాసఫీ. The public sector and the private sector should go jointly together for the purpose of development. అన్నపుడు పబ్లిక్‌సెక్టారును పూర్తిస్థాయిలో అది విద్య కావచ్చు, వైద్యం కావచ్చు. ప్రైవేటుదిశగా ప్రభుత్వం పోతుందనేదానికి ఇవన్నీ ఉదాహరణలు . గవర్నరు ప్రసంగం 2009 లో ఒకస్టేట్‌మెంట్ ఇచ్చారు. రాజీవ్ యువశక్తి ప్రోగ్రాం విల్ బి సబ్‌స్టాన్షియల్టీ ఎక్స్‌ప్యాండెడ్ అన్నారు. మా వరకు మేము ఎంతగా ఎక్స్‌ప్యాండ్ అవుతుందో అని నిరంతర శిక్షణ, స్వయం ఉపాధి కల్పిస్తారని చాలా ఆశించాము . అటువంటి పరిస్థితులలో రాజీవ్ యువశక్తి కార్యక్రమానికి రూ. 89 కోట్లు ఇస్తే దాని గురించి డిపార్ట్‌మెంట్‌లో మేము అడిగితే, దానికి ఒక ఆఫీసర్ చెప్పిన జవాబు వింటే రూ. 19 . 79 కోట్లకు దానిని కుదించారు. అందులో మీ దగ్గర ఎంత ఉంది అంటే, జీతాలకు పోను రూ. 84 లక్షలు మిగిలిందని అన్నాడు. ఇటువంటి పరిస్థితి ఎందుకు కలుగుతున్నదని మేము అడుగుతున్నాము. క్రీడలు యువజన సర్వీసులలో కూడా ముందు రూ. 154 కోట్లు బడ్జెటులో ఇచ్చారు. చివరకు దానిని రూ. 87 కోట్లకు కుదించారు. సెజ్‌ల గురించి మాట్లాడాల్సి వస్తే దానిపైన ఎంక్వయిరీ చేయాలి. టెంపరరీ అపాయింట్‌మెంట్, పర్మినెంట్ అపాయింట్‌మెంట్స్, వీటి పనితీరు పరిశీలించడానికి కౌన్సిల్ హాలిడేస్‌లో ఈ సెజ్‌లను చూడడానికి టూర్‌చేస్తే బాగుంటుంది. ఏ పరిస్థితులలో ఉంది దానిని ఏవిధంగా డెవలప్ చేస్తే బాగుంటుందో పరిశీలించాలని మీ ద్వారా కోరుతున్నాను. వైద్యరంగం ప్రైవేటుగా తయారయింది. బడ్జెటులో 10 శాతం నిధులు ప్రజారోగ్యానికి కేటాయించాలని నేషనల్ ఆరోగ్య విధానం చాటిచెబుతుంటే, మనం 3.35 శాతం ఇప్పుడు పెడుతున్నాము. అందులో 40 నుండి 50 శాతం ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు పెట్టాలని సౌకర్యాలు కల్పించి, వారికి మందులు ఇవ్వాలనేది విధానంగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించకుండానే, వైద్యాన్ని ప్రైవేటురంగానికి పంపుతున్నాము. 1581 పిహెచ్‌సి లు ఉంటే, 358 డాక్టరు వేకెన్సీలు ఉన్నాయి. అలాగే వైద్యవిధాన పరిషత్‌లో 850 స్పెషలిస్ట్ వేకెన్సీలు ఉన్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ గత ఐదు సంవత్సరాలుగా రూ. 2500 కోట్లు

ప్రభుత్వానికి ఇస్తే అన్‌స్పెంట్ రూ. 673 కోట్లు. ప్రజాధనాన్ని ఎందుకు ఉపయోగించలేదో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. రైతుల సమస్యలకు సంబంధించి కరవు నివేదిక సమర్పించడంలో జాప్యం అయినందుకు 1068 మండలాల్లో ప్రభుత్వం కరవు ప్రకటించిందంటే, కరువు ఎంత తీవ్రంగా ఉందో మనకు అర్థం అవుతుంది. 15 శాతం వర్షపాతం తక్కువగా ఉంది. అలాగే వాటర్ లెవెల్ 1.39 మీటర్స్ తగ్గింది. తెలంగాణాలో ముఖ్యంగా 2.25 శాతానికి తగ్గింది. 2009 గవర్నరు స్పీచ్‌లో ఖరీఫ్ నుండి 9 గంటలు కరంటు ఇస్తామని అన్నారు. 7 గంటలు ఇస్తున్నా కూడా సక్రమంగా అందడంలేదనేది వాస్తవం. ప్రజల దగ్గరకు పోతే పవర్‌లేదు, పావలా లేదు, వడ్డీ లేదు ఎందుకు ఇక అంటున్నారు. రైతులకు కూలి దొరకని పరిస్థితి ఉంది. సబ్సిడీలో పూర్తిస్థాయి విత్తనాలు మందులు ఇచ్చే అవకాశం లేకుండా పోతుంది. ఇందులో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. నకిలీ మందులు, విత్తనాలు ఇస్తున్నారు. రైతు అప్పుల వూబిలో మునిగిపోతున్నాడు. బ్యాంకుల చుట్టూ తిరగలేక చెప్పులరిగిపోయి, నడ్డి విరిగిపోయే దిశగా రైతు ఉన్నాడని గ్రహించాలి. దానికి కూడా ఎవిడెన్స్ ఉంది. నేషనల్ క్రైం రికార్డుల వారే ఇచ్చారు. 1999 నుండి ఈ దేశంలో లో రెండు లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అందులో 2008 లో 16196, 2009 లో 17000 ఆత్మహత్యలు చేసుకుంటే, ఇందులో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ రెండవస్థానంలో ఉందని గమనించాలని కోరుతున్నాను. జలయజ్ఞం గురించి ఎక్కువగా మాట్లాడదలచుకోలేదు. ఎందుకంటే అది ఎప్పటికీ పూర్తికాని ప్రాసెస్‌గా ఉంది. ఇంకొక 10 కౌన్సిల్స్ వచ్చినా కూడా దానిని గురించి మాట్లాడుతూనే ఉండవచ్చు. నిధులు ఎప్పుడూ ఇస్తునే ఉంటారు, ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటారు కాబట్టి నిధుల సూపర్‌విజన్ గురించి మిత్రులు చేసిన సూచనను పూర్తిస్థాయిలో ముందుకు తీసుకుని పోవాలని కోరుతున్నాను. వెల్ఫేర్ గురించి మాట్లాడాలంటే ఓన్లీ ఫేర్స్ నో వెల్ఫేర్ అంటున్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వెల్ఫేర్ నత్తనడక నడుస్తున్నది. విద్యార్థుల పరిస్థితి ఇంతకుముందు చెప్పినట్లుగా అధ్వాన్నంగా తయారయింది. మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినప్పటికీ, ఆ మాట తప్పారనే ఫీలింగ్ వారిలో ఉంది. వారికి కనీసం ఈ ప్రసంగం నమ్మకం కలిగించలేకపోయింది అని తెలియజేస్తున్నాను. ఇందిరమ్మ హౌసింగ్ టార్గెట్ చాలా ఎక్కువగా పెట్టుకుంటున్నాము. ఎఛీవ్‌మెంట్స్ చాలా రాంగ్ వస్తున్నాయి. లోపాలు వస్తున్నాయి. అవినీతి వలన పూర్తిగా వెనుకబడుతున్నాయి. శాటిలైట్ టౌన్‌షిప్స్ చూస్తున్నాము. ప్రతి ఒక్క గ్రామంలో కనిపిస్తాయి, చూడడానికి బాగా కట్టారు అనుకుంటాము. అందులో ప్రజలు ఎవరూ ఉండడం లేదు. అందువలన డిమాండ్ అండ్ సర్వే పాలసీ ప్రకారంగా కట్టాలని కోరుతున్నాను. అక్కడ డిమాండ్ అండ్ సర్వే ఉండదు. ఏదో కాంట్రాక్టరు కోసం బిల్డింగులు కట్టారు. కడపలో ఐదువేలు ఇండ్లు కడితే కనీసం 5 శాతం కూడా ఆక్యుపెన్సీ లేదంటే దాన్ని మనం గ్రహించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తామని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చెప్పారు. ఈ రోజు ఉన్న 43 వేల ఫెయిర్ ప్రైస్ షాపుల, పరిస్థితి రెవ్యూ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే పరిస్థితి చాలా దుర్భరమైపోయింది, అవినీతి పెచ్చరిల్లిపోయింది కాబట్టి దాని పరిస్థితి ఒకసారి ఆలోచించాలి. ఈ హౌసింగ్‌లో వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీమ్స్ అయితేనేమి, ఉపాధిలో సోషల్ ఆడిట్ అంటాము, రేషన్‌కార్డుల ఏరివేత అంటాము, ముందు శాచ్యురేషన్ పాయింట్ అని ఇచ్చివేస్తున్నాము. అందులో అవినీతి కనిపిస్తుంది. ముందు రేషన్‌కు ఖర్చుపెట్టవలసి వస్తున్నది. అవినీతి ఏరివేసేదానికి మళ్లీ ఖర్చుపెట్టవలసి వస్తున్నది. ప్రజాసొమ్మును ఈ పరిస్థితిలో దుర్వినియోగం చేయడం మంచిది కాదని తెలియజేసుకుంటున్నాను. చివరగా, ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అంటే పొంతన లేని ప్రకటనలు వస్తున్నాయి. పెద్దలు వై ఎస్ ఆర్‌గారు, ఆయన ఎక్కడ వున్నా ఏ విధానంలో నయినా శాచ్యురేషన్, ఏదైనా ప్రతి ఒక్కరికి అందాలి అని అనేవారు, ఆయన చేశారు, అది జరిగిపోయింది. ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు ఏమి అడిగినా, జిల్లా సమీక్షలు జరిగినపుడు, ఫండ్స్ లేవని అంటున్నారు. అంటూనే వై ఎస్ ఆర్‌గారు పెట్టిన ప్రతి ఒక్క ప్రాజెక్టు గానీ, సంక్షేమ కార్యక్రమం గానీ పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నాము

అంటున్నారు. ఈ రెండు కూడా కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్స్ కాబట్టి వాస్తవం దేంట్లో ఉందో ఒక్కసారి ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాను. మా ఉద్దేశ్యం ఏమిటంటే, పెట్టిన పెట్టుబడులు సంవత్సరంలో ఉపయోగపడాలి. అభివృద్ధికి ఉపయోగపడాలి. వాస్తవానికి దగ్గరగా, అవినీతికి దూరంగా, శాశ్వతంగా ఉండాలనేదే నా ఆకాంక్ష, ఆ మంచిని గ్రహించి, తెలుగుదేశం పార్టీ చేసిన మంచిపనులను కూడా గమనించి, ఆ దిశగా ముందుకు పోవాలని మనసారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, కొత్త సంవత్సరంలో గవర్నరు ప్రసంగం ద్వారా ఉభయసభలను సమావేశపరిచారు. వారు ప్రసంగించారు. చట్ట ప్రకారంగా అది జరగాలి. పోయిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి ప్రభుత్వాన్ని నడిపే అధినేత మారాడు. గవర్నరుగారు కూడా మారిపోయారు. పోయినసారి గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానాన్ని మా సుధాకర రెడ్డిగారు ప్రవేశపెట్టారు, పద్మరాజుగారు బలపరిచారు. అది వారి డ్యూటీ. ప్రవేశపెట్టాలి, అది కూడా చట్టప్రకారంగా చేశారు. మా డ్యూటీ మేము చేయాలి. అభినందించడానికి మంచిపని చేస్తే తప్పకుండా అభినందిస్తాము.

మ. 12.30

కాని మేము ఇట్లా మాట్లాడాము కాబట్టి అభినందన బాగా తెలియజేయాలంటే, నాకు అంత సంతోషంగా లేదు. అంతగా అభినందించదగ్గ విషయాలను అందులో పొందుపరచలేదు. ఎందుకో, ఈ రాష్ట్ర పరిస్థితిని చూస్తూ వుంటే, రాష్ట్రంలో జరిగే విషయాలను గమనిస్తూ వుంటే ఈ పరిపాలనను అభినందించలేకపోతున్నాము. ఇక్కడ వున్న మీ అందరూ మాకు స్నేహితులే. అప్పుడప్పుడు కొన్ని మంచి మంచి మాటలు చెబితే వింటారు. కొన్ని ఇబ్బందికరంగా వున్నప్పటికీ వినాలి. అది మీ డ్యూటీ. మీకు ఇబ్బందికరంగా వున్నప్పటికీ నిష్కర్షగా మా అభిప్రాయాలు తెలియజేయడానికి ప్రయత్నం చేస్తాను.

ఈ రాష్ట్రానికి ప్రభుత్వాధినేత అయిన ముఖ్యమంత్రి గారు మారిపోయారు, గవర్నరు గారు మారిపోయారు, సంవత్సరం కూడా మారిపోయింది. మార్పు సహజమే. కాని ప్రభుత్వాధినేత అయిన రాజశేఖర రెడ్డి గారి మార్పు అసహజం . అది సహజంగా జరిగింది కాదు. ఆయన చట్ట ప్రకారం మళ్లీ 5 సంవత్సరాలకు అధికారం పొందారు. ఆయన 5 సంవత్సరాలూ పరిపాలిస్తారని అనుకున్నాము. కాని దురదృష్టవశాత్తు యాక్సిడెంటు జరిగింది. రాష్ట్ర ప్రజలకు, మనకందరికీ, రాష్ట్రాభివృద్ధికి కూడా ఒక కుదుపు వచ్చిందని భావించాము. ఆయన రెండవ తారీఖునాడు చనిపోతే మనకు 3న తారీఖునాడు తెలిసింది. ఆయన పోయి దాదాపు 5 నెలల 21 రోజులు గడచిపోయాయి.

ఒక రాష్ట్రాన్ని 5 సంవత్సరాలు పరిపాలించి, మరొక 5 సంవత్సరాలు పరిపాలించడానికి ప్రజలనుంచి హక్కును సంపాదించుకున్న మహా నాయకుడిని మనం కోల్పోయాము. దాని మీద ఈ ప్రభుత్వం ఏమి విచారణ చేసింది ? మరి ఈ ప్రభుత్వాన్ని ఎందుకు అభినందించాలని మిమ్మల్ని అడుగుతున్నాను. సిబిఐ ఎంక్వైరీ అన్నారు. ఇంకా ఏదో ఎంక్వైరీ అన్నారు. పెద్ద పెద్ద ఎంక్వైరీలు వేసారు. I am not disputing with the integrity of the officers. ఏవో రిపోర్టులు ఇస్తున్నారని బయట విన్నాము. ఎందుకని బయట చెప్పుకోవలసి వస్తోంది ఎందుకు బయట పత్రికలలో వ్రాసుకోవలసి వస్తోంది ?

రాజశేఖర రెడ్డి గారి మరణాన్ని నివారించడానికి అవకాశం వుంది. నిజంగా ఆఫీసర్లు అలెర్ట్‌గా వుంటే, ఈ ప్రమాదం జరిగి వుండేది కాదు. చనిపోయిన వారిని మనం మళ్లీ వెనుకకు తీసుకుని రాలేము. కాని జరిగిన

ప్రమాదాన్ని నివారించడానికి అవకాశాలు వున్నా కాని, దానిని నివారించలేకపోయారు. వారి డ్యూటీని వారు సరిగ్గా చేయలేదు. నివారించవలసిన వారు నివారించలేదు. ఆపు చేయవలసిన వారు ఆపు చేయలేదు. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ప్రమాదానికి ముందు జరిగిన సంభాషణను డీకోడ్ చేయించి, అందులో వున్న ఐదుగురు మనుషులు ఆఖరి సమయంలో ఏమి మాట్లాడుకున్నారో బయట పెట్టి, ఈ రాష్ట్రానికి జరిగిన కుదుపుకు పరిష్కార మార్గం చెప్పాము, అని ఈ 5 నెలల్లో మీరు ముందుకు వచ్చి వుంటే, మీ పరిపాలన భేషుగ్గా వుందో లేదో చెప్పడానికి అవకాశం వుండేది. దురదృష్టవశాత్తు ఈ అనుమానాన్ని మీరు తేల్చలేకపోయారు. ఈ 5 నెలలో ప్రభుత్వం యొక్క వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన లాంటి పెద్ద నాయకులకే దిక్కులేకపోతే ఇక మన లాంటి వారి గతేమిటి ? మరి దేనిని చూసి ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి ? ఈ విషయాన్ని పదే పదే ప్రస్తావించి, మరీ లోతుకు వెళ్లి మిమ్మల్ని మరీ మరీ గాయపరచడం నాకు ఇష్టం లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : Azmal Kasab అందరూ చూస్తుండగా కాల్పులు జరిపి అనేక మందిని చంపాడు. అయినా విచారణ ఇప్పటికీ జరుగుతోంది. మన వ్యవస్థ అట్లా వుంది. మనం దానికి ఏమీ చేయలేము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మనం ఈ సభలో చర్చిద్దామంటే, ఇందిరాగాంధీ గారి మరణం ఎట్లా జరిగిందో చర్చిద్దాము, రాజీవ్ గాంధీ గారి మరణం ఎట్లా జరిగిందో చర్చిద్దామంటే చర్చిద్దాము. నాకు అభ్యంతరం లేదు. మనం మన నాయకుడిని కోల్పోయాము. రెండవ తారీఖు నాడు మనకు సంబంధించిన అంశాలన్నింటినీ చర్చించాము. ఈ కౌన్సిల్‌ను తీసుకొచ్చారు, దీనిని సరియైన పద్ధతిలో పెట్టగలిగామా లేదా ? సరియైన పద్ధతిలో పెట్టాలంటే ఏమి చెయ్యాలనేది చర్చించాము. ఆయన కొన్నిటికి సమాధానాలు చెప్పి, కొన్నిటికి శ్రీధర బాబు గారితో చెప్పించారు. ఆ తరువాత సిఎం గారు ఇక్కడ వుండాలని మనం అభిప్రాయ పడ్డాము.

మన సిఎం గారు వరండాలో కలిస్తే లోపలకు వెళ్లాను. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి పేరు గురించి చెప్పను కాని, ఎంఎల్ఏలు లేక ఎంఎల్‌సిలకు ఇంత వరకూ వసతి కల్పించడంలో మనం ఫెయిల్ అయ్యాము. ఈ హౌజ్‌ను ఎగ్జిస్టెన్స్‌లోకి తీసుకువచ్చాము, హుందాగా నడపడానికి కావలసిన అన్ని ఏర్పాట్లూ చేస్తామని అన్నారు. లెజిస్లేటర్ల పెన్షన్ల గురించి అడిగితే దాని గురించి సమాధానం చె ప్పారు. ఆయన వారసత్వాన్ని మీరు తీసుకున్నారు. Government is a continuous process. అయితే ఈ కంటిన్యుయిటీ నాకు ఎక్కడా కనిపించడం లేదు.

' ఎ ' క్వార్టర్స్‌ను కూలగొట్టారు. లెజిస్లేటర్లకు ఇళ్లు లేవు. వారికి అకామడేషన్ ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది. నాకు తెలిసీ ఇటువంటి సంఘటనలు జరగవు. ఒకవేళ జరిగితే This House is a continuous institution. Let us face it. Why should we feel for it? హౌజ్‌ను రద్దు చేయడం తప్పని, మళ్లీ క్రియేట్ చేయడం కరెక్టని ప్రజలు అంటున్నారు. ఎలక్షన్ మానిఫెస్టోలో పెట్టి గెలిచారు. ఏదో మధ్యపెట్టి నలుగురి మధ్య మాట్లాడుకున్నది కాదు. ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడానికి, క్రియేట్ చేసిన హౌజ్‌ను బాగా ఫంక్షన్ చేయించేందుకు కావలసిన పని పరిస్థితులు కల్పించమని కోరాము. వైఎస్ గారి మరణానికి సంబంధించిన పరిస్థితులు గురించి నేను మాట్లాడను. ఆ విషయాలు ఇప్పుడు మనకు అప్రస్తుతం.

కొంచం ముందుకు వెళితే కరువుతో ఆయన వెళ్లిపోయారు. ఆయన వెళ్లేటపుడు కరువు గురించి వివరిస్తున్నారు. ఎన్ని మండలాలు వున్నాయి, అందులో ఎన్ని కరువుతో వున్నాయో వాటిని నోట్ చేసుకోవడం

జరిగింది. అయితే వాటిని అనౌన్స్ చేయలేదు. కరువుతో అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్రాన్ని చూసేందుకు ఆయన వెళ్లారు. అయితే దురదృష్టవశాత్తు వాతావరణం అనుకూలంగా లేదు. అప్పుడు ప్రారంభమైంది వర్షం . అక్టోబరు ఫస్ట్ వీక్ వచ్చే వరకూ ఇబ్బందులే కదా. పొన్నాల లక్ష్మయ్య గారు చాలా సంతోషంగా వున్నారు. వరదలను చూసి కాదు. శ్రీశైలం ప్రాజక్టులోకి నీరు వచ్చింది. సాగర్‌లోకి నీరు వచ్చింది. ఫుల్‌ఫ్లెడ్జ్‌గా నీరు వచ్చింది. నీరు ఇవ్వాలి. పై భాగానికి నీరు ఇవ్వాలి. సాగర్ ద్వారా 5 జిల్లాలకు ఇవ్వాల్సిన నీరు ఇవ్వాలి. నేను ప్రశ్న అడిగితే మంత్రి గారు చాలా తెలివిగా సమాధానం చెప్పారు.

మ.12.40

చట్టప్రకారంగా, అష్యూర్డ్ వాటర్ కాదు సార్, పైరా రిజర్వాయరని ఆ మంత్రిగారు అన్నారు. కరెక్ట్. చట్టప్రకారంగా అవునో, కాదో నేను ఆ డిస్‌ప్యూట్‌లోకి పోను. ఈ రాష్ట్రంలో అనేక రకాల ఇబ్బందులు పడ్డాము. గతంలో అష్యూర్డ్ వాటర్ గురించి చర్చించాము. మిగులు జలాల గురించి 20 సంవత్సరాల నుండి విన్నాము. వాడుకునే హక్కు ఉందన్నాము. ఇప్పుడు వాడుకోవడం లేదు. మాకు హక్కు అవసరం లేదని అన్నారు. Then how are you going to give water to them? Whether it is Telugu Ganga Project or whatever it may be - ఈ ప్రాంతాలకు నీరు ఇచ్చే పరిస్థితి ఉండాలి. దురదృష్టవశాత్తు దాని గురించి సక్రమంగా ఆలోచన చేసే పరిస్థితిలో మనం లేము. ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా గొడవలు వస్తున్నాయి. The Government of India has recently constituted the Justice Sri Krishna Committee to examine the prevailing situation in Andhra Pradesh. మొన్న సాయంత్రం అడ్వర్‌టైజ్‌మెంట్ వేశారు. Cannot it be a House property? It is heard that Sri Vinod K. Duggal, Convener of this Committee will be visiting Hyderabad. ఈ రోజు రాష్ట్రంలో పరిస్థితి చూస్తే మనకు తెలుస్తుంది. అసలు ఏమి చేస్తాము? ఈ రాష్ట్రంలో జరిగే పరిస్థితిని అనేకసార్లు చర్చించాము. ఆ వివరాలకుపోయి నా సమయాన్ని వృధా చేయను. ఇక్కడా, అక్కడా, ఎవరు భారతదేశంలో ఎక్కడ ఉన్నా స్వేచ్ఛగా బ్రతకడానికి అవకాశం ఉండాలి. ఇక్కడ ఉంటే ఉండచ్చు, అక్కడ ఉంటే ఉండవచ్చు. ఎవరు ఎక్కడ ఉండాలో అక్కడ ఉండడానికి స్వేచ్ఛగా అవకాశం ఇవ్వాలి. దాని మీద రాజకీయాలు చేయాలని ఎవరు ప్రయత్నం చేసినా అంగీకరించము. బ్రతకడానికి అవకాశం ఉండాలి. ఒక లాంగ్ స్టాండింగ్ ఇష్యూ "Sri Krishna Committee విధి విధానాలలో 1956 నుండి 2010 వరకూ అనేక విషయాలు పరిశీలన చేస్తామని అన్నారు. I am not questioning the integrity of this Committee as it is consisting of renowned personalities. జుడీషియల్ ఇంటిగ్రిటి ఉన్న జడ్జ్‌అని విన్నాను. ఇతర అధికారుల గురించి విన్నాము. But, at the same time, I would like to know as to whether it is possible to examine and study the various issues pertaining to the State of Andhra Pradesh since 1956? 56 సంవత్సరాల అభివృద్ధికి సంబంధించి ఆలోచించే పెద్ద విషయం. So much wide ranging subject. పెట్టుకోనివ్వమనండి. అందుకే త్వరగా అభిప్రాయాన్ని ఇవ్వమని అనడం లేదు. I got my own opinion about this issue. My Party has endorsed in favour of creation of statehood to Telangana. But, it does not mean that it should be declared in a hasty manner as it is a wide ranging issue. అటూ, ఇటూ చేయమని చెప్పడం లేదు. అంత బాధ్యతాయుతమైన శ్రీకృష్ణ కమిటి విధి విధానాలను హౌజ్‌కి చెప్పకుండా ఉన్నారని కొంచెం మట్లాడుతున్నాను. ఇక్కడ చర్చ చేస్తున్నాము. 35 రోజులు చర్చ చేస్తాము. బయట చర్చ చేస్తున్నారు. దాని మీద రాజకీయాలు చేస్తున్నారు. రేపు ఏమి జరిగినా అందరూ అన్నదమ్ములవలె ఉండాలి. దానికి కావలసిన పరిస్థితులను ఆలోచన చేయాలి. 56 సంవత్సరాల విధి విధానాలు చర్చిస్తున్నామనేది న్యాయసమ్మతంగా లేదనిపిస్తోంది. విస్తృతస్థాయిలో అంశాన్ని తీసుకోవడం వల్ల న్యాయం కాదు. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగింది. అక్కడ అన్యాయం జరిగింది.

అన్ని జిల్లాల్లో వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయి. I am not disputing that there are backward areas in three regions of the State. 2004లో అధికార కాంగ్రెస్ పార్టీ, మేము, టిఆర్ఎస్., ఉన్నాము. సిపియం. వారి అభిప్రాయం వేరయినా ఆ రోజు ఎన్నికలలో పొల్గన్నప్పుడు వారి కండువాలు వీరు, వీరి కండువాలు వారు వేసుకున్నారు. మొన్న ఎన్నికలు వచ్చేసరికి, ఇందులో ఏకమయిపోతామని ప్రతిపక్షంలో ఉన్న ప్రధాన పార్టీ కూడా మేము కూడా తెలంగాణాకి అనుకూలమని చెప్పింది. చాలా పార్టీలు చెప్పాయి. I think that the CPI (M) and MIM Parties did not come out with their policies in regard to this issue. Major Political Parties have accepted it in the year 2004. The UPA Government has incorporated this issue as 11th point in Common Minimum Programme. They have assured that "We are for the formation of Telangana State at an appropriate time provided there is a consensus. It was also read out in the Presidential Address by Dr. A.P.J. Abdul Kalam. He had gone on record. మా పెద్దలు వెంకటరెడ్డిగారు ఆర్గ్యుమెంట్ చేశారు. నేను వారిని గౌరవిస్తాను. ఆ చర్చల్లోకి వెళ్లడం లేదు. టెక్నికల్‌గా మాట్లాడుకున్నప్పుడు వేరే మాట్లాడుకుంటాము. ఏదయినా వ్యవహారరీత్యా మాట్లాడుకుంటాము. I respect it. ఎన్నికల మ్యానిఫెస్టోలో మేము ఏదయితే అన్నామో, I think the Congress and the TDP have mentioned it in their respective Election Manifestos. TRS is already for it. ఇంకా మాట్లాడవలసినది ఉంది. మాట్లాడనివ్వండి. నాకు అభ్యంతరం లేదు. కానీ ఆ పేరు మీద 56 సంవత్సరాల నుండి స్టడీ చేస్తామని చెప్పడం, బహుశా చేయలేరేమో? It is not the question of development alone. నాకు తెలిసినంతవరకూ ఇక్కడున్న అభిప్రాయం, మాది మేము పరిపాలించుకుంటామని అంటున్నారు. వారికి ఏదో వస్తుందని అనుకుంటున్నారు. ఏదీ రాదు. నాకు తెలుసు. సపరేట్ తెలంగాణా వస్తే ఇక్కడ రెవెల్యూషన్ వస్తుందని కానీ, లేకుంటే సపరేట్ సమైక్య ఆంధ్ర వస్తే ఏదో పగలదీస్తారని నేను అనుకోవడం లేదు. We saw the bigger states as well as the smaller states. Jarkand State is there. అభివృద్ధి అవుతోంది. మొదటి నుండి అభివృద్ధి అయింది, తరువాత అయింది. ఆ వివరాలు అవసరం లేదు. With due respect to that Committee, వారిని స్టడీ చేయనివ్వండి. టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్స్‌లో స్పష్టత కావాలి.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : 'పగలదీయడం 'అనే పదం వాడకూడదు అధ్యక్షా.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : నేను జనరల్‌గా అన్నాను. అది అన్‌పార్లమెంటరీ కాదు. అయినా కూడా ఆ పదాన్ని నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. నాకు నా రెస్పాన్సిబిలిటి తెలుసు. ఇది గవర్నర్‌గారి స్పీచ్, చాలా విషయాలు మాట్లాడడానికి అవకాశం ఉంది. ఉదయం కూడా ఒక సబ్జక్ట్ వస్తే గవర్నర్‌గారి స్పీచ్ గురించి మాట్లాడేటప్పుడు మాట్లాడమన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల ముందు వాగ్దానాలు చేయడం జరిగింది. Your Government is continuing. దురదృష్టవశాత్తు రాజశేఖరరెడ్డిగారు చనిపోయారు. రోశయ్యగారు బాధ్యతలు తీసుకోవలసి వచ్చింది. As assured by them in their Election Manifesto, it is their responsibility to implement nine hours free power supply to the farmers. But, you are going back from your promise. Even for seven hours power supply, the farmers in the rural areas are suffering.

మ. 12.50

ఏడు గంటల కరెంట్‌కు కూడా గ్రామీణ ప్రాంతాలలో చాలా ఇబ్బంది పడుతున్నారు. మీరు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లండి, అక్కడి పరిస్థితి తెలుస్తుంది. పట్టణ ప్రాంతాలలో it is alright. గ్రామీణ ప్రాంతాలలో 16 గంటల కరెంట్ ఇస్తామని అన్నారు. చంద్రబాబు గారు అన్నారు, మీరూ అంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో

చాలా ఇబ్బంది పడుతున్నారు. It is a failure on the part of the Government. నేను ఈ అభినందన తీర్మానానికి సంబంధించి అభినందించలేకపోతున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ముప్పై కిలలో బియ్యం ఇస్తామని అన్నారు. ఎక్కడ ఇస్తున్నారు, ఇవ్వలేకపోయారు. On the other hand, what is happening? ఈ రేషన్ కార్డుల విషయంలో, నలభై లక్షల కార్డులు తీసివేశారు. అర్హత లేని వాళ్లకి కార్డులు ఇవ్వకూడదు. ఇంత మంది పేద వాళ్లు ఎట్లా ఉంటారు? If you are sincere, how more than 2 crore cards will be there? మీరు సిన్సియర్ కాదు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వాలి. ఈ రేషన్ కార్డుల గురించి పేద వాళ్లు పొన్నాల లక్ష్మయ్య గారిని అడుగుతున్నారు, నన్ను కూడా అడుగుతున్నారు. ఈ కార్డులు ఎక్కడికి వెళ్లాయి? డీలర్స్ దగ్గర ఉన్నాయా? ఎవరెవరు కలిసి ఇవన్నీ చేస్తున్నారు? సామాన్య ప్రజలకు, పేద వాడికి చెందవలసినటువంటి వేల కోట్ల రూపాయల డబ్బు మధ్యదళారులు ఖాజేస్తుంటే మనం చూస్తూ కూర్చుంటున్నాము. 'లక్డవాలా' రిపోర్ట్ జోలికి నేను వెళ్లడం లేదు. దాని జోలికి వెళ్తే చాలా చెప్పవలసి ఉంటుంది. రేషన్ కార్డులు సరిచేయడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. జలయజ్ఞం గురించి మీ ద్వారా ప్రభుత్వానికి ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. మా సార్, పొన్నాల లక్ష్మయ్య గారు ఇక్కడే ఉన్నారు. ఆయన ప్రాజెక్టులు కడతామని చెబితే మేము కట్టమన్నాము. ప్రాజెక్టులకు మేము అనుకూలం సార్. జలయజ్ఞంలో దుర్వినియోగం జరగకూడదు. ప్రాపర్‌గా, ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు కట్టాలి. మేము కట్టిన చోటే కడతాము, పెట్టిన చోటే పెడతాము అంటే కుదరదు. అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలి.

సార్, కరప్షన్ గురించి ఒక మాట చెప్పాలి. " ఇందుగలడందు లేడని సందేహము వలదు'' .......... అన్నట్లు ఉంది. Assembly precincts కూడా సరిగ్గా లేవు. మన గోపాలకృష్ణను పట్టుకుంటే ఏమయ్యింది? what is happening? It is an insult to the Legislature. మన ఆవరణలో కూడా అవినీతి జరుగుతుంది. 15 కోట్ల రూపాయల ఆస్తులు ...........

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, వారిని గురించి ఏ విషయంలో కూడా కాంట్రాడిక్టరీగా మాట్లాడదలచుకోలేదు. మొట్టమొదటి సారి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు, కరప్షన్ విషయంలో ఈ రకంగా పనిచేయడానికి వీలు లేదని మంత్రులకు ఆదేశాలిచ్చారు, సర్క్యులర్ ఇచ్చారు. మీ బంధువులు గాని, ఎవరైనా సరే, పద్ధతిగా ఉండాలి అని ప్రధానమంత్రి గారు నోట్ ఇచ్చారు. మన దేశం ఆదర్శవంతమైన దేశం కావాలని వారు కోరితే, ఏ పార్టీ కూడా దాని మీద రిజల్యూషన్ పాస్ చెయ్యలేదు. ఏ పార్టీ కూడా చర్య తీసుకోలేదు. ప్రధాన మంత్రి గారు చెప్పిన మాటను లెక్కచేయలేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, వెంకట్రావు గారి ఉదాహరణకు అభినందనలు. It is true that the Hon'ble Prime Minister has gone on record. There is a Prime Minister. నేను క్రెడిట్‌గా ఫీల్ అవుతున్నాను. There is a Prime Minister who takes his lunch in a small box in the Parliament House. నేను చాలా గర్వ పడుతున్నాను. He is a principled man. అటువంటి మనిషి ఆయన. ఆయనేదో నిర్మిస్తున్నాడు. కింద సిస్టమ్‌లో కొంతమంది పందికొక్కుల్లాగా తినడానికి ప్రయత్నం చేయవచ్చు. ఆయన గురించి వెంకట్రావు గారు నాకు చెప్పవలసిన పని లేదు. I do accept it . అది మనందరికీ వర్తించాలని కోరుతున్నాను. అదేం తప్పు కాదు, మనం కూడా ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము. ఇక్కడ ఇది ఒక ఉదాహరణ మాత్రమే. బయట రోజూ ఏ.సి.బి వారు రెయిడ్స్ చేస్తున్నారు. ఎందులో ఉన్నాము మనం? *"గొంగళ్లో తింటూ వెంట్రుకలు వచ్చాయనట్లు ఉంది ".*

సార్, లిక్కర్ గురించి ప్రస్తావిస్తాను. దానికి సంబంధించి, ఆదాయం వారు పెంచారా, మీరు పెంచారా అనే డిస్కషన్‌లోకి వెళ్లడం లేదు. అమలాపురంలో జరిగిన సంఘటనలో 18 మంది చనిపోయారు. దీనిని సీరియస్‌గా ఆలోచించాలి. రెక్టిఫైడ్ స్పిరిట్. నిన్న హైదరాబాదులో సినిమా వాళ్లు అటూ, ఇటూ తీసికెళ్తూ పట్టుబడ్డారు. దానికి కూడా ఇది కావాలంట. నాకు తెలియదు. సార్, అనేక రకాలైన గూడ్స్ అమ్ముతున్నారు. ఎక్సైజ్‌కి సంబంధించి ఎంత లాభం వస్తుంది, ఎంత నష్టం వస్తుందో చెప్పలేము. ప్రజల ఆరోగ్యం కంప్లీట్‌గా నాశనం అవుతుంది. గవర్నమెంట్ సారా ఉంటే ఏదో తీసేద్దామని అనుకున్నారు. ఎన్.టి. రామారావు గారు ఏదో అనుకున్నారు, తరువాత వచ్చిన వారు ఏదో అనుకున్నారు. అందరూ వెనక్కి పోతున్నారు. కాని ఆచరణలో మాత్రం ఏమీ లేదు.

శ్రీ బొత్స సత్యనారాయణ : గవర్నమెంట్ సారా మళ్లీ పెట్టమంటారా?

SRI PUVVADA NAGESHWARA RAO : If you are serious in your proposal, let us discuss it. నేను పెట్టమంటే ఆయన పెడతారా అధ్యక్షా? కల్తీ సారా తాగి వేలాది మంది చనిపోతున్నారు. ప్రజలు ఆరోగ్యానికి దూరమవుతున్నారు. హైదరాబాదులో హౌస్ ఒకటి కొలాప్స్ అయ్యింది. హార్ట్ అఫ్ ది సిటీలో నాలుగంతస్తుల భవనం ఒకటి కూలిపోయింది. హిమాయత్‌నగర్‌లో ఈ సంఘటన జరిగింది. రెండంతస్తుల మీద ఇంకొక రెండతస్తులు కట్టడానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు? వాటీజ్‌ది పాలసీ యు ఆర్ అడాప్టింగ్? హైదరాబాద్ సిటీలో పట్టపగలే ఈ విధంగా జరుగుతుంటే చూస్తు ఊరుకుంటున్నారు.

సార్, ఇప్పుడు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడాలి. దీంట్లో లోపం లేదు. సోషల్ వెల్ఫేర్ స్కీమ్స్‌కి అడ్డంకి లేదు నాగేశ్వర రావు గారూ, ఇచ్చేస్తామని రోశయ్య గారు అంటున్నారు. ఈజ్ ఇట్ ట్రూ సార్? మిడ్ డే మీల్స్‌కి డబ్బు ఉందా? ఎన్నో గొడవలు బయట జరుగుతున్నాయి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారా?

MR. DEPUTY CHAIRMAN: Mr. Nageshwara Rao garu please complete.

SRI PUVVADA NAGESHWARA RAO: Sir, I have got a policy. మైనింగ్ పాలసీ గురించి గవర్నమెంట్‌కి పట్టడంలేదు. డబ్బు ఎక్కడ ఉందని అంటున్నారు. ఓబుళాపురం మైనింగ్‌కి సంబంధించి మీరు ఏమి చేశారు? ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందా అని అడుగుతున్నాను. బయ్యారం అడవుల నుండి అరవై శాతం ఇనుము ఉన్న రాయిని తీసుకొచ్చి చూపించాను. పర్మిషన్ ఇస్తే మళ్లీ చూపిస్తాను.

మ.1.00

ఆ రాయిని మీకు చూపించాను. ఛైర్మన్‌గారికి కూడా చూపించాను. ఇటువంటి ఖనిజ సంపద ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో ఉంటే, వాటినుంచి ప్రభుత్వానికి రావలసిన వందల, వేల కోట్ల రూపాయల ఆదాయం రావడంలేదు. గాలి జనార్థనరెడ్డో, ఇంకొక జనార్థనరెడ్డో, ఇంకో ఏట్లో వాడో వెయ్యి కోట్ల రూపాయలు పోగు చేసుకుంటాడు. అలాంటివాడైతే పది సీట్లు కొనిపెట్టగలుగుతాడు.

(అంతరాయం)

పుల్లయ్య, ఎల్లయ్య కావచ్చు, ఎవరైనా కావచ్చు, నాగేశ్వరరావు కావచ్చు. ఎవరనేది పాయింటే కాదు. ఆ విధంగా విపరీతంగా సంపాదించిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు పెట్టినందువలన now it is a challenge for the democracy. వందల కోట్ల రూపాయలు ఎన్నికల్లో ఖర్చు పెడుతున్నారు. పార్లమెంటు సీటుకు ఇన్ని కోట్లు, అసెంబ్లీ సీటుకు ఇన్ని కోట్లు అని ఖర్చు పెట్టే పరిస్థితి ఉంది. ఈ డబ్బు అంతా ఎక్కడినుంచి వస్తుందో మీరు బాగా పరిశీలించండి. ప్రభుత్వానికి పన్నులద్వారా వందల, వేల కోట్ల రూపాయల ఆదాయం రావడానికి అవకాశం ఉంది. ఆ విధంగా పన్నులద్వారా వచ్చిన నిధులతో అందరికీ తిండి పెట్టవచ్చు, పని కల్పించవచ్చు, మేలైన పరిపాలన ఇవ్వవచ్చు. ప్రభుత్వాన్ని అభినందించడానికి ఎందుకో I can't give you full blessings. Please, excuse me. మిత్రులందరికీ, మంత్రివర్గ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మా మిత్రులు పొంగులేటి సుధాకరరెడ్డి బాగా కష్టపడ్డాడు. ఇంకా కష్టపడాలి. అభినందనలు తెలియజేయాల్సిన అవసరం లేదు. Still you have to work and my blessings are there. Thank you.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మా సమయాన్ని మాకు ఉంచండి.

(సభలో నవ్వులు)

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : పది నిమిషాలు ఆయన ఎక్కువ మాట్లాడారు. కాబట్టి మీకు పది నిమిషాలు కట్ చేస్తున్నాను. మీరు పది నిమిషాలలో పూర్తి చేయండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మరీ పది నిమిషాలలో ముగించమంటే ఎలా?

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : ఛైర్మన్‌గారు మీకు పది నిమిషాలు కేటాయించారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన చర్చ సందర్భంగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొదటి అంశమేమంటే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని అధికార పార్టీ తరపున మిత్రులు సుధాకరరెడ్డిగారు ప్రారంభిస్తూ గవర్నర్‌గారు ఈ ఉపన్యాసం ఇవ్వడానికి దయతో అంగీకరించారని చెప్పారు. అందుకు ప్రగాఢమైన కృతజ్ఞతలు అని కూడా తెలిపారు.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, నేను అన్నది అలా కాదు. ప్రతిపక్షాలు దయతో, సహృదయంతో సహకరించాలని కోరుతున్నానని చెప్పాను. దానికి రంగు పులమాల్సిన అవసరం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మాకిచ్చిన నోట్‌లో ఉంది. అది నోట్‌లోనే ఉంది. అయితే నాకు ఉన్న అభిప్రాయం ఏమంటే........

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ : ఆయన ఫీలింగ్ చెప్పారు. మీ ఫీలింగ్ చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : గవర్నర్ ప్రసంగం సంప్రదాయంగా వస్తుంది. అందుకు ఏమీ అభ్యంతరం లేదు. బ్రిటీష్ పరిపాలన నుంచి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లుగా ఆ పదజాలంలో ఉంది. దానిని పరిశీలించాల్సిన అవసరముందని నేను అభిప్రాయపడుతున్నాను.

(అంతరాయం)

అదే విధంగా గవర్నర్‌గారి ప్రసంగంలో అనేక విషయాలు చెప్పారు. అందులోని సారాంశమేమంటే ఆర్థిక మాంద్యం, వనరుల కొరత వలన అనేక రకాలుగా ప్రభుత్వానికి ఇబ్బందులున్నాయని చెప్పారు. వీటివరకు చాలా కరెక్ట్‌గా చెప్పారు. కానీ ప్రజలకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను గురించి తగిన విధంగా చెప్పలేదు. కొన్నింటిని కావాలని వదలివేశారు. దీనికి సంబంధించి నేను పది అంశాలు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సవరణలు ప్రతిపాదిస్తూ ఒక లేఖ కూడా ఇచ్చాను. దానిని కూడా పరిశీలించి సవరణలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. గత సంవత్సర బడ్జెట్ లక్ష్యం లక్షా మూడు వేల కోట్ల రూపాయలు. అది ఎన్నికల సందర్భంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఆ సందర్భంగానే మేం చెప్పాం. దానిలో చాలా అవాస్తవాలు ఉన్నాయి. నిధులను సమీకరించుకోవడం సాధ్యం కాని పని. ఈ బడ్జెట్ అమలుజరగడం అసాధ్యమైన విషయమని చెప్పాం. ఆరోజు మేం చెప్పిన అభిప్రాయాలే వాస్తవమయ్యే విధంగా ఈ ప్రసంగం కొనసాగింది.

అదే విధంగా గవర్నర్‌గారి ప్రసంగంలో ఇంకొక ముఖ్యమైన విషయం ప్రస్తావించలేదు. పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు ఆ విషయం ప్రస్తావించారు. ప్రత్యేక తెలంగాణ, సమైక్యాంధ్రప్రదేశ్ ఉద్యమాలు దాదాపు మూడు, నాలుగు మాసాల నుంచి రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. విద్యార్థులపై లాఠీ ఛార్జీలు జరిగాయి, బాష్పవాయు గోళాలు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారు. ఇది చాలా తీవ్రమైన అంశం. ఇంతటి తీవ్రమైన అంశాన్ని గవర్నర్ ప్రసంగంలో నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. సాధారణంగా రాజకీయ పార్టీలవారు వారి వారి అభిప్రాయాలు చెప్పారు. మా అభిప్రాయాన్ని మేం మొదటినుంచి చాలా స్పష్టంగా చెబుతున్నాం. ఆ అభిప్రాయానికే మేం కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో జరుగుతున్న తీవ్రమైన అంశానికి గవర్నర్‌గారి ప్రసంగంలో లేకపోవడం అంటే ఈ విషయాన్ని నిర్లక్ష్యంగా చూడడం తప్ప మరొకటి కాదనే అభిప్రాయం కలుగుతుంది. కావున దానిని సవరించాల్సిన అవసరముందని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా పెరుగుతున్న ధరల ప్రస్తావన నామమాత్రంగా చేశారు కానీ పెరుగుతున్న ధరలను నియంత్రించడంకోసం, ధరలను తగ్గించడంకోసం తీసుకొంటున్న చర్యలను చాలా స్పష్టంగా చెప్పవలసిన అవసరముంది. కానీ, ఆ విధమైన చర్యల గురించి ప్రస్తావనే లేదు. ధరల పెరుగుదల దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కూడా ఉంది. ధరల నియంత్రణ విషయంలో ఈ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా ఉంది. గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ఆ విధమైన పరిస్థితే ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రేషన్ సమస్య. ఎన్నికలకు ముందు తెల్లకార్డుదారులకు ముప్పై కిలోల బియ్యం ఇస్తామన్నారు. ఇపుడు కేవలం పదహారు కేజీలు మాత్రమే ఇస్తున్నారు. 150 రూపాయలకు పేదవారికి సరిపోయే ఆహార పదార్థాల్ని అందిస్తామని ఎన్నికల ముందు చెప్పారు. కానీ ఆ హామీ ఇప్పటికి కూడా అమలు జరగలేదు. కందిపప్పు కిలో ఇస్తామన్నారు కానీ ప్రస్తుతం అర కిలోకు తగ్గించారు. చక్కెర కోటా కూడా కిలో నుంచి అర కిలోకు వచ్చింది. పట్టణాల్లో కిరోసిన్ కోటా తగ్గించారు. బియ్యం మినహా మిగిలిన నిత్యావసర వస్తువులను రేషన్ డీలర్ల ద్వారా అందించడంలేదు.

దానికి తోడు ఇప్పుడు తెల్ల రేషన్ కార్డులు తీసివేసే పనులు చేపట్టారు. అర్హులనుంచి తెల్ల రేషన్ కార్డులను తీసివేస్తున్నారు. కార్డులు పొందని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వండి. పేదవారికి ఆహార భద్రత కల్పించండి. ప్రభుత్వం అంగీకరించిన విధంగా రేషన్ షాపుల ద్వారా సరకులను అందించే ప్రయత్నం చేయడంతోబాటు ధరల నియంత్రించి పేదలకు కొంతైనా ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

జలయజ్ఞం విషయంలో ఎపుడు కూడా ప్రాధాన్యతా క్రమం లేదు. ఈ విషయంలో ఏమి చెప్పారంటే, రెండు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించే అవకాశం ఉందని చెప్పారు. అవకాశం ఉన్నందుకే సంతోషపడాలని అన్నట్లుగా చెప్పారు. 41 వేల కోట్ల రూపాయలు ఈ పథకం కింద ఇప్పటివరకు ఖర్చు పెట్టి ఎన్ని లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారో లెక్కలు ఇచ్చినప్పటికీ అవి స్పష్టమైన లెక్కలు కావు. గత సమావేశాల సందర్భంగా మేం మా అభిప్రాయం చెప్పాం. మీరు చేసిన వ్యయం వలన ఎన్ని లక్షల ఎకరాలకు నీరు అందించారో, ఏమి ఫలితాలు వచ్చాయో సమీక్షించమని మేం కోరాం. చేసిన ఖర్చు ఫలితం వచ్చే విధంగా ఉండాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పాం. ఇప్పటి ముఖ్యమంత్రిగారు గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మేం చెప్పిన విషయాలపై స్పందిస్తూ, వాస్తవమే, ఈ విషయం మే పరిశీలించాల్సిన అవసరముందని చెప్పారు.

మ.1.10

కాని, అటువంటి పరిశీలన గురించి గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావనే చేయలేదు. అదే విధంగా, ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు కడతామని చెప్పలేదు. గవర్నరు గారి ప్రసంగంలో చెప్పిన విషయం ఏమిటంటే, నిధుల లేమి చాలా తీవ్రంగా ఉంది కాబట్టి కొంత కోత పెట్టే అవకాశాలున్నాయని చెప్పారు. కోత పెట్టడానికి విధి లేని పరిస్థితులు ప్రభుత్వానికి వచ్చాయని గవర్నరు గారి ప్రసంగంలో ఉంది. అసలు దేనికి కోత పెడుతున్నారు. ఏ ప్రాజెక్టుకు నిధులు ఇస్తారు. ఏ ప్రాజెక్టును పూర్తి చేస్తారనే విషయాన్ని చెప్పాల్సిన అవసరముంది. ముఖ్యంగా, తెలంగాణ ప్రాంతంలో ఎన్నికలకు ముందు శంఖుస్థాపనలు చేసినటువంటి ప్రాణహిత–చేవెళ్ల, దుమ్ముగూడెం, కంతానపల్లి మొదలగు ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు రూ.48000కోట్ల రూపాయల అంచనాతో రూపొందించారు. ఈ ప్రాజెక్టులు ఎప్పటి లోపు పూర్తవుతాయి? ఎప్పుడు తెలంగాణ ప్రజలకు నీళ్లు ఇస్తారు? చాలా ఆందోళనకరంగా ఉన్నటువంటి పరిస్థితి. ఇప్పటికైనా జలయజ్ఞాన్ని ప్రాధాన్యతా క్రమంలో ప్రారంభం చేసి, పూర్తి చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా, జలయజ్ఞాన్ని ఆధారంగా చేసుకొని చిన్న నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేయడమనేది మంచిది కాదు కాబట్టి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి తగిన విధంగా వ్యవహరించాలని కోరుతున్నాను. అదే విధంగా, కృష్ణా బేసిన్, ప్రపంచ బ్యాంకు రుణాలు , ప్రయివేటు పెట్టుబడులు...

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ డా. పి.వి. రంగారావు గారిని ఉద్దేశించి, హౌస్‌లో జరిగే చర్చ మీద టెలికాస్ట్ అవుతుంది. ప్రతి అంశం టీవీలో వస్తుంది కాబట్టి అటెన్షన్‌గా ఉండాలి అని అన్నారు. )

మెట్రోరైలు, ఏయిర్‌పోర్ట్, సీపోర్ట్, విద్యుత్తు ప్రాజెక్టులు, మన్నవరం విద్యుత్తు పరికరాల ప్రాజెక్టు ఇంకా చాలా విషయాల గురించి గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. కాని వీటన్నింటికి, ప్రయివేటు పెట్టుబడులతోబాటు కేంద్రప్రభుత్వం సహకారం కావలసిందే. ఇదంతా ఆశాజనకమైన ఊహాగానాలతో కూడిన పరిస్థితిగా

కనబడుతున్నది. ఇవన్నీ ఆచరణసాధ్యం కావాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గతంలో, కీర్తిశేషులు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పైపులైన్ ద్వారా గ్యాస్‌ను రూ.180లకే అందచేస్తామని చెప్పారు. కాని నిన్న మంత్రిగారి సమాధానంలో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సిలెండర్‌కు రూ.280లు అని చెప్పారు. ఆ విషయం మీద గౌరవసభ్యులు శ్రీ జ్ఞానేశ్వర్ గారు చాలా సీరియస్‌గా స్పందించడం జరిగింది. గత ముఖ్యమంత్రి గారు పైప్‌లైన్ ద్వారా ఇచ్చే గ్యాస్ సిలెండర్ రూ.180లు అంటే ఇప్పుడు రూ.280లు అంటున్నారు. ఈ తేడా ఎందుకు వచ్చిందనే విషయాన్ని రిలయన్స్ కంపెనీ వాళ్లతో మాట్లాడి సరిచేయాలని కోరుతున్నాను. గత ముఖ్యమంత్రి గారు చేసిన వాగ్దానం ప్రకారమే గ్యాస్ సరఫరా చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ విషయం గురించి కూడా గవర్నరు గారి ప్రసంగంలో లేదు.

సంక్షేమ పథకాల విషయానికి వస్తే – ఈ పథకాలకు నిధులను తెలివిగా కేటాయిస్తున్నారు కాని, ఖర్చు పెట్టడం లేదు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రూ.1049 కోట్లు విడుదల చేస్తే పైసా ఖర్చు పెట్టలేదు. ఎందుకంటే, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలలో చైతన్యం కొద్దిగా పెరిగింది కాబట్టి ఆ చైతన్యం మేరకు కాగితాలలో రాస్తున్నారు కాని ఖర్చుపెట్టడం లేదు. ఇది చాలా అన్యాయం. కేటాయించినటువంటి డబ్బులన్నింటిని కూడా ఒక పద్ధతి ప్రకారం ఖర్చు పెట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే విధంగా వరదలు, కరవుల విషయానికి వస్తే, వరదలు రావడమనేది మన యంత్రాంగం లోపం వల్ల జరిగిందేనని పత్రికలలో కథనాలు వచ్చాయి. గవర్నరు గారి ప్రసంగంలో దీని గురంచి ప్రస్తావనే లేదు. ఇప్పటికైనా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడైనా ఆ ప్రస్తావనను తీసుకురావాలని కోరుతున్నాను.

వ్యవసాయ రంగం విషయానికి వస్తే, డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారున్నప్పుడు మాది రైతాంగ ప్రభుత్వమని ఎప్పుడూ చెప్పేవారు. కాని గవర్నరు గారి ప్రసంగంలో రైతు ప్రభుత్వమనే మాట ఎక్కడా లేదు. అంటే ప్రభుత్వ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా? ఎందుకు రైతాంగం విషయం ప్రస్తావించలేదని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా, ఉచిత విద్యుత్తు విషయానికి వస్తే, ఎన్నికల సమయంలో రోజుకి 9 గంటల చొప్పున ఉచిత విద్యుత్తు ఇస్తామన్నారు కాని, వాస్తవానికి 7 గంటలే ఇస్తున్నారు. ఆ 7 గంటలలో కూడా రాత్రి పూట 4 గంటలు, పగటి పూట 3 గంటల చొప్పున ఇచ్చేవారు. కాని ఇప్పుడు రాత్రి పూట 3 గంటలు, పగటి పూట 2 గంటల చొప్పున రోజుకు 5 గంటలే ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. మరో నెల రోజులు అయితే రైతులు మొత్తం రోడ్ల మీదకు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మంచినీటి విషయానికి వస్తే, ఇప్పటికి మంచినీటి సమస్య గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. ఉదాహరణకు నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్‌తో బాధ పడుతున్నటువంటి గ్రామాలు ఇప్పటికీ ఉన్నాయంటే చాలా సిగ్గు పడాల్సిన విషయం. ఫ్లోరిన్ నీళ్లు త్రాగి నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు, చేతులు వంకరలతో , రకరకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి నేటికీ ఉంది. రూ.200 కోట్లు నల్గొండ జిల్లాకు ఇస్తే ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమవుతుందని ముఖ్యమంత్రి గారి సమక్షంలో జరిగిన రెవ్యూ మీటింగులో చెప్పినా అది అమలయ్యే పరిస్థితి కనపడడం లేదు. గవర్నరు గారి ప్రసంగంలో ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన విషయమై ప్రస్తావన లేకపోవడానికి కారణం ఏమిటని మీ ద్వారా అడుగుతున్నాను. గ్రామ పంచాయతీలలో, పట్టణాలలో మంచినీటి వ్యాపారానికి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మంచినీటిని ప్రైయివేటు పరం చేస్తున్నారు. హైదరాబాదు నగరంలో, పట్టణ ప్రాంతాలలో మంచినీటి కోసం యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఇచ్చే నీటికి మీటర్లు పెడుతున్నారు. ఇదంతా ప్రయివేటు పరం చేయడానికి చేసే ప్రయత్నాలు కాబట్టి అటువంటి చర్యలను ఉపసంహరించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆరోగ్యశ్రీ విషయానికి వస్తే, కార్పోరేట్ ఆసుపత్రులలో ప్రభుత్వం నుండి బిల్లులకు పేమెంట్లు సకాలంలో రానందున కొత్త రోగులను చేర్చుకోవడానికి నిరాకరిస్తున్నారు. బిల్లులకు పేమెంట్లు సకాలంలో చెల్లిస్తే కార్పోరేట్ ఆసుపత్రుల వాళ్లు రోగులను చేర్చుకుంటారు కాబట్టి, ఆ విషయాన్ని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. విద్యార్థుల ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ విషయానికి వస్తే, 50 శాతం కూడా అమలు జరగడం లేదు. ఇకపోతే నిరుద్యోగ సమస్యకు ఒక చిట్కా చెప్పారు. ఏ ప్రాంతం వారైనా, ఏ సమయంలో అయినా ఆన్‌లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని చెప్పారు. నిరుద్యోగ సమస్యకు ఇదే పరిష్కారమా? ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామనేది చెప్పాలి తప్ప దరఖాస్తు చేసుకోవడమే నిరుద్యోగ సమస్యకు పరిష్కారమనే విధంగా గవర్నరు గారి ప్రసంగం ఉంది. సెజ్‌ల విషయానికి వస్తే – 73 సెజ్‌ల ఏర్పాటుకు గెజెట్‌లో నోటిఫికేషన్ ఇస్తే, 40 సెజ్‌లు నిర్వహణలోకి వచ్చాయని గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. ఇవన్నీ కాకి లెక్కలు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టామో, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చామనే విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. సెజ్‌ల ఏర్పాటువలన కలిగే ప్రయోజనాలు నిరుద్యోగులకు అందాలని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా వృత్తి దారులకు డబ్బు కేటాయించలేదు. గత సంవత్సరం బడ్జెట్‌లో చేనేత రంగానికి సంబంధించిన రుణాల మాఫీకి రూ.312 కోట్లు కేటాయిస్తే ఒక్క పైసా కూడా విడుదల చేయని పరిస్థితి మన రాష్ట్రంలో నెలకొని ఉన్నది. మరల ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా అంతే మొత్తాన్ని పెట్టారు. అదే విధంగా, గీత కార్మికుల ఫెడరేషన్, రజకుల ఫెడరేషన్, నాయీ బ్రాహ్మణుల ఫెడరేషన్లకు, మత్స్య కార్మికుల ఫెడరేషన్‌కు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. వీటన్నింటికి బడ్జెట్‌ను కేటాయించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. గనుల విషయానికి వస్తే, భూగర్భశాఖ ఇంతకు ముందు టన్నుకు వంద రూపాయల సెస్ వసూలు చేస్తుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని టన్నుకు రెండు వందల రూపాయలకు పెంచితే, దాని మీద గనుల యజమానులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఇప్పటివరకూ ప్రభుత్వం దీని మీద ఎటువంటి చర్య తీసుకోలేదు. పరిస్థితి ఇలా ఉంటే, నిధులు సమీకరించుకుంటామంటే సాధ్యమయ్యే పని కాదు. అలాగే, మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. శాంతిభద్రతలు, అభివృద్ధి మొదలైన అంశాల గురించి పెద్దలు నాగేశ్వరరావు గారు చెప్పిన దానితో ఏకీభవిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

మ.1.20

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసేటువంటి సందర్భంలో మాకు కేటాయించిన సమయం తక్కువే కాబట్టి అన్ని అంశాలకు వెళ్లకుండా ఒకటి రెండు రంగాలకు సంబంధించిన విషయాలను మాత్రమే నేను మాట్లాడాలనుకొంటున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో మొట్టమొదట ఆత్మవిమర్శ లేదనేది మాకనిపిస్తోంది. జిరాక్స్ కాపీ మాదిరిగా గత సంవత్సరంలో ఉన్నటువంటి దాన్నే యాజ్ ఇట్ ఈజ్‌గా, కొద్దిగా మార్చి చెప్పారే తప్ప వేరే రకంగా లేదు. గతం సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని పథకాలను అనుకున్నాము, ఇవి సక్సెస్ అయ్యాము, కొన్ని ఫెయిల్ అయ్యాము వాటినుండి గుణపాఠాలను తీసుకొని మరల ఈ రకంగా కొత్త ప్రతిపాదనలు తీసుకొని, వాటి గురించిన సంస్కరణలు చేసే దిశగా వెడదామనే మాట మాకు ఎక్కడా కనబడలేదు. మాకు తెలిసినంతవరకు మధ్యలో కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవమే గానీ దాదాపు అన్ని శాఖలలోనూ కేటాయింపులలో చాలా కోత పెట్టి చివరికి ఇప్పుడు కూడా పాత బాకీలు ఉండేవిధంగా ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. అదృష్టవశాత్తు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం ముందే బడ్జెట్ రావడం వల్ల మాకు కొంత చూసుకోవడానికి వీలైంది. బడ్జెట్‌ను గనక పరిశీలనగా చూస్తే, అందులో ఎక్కువ భాగం గతంలో చేసిన అప్పులను తీర్చడానికే సరిపోతున్నది. ఈ సంవత్సరం మరల

డిసెంబరు నుండి అన్నింటికీ కోతలు పెట్టే పరిస్థితి వస్తున్నది. దీనికి ప్రధానమైనటువంటి కారణం మనకు ఎంత ఆదాయం వస్తోంది, అది ఎందుకు తగ్గిపోతున్నది అనేటువంటి విషయంలో స్పష్టమైనటువంటి అవగాహన లేకపోవడం.

ధరల పెరుగుదలపై ఈనాడు అందరూ ప్రధానంగా చర్చిస్తున్నారు. పార్లమెంట్‌లో కూడ ప్రత్యేకమైన చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం సరైన చర్యలు గనక తీసుకుంటే ధరల పెరుగుదలను ఆపకపోయినా కనీసం ఉన్నవాటిని పెరగకుండా చూడడం పెద్ద కష్టమైన పనేమీ కాదు. ముందుగానే బఫర్ స్టాక్స్‌ను పెట్టుకొని అవసరమైనప్పుడు ఆయా స్టాక్స్‌ను విడుదల చేసుకుంటూ, అవసరమైతే ఎగుమతులను ఆపివేసుకొనేటువంటి చర్యలు కూడా తీసుకోవచ్చు. గతంలో ఎన్.టి. రామారావుగారి సమయంలో మన రాష్ట్రం నుండి బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చెయ్యకుండా చేయడం వల్ల ఆరు, ఏడు సంవత్సరాలపాటు దాదాపు ఒకే రేటు ప్రకారం ధరలు నిలబడిన విషయాలను గుర్తుచేసుకోవాలి. ఇప్పుడు కూడా అది అంత కష్టమైన విషయం కాదు అని నేను అభిప్రాయపడుతున్నాను. జలయజ్ఞం విషయానికి సంబంధించినంతవరకూ మా మిత్రులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. అడిగినవాటికీ, అడగనివాటికీ అన్నింటికీ ప్రాజెక్టులను ప్రారంభించారు. అన్నింటికీ కొద్దికొద్దిగా నిధులను కేటాయించారు. ఇప్పుడు ఎలా వీటిని పూర్తిచెయ్యాలనే అసలు సమస్య వచ్చింది. ప్రాధాన్యతల దృష్ట్యా కేటాయించినవాటిని పూర్తి చేద్దామని ఇప్పుడు అంటున్నారు, ఈ పని క్రిందటి సంవత్సరమే చేస్తే మనకీ సమస్య వచ్చేదే కాదు. ఇప్పటికైనా చాలా మంచి ఆలోచన వచ్చింది. ప్రభుత్వం ప్రాధాన్యతలను నిర్ణయించి ప్రకటించడం వల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుంది. అధ్యక్షా, అసలు ప్రాజెక్టు ముందు కట్టాలా? కాలువలు ముందు త్రవ్వాలా? ఎవరైనా ప్రాజెక్టు కట్టి 75% అయిన తరువాత కాలువలు మొదలు పెడతారు. కానీ, మన రాష్ట్రంలో కాలువలు మొదలవుతున్నాయి, ప్రాజెక్టుల పని అసలు ప్రారంభమేకావడం లేదు. ఇది రివర్సులో జరుగుతున్న విషయం .

ఇందిరమ్మ ఇళ్ల విషయానికి వస్తే –పేదవాళ్లకు కట్టించి ఇచ్చే ఇళ్లు కాబట్టి వాళ్ల వాటా కోసం వాళ్లను ఇబ్బంది పెట్టకుండా ఎంత డబ్బుపెట్టి కట్టాలనుకుంటున్నారో అంత మొత్తాన్ని ప్రభుత్వమే భరించి వారికి ఇళ్లు కట్టించి ఇస్తే బాగుంటుంది. వాళ్లను శ్రమదానం చేయమంటే చేస్తారు. అసలు ఇందిరమ్మ ఇళ్లు అసంపూర్ణం కావడానికి ఇది ఒక కారణం. కాబట్టి ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని వారికి ఇళ్లు కట్టించి ఇస్తే బాగుంటుంది. ఆరోగ్యం విషయానికి వస్తే అసలు సమస్య డాక్టర్ల కొరత. మన రాష్ట్రంలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చొరవ తీసుకొని మూడు సంవత్సరాల డిప్లమో కోర్సు గానీ, నాలుగు సంవత్సరాల డిప్లమో కోర్సు గానీ పెట్టి ఎక్కువ మంది బేర్ ఫూట్ డాక్టర్లను గ్రామాలకు పంపినట్లైతే ఈ కొరతను అధిగమించడానికి అవకాశముంటుంది. అలాగే పంచాయితీ రాజ్‌కు నిధులను కేటాయించే విషయంలో ఇతర రాష్ట్రాలనుండి గుణపాఠాలను నేర్చుకోవాలి. బెంగాల్ రాష్ట్రంలో వాళ్లకు కేటాయించిన బడ్జెట్‌లో యాభై శాతం నేరుగా పంచాయితీలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. అందువల్ల, ఆ రాష్ట్రంలో గ్రామ పరిపాలను సౌకర్యవంతంగా జరుగుతున్నది. ఆ పద్ధతినే మనం పాటిస్తే బాగుంటుంది.

అన్ని రంగాలలోనూ విద్యారంగం చాలా కీలకమయినది. నూరు శాతం అక్షరాస్యత కల్పించాలనే మాట గత పది సంవత్సరాల నుండి ఎప్పుడూ చెబుతున్నదే కానీ, ఇంతవరకు ఆ పని జరగడం లేదు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాఠశాలలయొక్క భౌతిక పరిస్థితులలో ఏ మార్పు తెచ్చారు? ఆ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వం ఏ మేరకు నిధులను కేటాయించగలిగింది? హై స్కూల్స్ పెట్టారు గానీ, కాంపౌండ్‌వాల్

లేదు, వాచ్‌మెన్ లేరు. వాచ్‌మెన్ లేకుండా హైస్కూల్ ఎలా నడుస్తుందో గవర్నమెంటుకు అర్థం కావాలి గానీ, మాకైతే అర్థం కావడం లేదు. హైస్కూళ్లలో కంప్యూటర్లు పెట్టారు, కాంపౌండ్‌వాల్ లేకపోతే ఎలా? కాబట్టి విద్యరంగానికి ప్రయారిటీ ఇచ్చి అన్ని అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో కాంపౌండ్ వాల్స్ కట్టి, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలి. ఎలిమెంటరీ స్కూళ్లను బలపరచాలంటే ఈనాడు పది, పదహేను మంది విద్యార్థులున్న స్కూళ్లను మూసివేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అటువంటి పని చేయకుండా ఎటువంటి స్కూళ్లను మూసివేయకుండా, చిన్న చిన్న స్కూళ్లలో రెండు తరగతులనే పెట్టండి, తరగతికొక టీచరును పెట్టండి ఆరకంగా స్కూళ్లను అభివృద్ధి చేయాలి గానీ రేషనలైజేషన్ లేదు, 1:40 లేదుఅని మూసివేయడం సరికాదు. ప్రాథమిక స్కూళ్లను మూసివేయడం జరిగితే ముఖ్యంగా దెబ్బతినేది హరిజనులే అనేటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇక కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి నిధులను వాడుకోవడంలో కూడా మన రాష్ట్రం విఫలమవుతున్నది. ఉదాహరణకు మధ్యాహ్న భోజన పథకానికి కేంద్రం నుండి నిధులు విడుదల అయినాయి. గత సంవత్సరం కిచెన్ షెడ్స్‌కు సంబంధించి మూడువందల కోట్లు ఇస్తే పందొమ్మిది కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు మిగిలిన డబ్బును ఖర్చు పెట్టలేదు. దానిని ఫైనాన్స్ శాఖవారు వేరే బుట్టలో వేసుకున్నారో మరేం చేశారో తెలియదు. ఈనాటికీ కిచెన్ షెడ్స్ లేవు, డబ్బుంది, దానిని రిలీజ్ చెయ్యరు. మధ్యాహ్న భోజన పథకం గురించి మొన్న కూడా చర్చ జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి డబ్బుకు మనం మాచింగ్ గ్రాంటు గా పూర్తి డబ్బు ఇవ్వాలి. అసలు ఇందుకు మూడు క్వార్టర్లుగా ఎందుకు? వాళ్లకు అడ్వాన్స్ కంటింజెన్సీ ఫండ్ కింద ఒక నెల ముందే అడ్వాన్స్ ఇస్తే బాగుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లులకు ఏవిధమైన కొరత రాకూడదు. ఎలిమెంటరీ వ్యవస్థను పటిష్టం చేయాలంటే ఎమ్ఆర్‌పి వ్యవస్థను రద్దు చేయాలి. ఈరోజు ప్రతి మండలంలో ఏడు, ఎనిమిది టీచర్లను ఎమ్ఆర్‌పిలుగా పెట్టారు. ఈ విధంగా చెయ్యడం వల్ల ఆ పాఠశాలలకు దెబ్బతగులుతుంది. కాబట్టి ఎమ్ఆర్‌పి వ్యవస్థను రద్దు చేసి స్కూల్ కాంప్లెక్స్‌లోనే ఆన్ డ్యూటీగా ఎమ్ఆర్‌పి సిస్టమ్‌ను ఒకటి రెండు రోజులు పెడితే చాలా ఎకానమీగా ఉంటుంది. డియస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంకా పన్నెండు వందల మందికి పోస్టింగ్స్ ఇవ్వలేదు. అలాగే ఎస్‌జిటి పోస్టులకు గాను దాదాపు ముప్పైవేలమందిని భర్తీ చేయలేదు. మనం ఎంత అసమర్థమైన ప్లానింగ్‌లో ఉన్నామో దీనిని బట్టి అర్థమవుతున్నది. కనీసం కొద్ది రోజులకైనా 2008 డియస్సీ పని పూర్తయితే మరల 2010 డియస్సీ పనులు మొదలు పెట్టడానికి అవకాశముంటుంది. దీనిని త్వరగా చెయ్యాల్సిన అవసరమున్నది. ఎయిడెడ్ పాఠశాలలు ఒకప్పుడు చాలా పేరుగాంచినటువంటివి. ఇప్పుడు వాటిని మూసేసే స్థితికి దాపురించాయి. పోస్టులను భర్తీ చేయకుండా, కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వకుండా ఉంటే టీచర్లు లేక విద్యార్థులు లేక పాఠశాలలు వెలవెలబోతున్నాయి. దీనికి ఒకటే పరిష్కారం – గతంలో లాగా గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ పోస్టులనైనా పెట్టండి, లేదా ఎయిడెడ్ స్కూళ్లలోని టీచర్లను మొత్తానికి ప్రభుత్వంలోకి కలిపివేసుకొని ఎయిడెడ్ పాఠశాలలను క్లోజ్ చెయ్యండి. మేనేజ్‌మెంట్‌కి ఇష్టమయితే నడుపుకుంటారు, లేకపోతే లేదు. అంతేగానీ ఈ విధంగా వాటిని నాశనం చెయ్యడం సరైన పద్ధతికాదు. జూనియర్ లెక్చరర్ల పోస్టులను కూడా సరిగ్గా భర్తీ చేయడం లేదు. జాయింట్ స్టాఫ్ అని కొత్తగా పెట్టారు, రెండేళ్ల నుండీ వాళ్లు అసలు పనే చేయడం లేదు. మరి ఎందుకు వాళ్లని ఆన్ డ్యూటీ మీద తీసుకున్నారో తెలియడం లేదు. ఒక పాలసీ విషయంలో ఒక వ్యక్తి కోర్టుకు వెడితే ఒక జడ్జిమెంట్ ఇస్తే, దానిని జనరలైజ్ చేస్తే కోర్టుకు వెళ్లనవసరం లేదు. ఇరవైవేలమంది టీచర్లు ఒక కేసు మీద ఇచ్చిన తీర్పు కోసం ఇరవై వేల కేసులు వేస్తున్నారు. మన సిబ్బంది అంతా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఆ పరిస్థితి రాకుండా చూడాలి. కాబట్టి జడ్జిమెంట్‌ను జనరలైజ్ చెయ్యాల్సిన అవసరమున్నది. విద్యారంగానికి ఇతర అన్ని రంగాలకంటే ప్రాధాన్యతనిచ్చి దానిని అభివృద్ధి చేయడానికి కృషిచేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్కీములగురించి పేర్కొనడం జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి, బీదవారికొరకు ఆహార పథకానికి సంబంధించి-కిలో బియ్యం రెండురూపాయలకు, రూ.35లకు ఒక లీటరు పామాయిల్, రూ.55లకు కిలో కందిపప్పు, రూ.30 లకు కిలో శనగపప్పు, రూ. 17లకు బఠాణీ వంటి నిత్యావసరం వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇవ్వడం వలన కొంత ధరలు తగ్గిన మాట వాస్తవమే.

మ. 1.30

అయినా, ధరలు పెరగడం వలన మధ్యతరగతి కుటుంబాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ధరలు తగ్గించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అతివృష్టి, అనావృష్టి వలన ఈ ప్రభుత్వం అతలాకుతలమవుతోంది. దానినుంచి ఇప్పుడిప్పుడే బయటకు వస్తోంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొన్న మాట వాస్తవం. వ్యవసాయంలో కూడా శ్రీ వైద్యనాథన్ సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వీటిని చేపట్టి, అమలు చేయడం ముదావహమని చెప్పకతప్పదు. ఏది ఏమైనా మన రాష్ట్రం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వవలసినవసరం ఉంది. రైతులకు శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఏ సందర్భంలో ఏ పంటలు వేయాలి చెప్పితే, తద్వారా వ్యవసాయదారులు లబ్ధి పొంది, సమాజం ఆర్థికంగా ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. జలయజ్ఞంలో 41,000 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లుగా చూపిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రాజెక్టులు మొదలు పెట్టవలసిందే. ప్రాజెక్టులకు సంబంధించి ఒక perfect committeeని ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఎక్కడెక్కడ నిర్మించాలనే దానికి ప్రాధాన్యతనిచ్చి, మూడు ప్రాంతాలలో ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టులను నిర్మిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఎవరు ఏది అడిగితే ఆ ప్రాజెక్టుని ప్రారంభించడం కాకుండా, ఏ ప్రాజెక్టూ ప్రారంభించకపోతే, నీటికి ఇబ్బంది అవుతుంది. ఉన్న నిధులన్నీ వృథా అయిపోతాయి. వీటన్నింటికి ఇబ్బంది లేకుండా ఒక ప్రణాళికాబద్ధంగా ఈ ప్రాజెక్టులను విభజించి, వంతులవారీగా నిర్మించాలని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీకి సంబంధించి 104,108 వెహికల్స్ బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. ఆరోగ్యశ్రీ ప్రభావం ప్రక్క రాష్ట్రాల మీద కూడా పడి అవి కూడా ఈ పథకాన్ని ఇంప్లిమెంట్ చెయ్యాలన్న ఆలోచనలో ఉన్నాయి. ఇక్కడ ఒక సమస్య వస్తోంది. అదేమిటంటే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వస్తున్న పేషెంట్లను ఆసుపత్రులలో వేరుగా చూస్తున్నారు. అలా ఎందుకు జరుగుతోందంటే ఈ పథకం క్రింద వచ్చిన వారికి ప్రభుత్వం నుంచి ఇందుకు తగ్గ డబ్బులు ఎప్పుడు వస్తాయో, ఏమిటోనని, తరువాత చూద్దామన్న ఉద్దేశ్యంతో వీరిని ప్రక్కన పెట్టేస్తున్నారు. ఆసుపత్రులలో మిగిలిన పేషెంట్లను చూసిన తరువాత, ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన పేషెంట్లను చూడడం జరుగుతోంది. ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన పేషెంట్లకి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకుండా, నిర్లక్ష్యం వహించడం జరుగుతోంది. కావున ఆరోగ్యశ్రీకి సంబంధించి చెల్లించవలసిన డబ్బులు చెల్లిస్తే, ఆ పథకం క్రింద వచ్చే పేషెంట్లను ఆసుపత్రులలో గౌరవంగా చూడడం జరుగుతుందని నా భావన.

మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 18 యూనివర్శిటీలను నెలకొల్పడం జరిగింది. కానీ కొన్ని చోట్ల వీటికి సంబంధించిన బిల్డింగులు లేవు. కొన్ని చోట్ల ప్రొఫెసర్లు లేవు. కావున వీటికి సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించవలసినవసరం ఉన్నది. యూనివర్శిటీలును పెట్టడం సంబరమే కాదు, వాటికి సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తే బాగుంటుందని కోరుతున్నాను. అన్ని యూనివర్శిటీలను స్ట్రెన్గ్తెన్ చేయడం వలన ఆ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు ఎక్కువ ఉపయోగంగా ఉంటుంది.

దూరప్రాంతాలకు వెళ్ళలేని వారు దగ్గరలోని విశ్వవిద్యాలయాలలో చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంలోనే ఇబ్బంది జరుగుతోందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా 2009లో జూన్‌లో దాదాపు ఒక కోటి, ఏడు లక్షల, ఎనిమిది వందల ముప్పై తొమ్మిది మంది విద్యార్థులను చేర్చారు. అయినప్పటికీ ఎన్నో కోట్ల మంది విద్యార్థినీ, విద్యార్థులు బళ్ళకు రాకుండా, బయటనే బాల కార్మికులుగా వ్యవహరిస్తున్నారు. బాల కార్మికుల నిర్మూలనా కార్యక్రమం చేపట్టి, బడి ఈడు పిల్లలు బళ్ళోకి రాకపోతే వారిని బాల కార్మికులుగా గుర్తించి, వారందరూ బళ్ళల్లో ఉండేటట్లుగా పథకాలను రూపొందించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శంషాబాద్ ఎయిర్ పోర్టును ఉత్తమమైన ఎయిర్‌పోర్టుగా ప్రపంచంలోనే గుర్తించడం జరిగింది. ఇది రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. దీనిని నేను నిండు హృదయంతో, హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్లో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, నాబార్డు నిధులు, గ్రామీణ రోడ్డు కార్యక్రమాలు మొదలైన వాటన్నింటికి సుమారు నాలుగు వేల, ఐదు వందల కోట్ల రూపాయలను ఖర్చు చేశామంటున్నారు. వీటన్నింటిలోను ఎం.ఎల్.సి.లను భాగస్వాములను చేయాలని కోరుతున్నాను. ఎక్కడెక్కడ రోడ్లు కావాలి, నాబార్డు నిధులు కావాలనే వాటికి సంబంధించి, ఎం.ఎల్.సి.లకు కూడా కేటాయిస్తే, మాకు కూడా కొంత ప్రాముఖ్యత రావడానికి అవకాశం ఉంటుందని, మరియు గౌరవం పెరుగుతుందని నా అభిప్రాయం. శ్రీ కృష్ణ కమిటీని కూడా ఇందులో పేర్కొంటే సందర్భోచితంగా ఉండేది. ఇన్ని రోజుల పాటు తెలంగాణ గురించి ఉద్యమాలు, పోరాటాలు జరుగుతున్నాయి. దాని గురించి కేంద్రం ఈ కమిటీని నెలకొల్పిందనే విషయాన్ని గవర్నరు గారి ప్రసంగంలో పేర్కొంటే బాగుంటుందని నా ఆలోచన.

స్కూళ్ళల్లో అభివృద్ధి, ఎయిడెడ్ స్కూల్స్, పాఠశాలల అవసరాలు, వాటిని గురించి ఒక ప్రత్యేక కమిటీని వేసి, ఎయిడెడ్ స్కూల్స్, పిఇటిలు, స్కూల్ అసిస్టెంట్లు, హెడ్మాస్టర్ల బాధలు మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను కూలంకషంగా చర్చించి, తగు నివారణోపాయాలు చెయ్యాలి. విద్యారంగానికి సంబంధించిన నిధులను సద్వినియోగం చేసుకుంటే సార్థకత ఉంటుందని నా అభిప్రాయం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి స్కూళ్ళలో విద్యార్థుల హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేసి ఏజెన్సీలకు ఇస్తే, వారు ఉత్సాహంగా పిల్లలకు వండిపెట్టడానికి అవకాశం ఉంటుంది. డిఎస్‌సికి సంబంధించి 2008లో ఒక అధికారి తప్పుడు లెక్కలు, సూచనలు ఇవ్వడం వలన 12,100 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను, లేనివాటిని ఉన్నట్లుగా చూపించి, నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఎన్నికల ముందు ప్రభుత్వాన్ని తప్పుద్రోవ పట్టిస్తున్నాడని వివరాలతో సహా, ఆ రోజునే అప్పటి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వీరికి సంబంధించి సూపర్ న్యూమరీ పోస్టులనైనా క్రియేట్ చెయ్యాలి, లేదా 12,100 సెకండరీ గ్రేడ్ టీచర్లనయినా పోస్టు చెయ్యాలి. ఏది ఏమైనా వీరికి అన్యాయం జరగకుండా తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మనం చాలా గొప్పగా చెప్పుకున్నాం, మెగా డిఎస్‌సి అని ప్రభుత్వం ఆ నాడు గొప్పగా ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించి వారందరూ ఇందిరాపార్కు దగ్గర ధర్నాలు చేస్తున్నారు. వారందరికీ సమాధానాలు చెప్పలేని పరిస్థితులలో ఉన్నాము. ఇందుకు సంబంధించి నోటీసు ఇచ్చి, నోటిఫై చేసింది ప్రభుత్వమే. కావున వీటిని భర్తీ చేయకపోతే మన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. కావున ఈ పోస్టులను ఏ విధంగా పూర్తి చెయ్యాలో ప్రభుత్వం తగు ఆలోచనలు చెయ్యాలని కోరుతున్నాను. అంతేకాదు పేద విద్యార్థులకు సంబంధించిన ఫీజులు సకాలంలో అందక వారు చదువుకోలేకపోతున్నారు. కావున వారికి సంబంధించి ఫీజులు

కట్ చేయకుండా, వాళ్ళకు రావలసిన ఫీజుల గురించి యాజమాన్యానికి తెలియజేసి విద్యార్థుల చదువు ఆపకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో అనుమతించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. గౌరవ సభ్యులు మాట్లాడిన దానిలో చాలా విషయాలను నేను సమర్థిస్తూనే, డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి అకాల మరణాన్ని గురించి బాధాతప్తహృదయంతో ఇంతవరకూ ఈ రిపోర్టును ఇంతవరకూ శాసనసభలో, శాసన మండలిలో ప్రవేశపెట్టలేకపోయారనే అంశాన్ని కూడా నేను ఈ సందర్భంగా ప్రస్తావనకు తీసుకువస్తున్నాను.

మ. 1.40

ఇప్పటికయినా ఈ రిపోర్టు శాసనమండలిలో గాని, సభలో గానీ ఉంచాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తుచేస్తున్నాను. ఇప్పటికి 5 నెలల కాలం అయింది. చాలా బాధ కలుగుతున్నది. జలయజ్ఞం గురించి వారిని చాలా అభినందించాల్సి ఉంది. మూడు రోజుల క్రిందట పేపర్లో చూశాను. దీనిమీద వేల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారు గానీ నీళ్లు లేవు అని ప్రజా ప్రతినిధి ఒకరు ప్రకటించారు. నాకు చాలా బాధ కలిగింది. ఆయన మహామేధావి. అడుక్కునేవాడు బొచ్చె పట్టుకుని అడుక్కుంటాడు. ఆ టైంలో ఎవరైనా పుణ్యవతి భోజనం వేస్తే బొచ్చె లేకపోతే భోజనం ఎక్కడ పడిపోతుందో అర్థం చేసుకోవాలి. ప్రాజెక్టులు కట్టకపోతే కొన్ని లక్షల క్యూసెక్కుల నీళ్లు వరదల పాలవుతాయి. ఇంత అధ్వాన్నంగా ప్రజా ప్రతినిధులు విమర్శలు చేయవద్దు కదా ? జలయజ్ఞం ప్రాధాన్యతను గుర్తించలేని ప్రజా ప్రతినిధులు ఉన్నందుకు నేను చాలా సిగ్గు పడుతున్నాను. మహానుభావుడు రాజశేఖర రెడ్డిగారు ప్రవేశపెట్టిన దానిని అభినందించకుండా ఒట్టిగా ప్రాజెక్టులు కట్టుకుంటే ఏమి లాభం అంటే, ప్రాజెక్టులు కట్టకపోతే మొన్న వరదలు వచ్చి, జననష్టం, ప్రాణనష్టం, పంటనష్టం జరిగిన మాదిరిగా ఉంటుందనేది అర్థం చేసుకోవాలి. అందులో అవినీతి జరిగివుంటే చర్చించవచ్చు. జలయజ్ఞాన్ని అభినందిస్తున్నాను. ఎయిడెడ్ వ్యవస్థను కాపాడుతారా లేదా అనేది గవర్నరు ప్రసంగంలో ఎక్కడాలేదు. దాని గురించి ప్రత్యేకంగా చర్చించాలి. బాధాకరమైన విషయం ఏమిటంటే, రాష్ట్రప్రభుత్వం పిల్లలకు తగిన స్కూల్స్ పెట్టలేని దయనీయమైన పరిస్థితిలో లేదు గానీ, వేల స్కూల్స్ ప్రారంభించి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చారు. ఎయిడెడ్ వ్యవస్థను కాపాడాలి. బాల కార్మిక వ్యవస్థ గురించి గవర్నరు ప్రసంగంలో పెట్టలేదు. మిడ్‌డే మీల్స్ పెట్టాము గానీ నిధులు సక్రమంగా చెల్లించలేదు. స్కూల్స్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం చట్టం చేసింది గానీ దానికి అనుగుణంగా ఈ స్కూల్స్‌పైన ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. మానవమృగాలు పిల్లలను ఎత్తుకుపోయి చంపివేస్తుంటే, ఈ సంఖ్య ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నది. 2005 లో 950, 3006 లో 1386, 2007 లో 1499, 2008 లో 1431, 2009 లో 1429 మంది పిల్లలను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేస్తున్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఆయేషా, గురుశ్రీను, తిరుపతిలో శ్వేత, ఇటీవల నాగ వైష్ణవి విషయాలు గవర్నరుగారి ప్రసంగంలో చేర్చనందుకు చాలా బాధాకరంగా ఉందని చెబుతున్నాను. కంప్యూటర్ విద్య గురించి చెప్పాలంటే స్కూల్స్‌లో కంప్యూటర్స్ ఉంటే ఆపరేటర్లు, ఇనస్ట్రక్టర్లు లేని పరిస్థితి ఉంది. తెలుగుకు ప్రాచీనహోదా డాక్టర్ రాజశేఖర రెడ్డిగారు ఉన్నపుడు తెచ్చాము. ప్రాచీనహోదా వచ్చిన తరువాత మద్రాసు హైకోర్టులో కేసు పెడితే, రాష్ట్రప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన లేకపోవడం

బాధాకరంగా ఉంది . దానిపైన ఒక ప్రత్యేకమైన శాఖను ఏర్పాటుచేసి తెలుగుభాష ప్రాచీన హోదాను కాపాడాల్సిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : అధ్యక్షా, గౌరవసభ్యులు సుధాకర రెడ్డిగారు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించారు . దానిని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను . అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న పేద బడుగు, బలహీన మైనారిటీ వర్గాలకు ఆశాజ్యోతిగా, వారి అభిలాషను నెరవేర్చిన ప్రజా నాయకుడుగా ఉన్న డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు అకాల మరణం చెందిన తరువాత రాష్ట్ర పరిస్థితి దిగ్భ్రాంతి కరంగా ఉండి, వారి పథకాలు కొనసాగిస్తారా లేదా అనే పరిస్థితి ఏర్పడింది. ఆయన వాటిని మనకోసం ప్రవేశపెట్టారు. మనం సుభిక్షాసమన్వితంగా ఉండాలంటే ఈ పథకాలు కొనసాగించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు గగ్గోలు పెట్టే పరిస్థితులలో మొన్న పెద్దలు గవర్నరుగారి ప్రసంగపాఠం అంశం తీసుకుంటే, ఖచ్చితంగా రాజశేఖర రెడ్డిగారి ఆశయాలు పథకాలు ప్రతిబింబించేదిగా ఆ ప్రసంగం ఉందని మనవి చేస్తున్నాను . ఖచ్చితంగా డా . రోశయ్యగారి ప్రభుత్వం రాజశేఖర రెడ్డిగారు ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ పునరుజ్జీవింపజేసి ప్రజలకు ఇంతకుముందు ఏవిధమైన పరిపాలన ఇచ్చారో, ఆ విధంగానే డా . రోశయ్యగారు, ఆయన మంత్రివర్గసభ్యులు సంక్షేమమైన పరిపాలన అందిస్తారని ఖచ్చితంగా నమ్ముతున్నాను . ఇంకొక విషయం మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా కొనసాగించడానికి చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం అంకితభావంతో ఉందనీ, ఆ విధంగానే కొనసాగించాల్సిన అవసరం ఉంది . డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు నేతృత్వంలో 4 శాతం రిజర్వేషన్ కొనసాగించడం వలన ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, ఎంబిఏ లలో 30 వేల మంది మైనారిటీలు చదువుకుంటున్నారు. ఈ 4 శాతం రిజర్వేషన్ పోయిందంటే, వారు చాలా దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. చాలా పేద విద్యార్థులు, వారి పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. దీనికి ప్రభుత్వం ఖచ్చితమైన అభిప్రాయంతో రిజర్వేషన్ కొనసాగించే దిశగా పయనించాలని కోరుతున్నాను. ఒక విషయం ప్రభుత్వానికి సూచించాలని అనుకుంటున్నాను. మైనారిటీ సంక్షేమశాఖ వక్ఫ్‌బోర్డు, కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్, మైనారిటి కమీషన్ సంస్థలను ఏకీకృతం చేసి మైనారిటీ కమీషనరేట్‌గా ఏర్పాటుచేసి, ఈ పరిధిలోకి ఈ సంస్థలు వచ్చేవిధంగా ప్రభుత్వం కృషిచేసినప్పుడే సంక్షేమ పథకాలు అందరికీ అందే పరిస్థితి ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను . ఇంకొక సూచన ప్రభుత్వానికి నేను చేసేదేమిటంటే, దాదాపు 16 జిల్లాల్లో ఉర్దూ రెండవ భాషగా ఉంది. మైనారిటి సంక్షేమంశాఖలో అధికారి నుండి అటెండరు వరకు ప్రతి ఒక్కరూ డెప్యూటేషన్ పైన వచ్చినవారు పనిచేస్తున్నారు . అందువలన సంక్షేమం కుంటుపడుతుంది.

మ. 1.50

ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం గమనంలోకి తీసుకుని ఖచ్చితంగా అక్కడ పర్మనెంటు ఉద్యోగులను నియమించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక్క విషయాన్ని మాత్రం మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఒక మాట మనవి చేయదలచుకున్నాను. నా మాతృ భాష ఉర్దు. కాని నిన్ననే ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మన మాతృ భాష అయిన తెలుగును నేను అంగీకరిస్తున్నాను. నేను తెలుగు చదువుకున్నాను కాబట్టి తెలుగు నా మాతృ భాష, మన మాతృభాషను అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

మన మాతృభాషలో ఉత్తరప్రత్యుత్తరాలు జరిగేటట్లు చూడాలని, అదే విధంగా తెలుగుకు ప్రాచీన భాషా హోదా భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగికల్పించే విషయంలో రోశయ్య గారి ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని నేను ఈ సభకు మనవి చేసుకుంటున్నాను. కడప నుంచి లక్ష్మీకాంతం శ్రేష్టి గారు కూడా అందులో సభ్యులు. మాతృభాష చాలా దిగజారిపోతోంది. దేశ భాషలందు తెలుగు లెస్స అన్నాడు కృష్ణదేవరాయలు. అటువంటి తెలుగును కాపాడవలసిన బాధ్యత అందరి మీదా వుందని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అరెకెల నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, నాకు గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన తమకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. చాలా విషయాలను చాలా మంది పెద్దలు మాట్లాడారు. అధ్యక్షా, 15వ తారీఖు నాడు మన రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. మనకు గడ్డు కాలం వుందని, అంతే కాక చాలా క్లిష్టమైన సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకున్నాయని ఆయన చెప్పకనే చెప్పారు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బేరీజు వేయాలంటే నిలకడగా స్థూల ఆదాయం తీరు తెన్నులను గమనించాలి.

అభివృద్ధి రేటు 2006-07లో 11.2 శాతం వుండగా, 2007-08లో 10.8 శాతానికి, 2008-09లో 9 శాతానికి దిగజారింది. అంటే రాష్ట్రంలో అభివద్ధి ఏ మేరకు జరుగుతోందో గవర్నరు గారు తన ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అనేక విషయాలను గురించి గౌరవనీయులైె సుధాకర రెడ్డి గారు ఇంకా చాలా మంది పెద్దలు కాంగ్రెస్ పార్టీ తరపున చెప్పడం జరిగింది. నేను ఆ విషయాల జోలికి వెళ్లను.

మన రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా వుంది. రెండు రూపాయలకే కిలో బియ్యం, రూ.35 లకే లీటరు పామాయిలు, రూ.55 లకు కిలో కందిపప్పు, రూ. 30 లకు కిలో శనగపప్పు, రూ. 15 లకు కిలో బఠాణి పంపిణీ చేస్తున్నట్లుగా గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. కాని రాష్ట్రంలో ప్రతి నెల 3.10 లక్షల టన్నుల బియ్యం, 2,758 టన్నుల గోధుమలు, 9,694 టన్నుల చక్కెర, 10000 టన్నుల కందిపప్పు, 20000 టన్నుల పామాయిల్, 50000 లీటర్ల కిరసనాయిలు, 2 కోట్ల మందికి సరఫరా చేస్తున్నట్లుగా చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.86 కోట్ల తెల్ల కార్డులు వున్నాయి. ఈ రోజు మన రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా వుంది. 43000 చౌక దుకాణాలు నిర్ణీత వేళలలో ఈ రాష్ట్రంలో ప్రతి నెలలోనూ తెరచి వుంటాయని చెప్పారు. కాని వాస్తవంగా మన రాష్ట్రంలో ఎన్ని చౌక దుకాణాలు వున్నాయి, అవి ఎప్పుడు తెరచి వుంటాయో ఎవరికీ తెలియదు. అస్తవ్యస్తంగా వున్న ఈ పరిస్థితిని మనం సరి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఇక విద్య గురించి మాట్లాడ వలసి వస్తే, రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ప్రతి వ్యక్తీ చదువుకున్నపుడే సమస్యలు దూరం అవుతాయని ప్రతి ఒక్కరమూ చెబుతూ వుంటాము. మన మంత్రులూ, ముఖ్యమంత్రి గారూ చెబుతూ వుంటారు. దురదృష్టం ఏమిటంటే, మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో స్కూల్స్‌లో టీచర్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ప్రతి స్కూలులో ఎన్ని క్లాసులు వుంటే, అంతమంది టీచర్లు లేరు. దానిని మెరుగుపరచవలసిన అవసరం వుంది.

ఇంజనీరింగు కళాశాలలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కొన్నిటిని ఇవ్వడం జరిగింది. తరువాత కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో మరికొన్ని ఇవ్వడం జరుగుతోంది. అయినా పూర్తి స్థాయిలో పేద వారికి

ఇంజనీరింగ్ విద్యను అందించలేకపోతున్నాము. ఇంజనీరింగ్ విద్య పేదవారికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇస్తున్నందుకు అభినందించవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రంలో ఇంకా ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.

అలాగే ప్రతి మండలంలోనూ ఒక జూనియర్ కాలేజీని, ప్రతి నియోజకవర్గంలోనూ ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అట్లాగే ఆరోగ్యం గురించి మనం మాట్లాడుకుంటున్నాము. ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఆరోగ్యశ్రీ కార్యక్రమం గురించి ప్రభుత్వం పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేస్తోంది. ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఆరోగ్యశ్రీ కార్యక్రమం అమలు జరుగుతున్నట్లయితే అది సంతోషం . కాని ఈ రాష్ట్రంలో అమలు జరగడంలేదు. ఈ ఆసుపత్రికి వెళితే ఆ ఆసుపత్రికి వెళ్లమంటారు, ఆ ఆసుపత్రికి వెళితే ఈ ఆసుపత్రికి వెళ్లమంటారు. ఈ ట్రీట్‌మెంట్ మా దగ్గర లేదని తిప్పి పంపేస్తున్నారు. డబ్బులు కడితే ఆపరేషను వెంటనే చేస్తారు. ఆసుపత్రులలో పేదలకు మోసపూరితమైన మాటలు చెప్పి, వైద్యం చేయకుండానే ఆరోగ్యశ్రీ క్రింద డబ్బులు క్లెయిమ్ చేసుకుంటున్నారు. ఏ ఉద్దేశ్యంతో ఈ స్కీమును పెట్టారో, ఆ ఉద్దేశ్యం సఫలం కావలసి వుండగా, దురదృష్టవశాత్తు, ఆ విధంగా అమలు జరగడం లేదు. అయితే ఆరోగ్యశ్రీ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మనం ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నాము. మన ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు లేవు. పేద వాడికి ట్రీట్‌మెంట్ అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి వెళతాడు. ఆపరేషను అవసరమా కాదా అనేది నిర్ధారించవలసింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో. మరి పిహెచ్‌సిలలో డాక్టర్లను, మందులను సమృద్ధిగా పెట్టినట్లయితే వారు ఆపరేషన్ల కొరకు కార్పొరేటు ఆసుపత్రులకు రారు, ప్రభుత్వానికి డబ్బులు మిగులుతాయి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. అందువల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను నియమించి, మందులను అందించి, వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక సంక్షేమం గురించి మాట్లాడాల్సి వస్తే, మనం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల గురించి మాట్లాడుతున్నాము. బ్యాంకులలో లోన్లు ఇస్తున్నామని చెబుతున్నాము. బ్యాంకులలో డబ్బులు వున్న వ్యక్తి, లేక డిపాజిట్లు వున్న వ్యక్తి వారికి గ్యారంటీ ఇవ్వాలని అడుగుతున్నారు. ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని వారికి చాలా బాగా రుణాలను ఇస్తున్నామని మాట్లాడుతున్నారు. పేద వారికి ఎవరూ ఇవ్వడం లేదు. ఎస్‌సి కార్పొరేషను కాని, బిసి కార్పొరేషను కాని, మైనారిటీ కార్పొరేషను కాని – ఏ కార్పొరేషనైనా వారి దగ్గర ఫండ్స్ లేవు. ఏమి చెప్పినా, ఎంత చెప్పినా, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. కాబట్టి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాల వారికి, ఇతర బలహీన వర్గాల వారికి స్వయం ఉపాధికై రుణాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పక్కా ఇళ్లు 80 లక్షల ఇళ్లను కడుతున్నామని ప్రభుత్వం వారు చెబుతున్నారు. గతంలో రాజశేఖర రెడ్డి గారు కూడా అదే విధంగా మాట్లాడే వారు. ఇప్పుడు రోశయ్య గారు కూడా అడ్వర్‌టైజ్‌మెంట్లను ఇస్తున్నారు లక్షల ఇండ్లను పేద వారికి నిర్మిస్తామని. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లక్షల ఇళ్లను ఇచ్చారు. ఇప్పుడు మీరు కూడా లక్షలాది ఇళ్లను ఇస్తున్నారు. అయినా కాని ఇంకా ఇల్లు లేని పేద వారు ఈ రాష్ట్రంలో వున్నారు. పక్కా ఇళ్లకు సంబంధించి, డిపార్టుమెంటును మూసివేసామని చెప్పారు. కొత్త ఇళ్లను ఎక్కడా ఇవ్వడం లేదు. ఇది వాస్తవమా కాదా అనేది మంత్రులూ, ప్రభుత్వమూ చెప్పాలి.

మ. 2.00

సంవత్సరం నుండి ఒక్క కొత్త ఇల్లు కూడా కట్టే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. వాస్తవంగా లెక్కలు చూపిస్తున్నారు. రూ.70 లక్షలు, రూ.80 లక్షలు లెక్కలు చూపిస్తున్నాము. సంవత్సరం నుండి ఆ డిపార్ట్‌మెంట్‌లో ట్రాన్సాక్షన్స్ జరగడం లేదు. ఒక్క పైసా పేమెంట్ జరగడం లేదు. ఎన్నికలకి ముందు, 6 నెలల ముందు మీరు కట్టుకోండి, పేమెంట్ ఇస్తామని చెప్పారు. ఆ పేమెంట్ రాలేక పెండింగ్ ఉంది. పేద వర్గాల వారికి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన మంచి లక్ష్యం. అది పూర్తి కావాలి. పేద వారికి 30 లక్షల ఇళ్లు ఇవ్వాలి. ఖచ్చితంగా ఇస్తే ప్రతి ఒక్కరికి వస్తుంది. మనకు చెప్పేది ఒకటి, అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ వేరే ఇస్తున్నారు. మేము అధికారులతో మాట్లాడుతూ ఉంటే ప్రభుత్వం పైకి చెబుతోంది కానీ ఈ రోజు ఫండ్స్ ఇవ్వడం లేదు. పాతవి ఉంటే అడ్జస్ట్ చేస్తున్నారుతప్ప కొత్తవి ఇవ్వడం లేదు. కొత్త శాంక్షన్ తీసుకోవద్దని అంటున్నారు. వాస్తవం కాదా? వాస్తవం అందరికి చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

ప్రధాన సమస్య. ప్రతీ గ్రామంలో త్రాగునీరు గురించి సమస్యలు ఉన్నాయి. గత 9 సంవత్సరాల్లో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఇప్పుడు పెద్ద ఎత్తున దీనికి ఖర్చు పెడుతున్నారు. ఇంతవరకూ ఆ సమస్య పరిష్కారం కావడం లేదు. ప్రతీ గ్రామానికి మంచి నీటి సరఫరా విషయంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమయింది. కొత్తగా ఫ్లోరైడ్ స్కీమ్స్, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్‌లో ఉన్నాయి. ఒక్కో ప్రాజెక్ట్‌కి రూ.10 కోట్లు పెట్టారు. సిస్టంలో ట్యాంక్స్, ఓవర్ ట్యాంక్ కట్టాము, డిస్ట్రిబ్యూషన్ లైన్ ఇప్పటివరకూ పెట్టలేదు. ఈ రోజు నిజామాబాద్, మహబూబ్‌నగర్, తెలంగాణాలో పెద్ద ఎత్తున ఫ్లోరైడ్ స్కీమ్స్ ప్రారంభం అయ్యాయి. 5 సంవత్సరాల కింద వరకూ పూర్తయిన ప్రాజెక్ట్‌కి చివర వరకూ మంచి నీరు ఇవ్వలేకపోవడం జరుగుతోంది. సెకండ్ ఫేజ్‌లో పైప్‌లైన్ శాంక్షన్ చేయడం లేదు. ఫస్ట్ ఫేజ్ పూర్తి చేశాము. రెండవ ఫేజ్ పూర్తి చేయలేదు. డబ్బులు పెట్టి పూర్తి చేస్తే పూర్తిగా వినియోగంలో వస్తాయి.

చివరి విషయం, ఈ రోజు రాష్ట్రంలో శాంతిభద్రతలు చూస్తున్నాము. ఎక్కడ చూసినా గొడవలు, ఈ సంవత్సరం కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కనీసం ఇంతయినా ఆలోచన చేసే పరిస్థితిలో మనం లేము. తెలంగాణా, ఆంధ్ర, సమైక్యాంధ్ర, అంటూ యూనివర్సిటి విద్యార్థుల గొడవలు ఉన్నాయి. ప్రభుత్వం దీని మీద గవర్నర్ ప్రసంగంలో కనీసం తెలంగాణా విషయం, శ్రీకృష్ణ కమిటి విషయం ప్రస్తావించకపోవడం శోచనీయం. ఈ రాష్ట్రంలో ఇంత అల్లర్లు జరుగుతూ ఉంటే కొందరు తెలంగాణా, సమైక్య ఆంధ్ర ప్రజలు అడుగుతూ ఉన్నారు. ఏదయిన స్పష్టంగా చెప్పాలి. శ్రీకృష్ణ కమిటి తెలంగాణా ఇస్తామని చెప్పలేదు. సమైక్యాంధ్ర ఉంచుతామని చెప్పలేదు. శాంతిభద్రతల విషయం చూడవలసిన బాధ్యత ఇక్కడ ఉంది తెలంగాణా కావాలని కొందరు కోరుతున్నారు. స్పష్టమైన వైఖరి కావాలి. దాని గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దాని మీద స్పష్టమైన వైఖరి చేసి శాంతిభద్రతలను కాపాడవలసిన అవసరం ఉంది. ఇవన్నీ పూర్తి చేసి ఈ ప్రభుత్వం మంచి చెడు చెప్పవలసిన అవసరం ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow, Wednesday the 24th February, 2010.

(Then the House adjourned at 2.04 p.m., to meet again at 10.00 a.m., on Wednesday, the 24th February, 2010)